మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | సోమవారం | 17.08.2026 | సంపుటి : 01 | సంచిక : 226 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | MONDAY | 17.08.2026 | Volume : 01 | Issue :226 | Pages : 12 | Cost : 2/- |





# మాది సామాజిక న్యాయం

● వాళ్లు రక్తపిశాచులు...సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాలు ● కేసీఆర్‌ను సైతం తీసుకురావాలని కేటీఆర్, హరీశ్‌లకు విజ్ఞప్తి ● ఆయన విలువైన సూచనలిస్తే రాష్ట్రానికి ఉపయోగం ● నా లెక్కలన్నీ పక్కా చెబుతాను..ఎవరి పాలనేంటో అక్కడే తేల్చుకుందాం ● పరకాల సభలో సీఎం రేవంత్‌రెడ్డి..ములుగు జిల్లా కలెక్టరేట్ ప్రారంభోత్సవం



**వరంగల్, ఆగస్టు 16:** 'మాజీ సీఎం కేసీఆర్‌ది కుటుంబ న్యాయం.. తమది, తమ పార్టీది సామాజిక న్యాయం' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ హయాంలో వాళ్ల కుటుంబ సభ్యులకు పదవులిస్తే.. తాము మాత్రం సామాజిక సూత్రాన్ని పాటించామని తెలిపారు. ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి ములుగు, పరకాల నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ్వలు చేశారు. సాయంత్రం పరకాలలో జరిగిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ శాసనసభకు రాకుండా కేసీఆర్ ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడాన్ని తప్పుబట్టారు. ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి ములుగు, పరకాల నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి కార్యక్ర మాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. సాయంత్రం పరకాలలో జరిగిన బహిరంగ సభలో మిగతా2లో...



## ఘనంగా జనని-సూర్యతేజ వివాహం..

● సతీసమేతంగా హాజరైన ఏపీ సీఎం చంద్రబాబు..

● ఆనందంతో ఏడ్చేసిన బండ్ల గణేశ్

**హైదరాబాద్,ఆగస్టు 16:**ప్రముఖ సినీ నటుడు, నిర్మాత బండ్ల గణేశ్ ఇంట పెళ్లి బాజాలు మోగాయి. ఆయన కుమార్తె జనని వివాహం ఆదివారం హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన సూర్య తేజతో ఆమె ఏడడుగులు వేశారు. ఈ వివాహ వేడుకకు రాజకీయ, సినీ రంగాలకు చెందిన అగ్ర ప్రముఖులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. నగరంలోని జేఆర్సీ కన్వెన్షన్ మిగతా2లో...




## నేటి నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు..

- సభకు రావాలని వైసీపీ ఎమ్మెల్యేలకు స్పీకర్ పిలుపు

**అమరావతి : ఆగస్టు 16:**ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. నాలుగురోజుల పాటు జరుగనున్న అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కూటమికి చెందిన టీడీపీ, జనసేన, బీజేపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశానికి

మిగతా2లో...

## రష్యాతో బలపడుతున్న సంబంధాలు

- పుతిన్‌కు ఉత్తర కొరియా అధినేత కిమ్ సందేశం



**ప్యాంగ్యాంగ్ ఆగస్టు 16:** రష్యాతో సంబంధాలు మరింత బలపడుతున్నాయని ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్ తెలిపారు. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్ లంగిపోయిన కారణంగా వలస పాలన నుంచి ఉత్తర కొరియా స్వాతంత్ర్యం పొందిన సంగతి తెలిసిందే. జపాన్ లంగుబాటుకు గుర్తుగా జరిగిన 81వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా కిమ్‌కు అభినందనలు తెలుపుతూ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ శనివారం ఓ సందేశం పంపారు.దీనికి కిమ్ సమాధానం ఇస్తూ సోవియట్ సైనికులు జపాన్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్నప్పుడు స్నేహబంధం ఏర్పడిందని, అది మరింత

మిగతా2లో...



## 'కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్' రద్దుపై నేడు నిరసనలు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు

**హైదరాబాద్ ఆగస్టు 16:** కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పూర్తిగా రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మిగతా2లో...



## ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి, గిరిజనుల సంక్షేమమే లక్ష్యం

తెలంగాణ ఆడబిడ్డ అంటూ సీఎం రేవంత్‌రెడ్డి కితాబు

మహిళా సంఘాలతో సీఎం ముచ్చట.. వాటర్ ప్లాంట్ ప్రారంభం

పోరాటాల ఫలితమే ములుగు జిల్లా : మంత్రి దనసరి సీతక్క

మేడారంలో ముఖ్యమంత్రి ముమ్మర పర్యటన

**ములుగు, ఆగస్టు 16:** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం ములుగు జిల్లాలో పర్యటించారు. మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ములుగు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మేడారంలో గిరిజన పూజారులు మిగతా2లో...

## నేడు సర్ ముసాయిదా విడుదల

- సెప్టెంబర్ 16 వరకు అభ్యంతరాల స్వీకరణ
- అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా విడుదల



**హైదరాబాద్, ఆగస్టు 16:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియలో భాగంగా సోమవారం ముసాయిదా ఓటర్ జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేయనుంది. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లుకు గాను 2,64,87,214 మంది మిగతా2లో...

## రాష్ట్రంలో మంచి స్కూళ్లు, కాలేజీలు ఎందుకు ఏర్పాటు చేయలేదు? బండి



**హైదరాబాద్, ఆగస్టు 16:** భారత్ లో మంచి కాలేజీలే లేవని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అంటున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారు? అని రాష్ట్రంలో మంచి స్కూళ్లు, కాలేజీలు ఎందుకు ఏర్పాటు చేయలేదు? అని ప్రశ్నించారు. కెటిఆర్ వ్యాఖ్యలపై బండి సంజయ్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ల పాటు సరిపడా టీచర్లను నియమిం చలేదు? అని పదేళ్ల పాటు యూని వర్సిటీల్లో ఖాళీలను ఎందుకు భర్తీ చేయలేదు? అని బండి ప్రశ్నించారు. స్కూళ్లు బాగాలేవని కొన్నాళ్ల క్రితం మాజీ సిఎం కెసిఆర్ మనవడు చెప్పాడని, కాలేజీలు బాగా లేదని ఇప్పుడు కెసిఆర్ మనవరాలు చెప్తోందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు.

## తెలంగాణ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణనలో కులగణన చేపట్టింది: పొన్నం



**హైదరాబాద్, ఆగస్టు 16:** దేశవ్యాప్త కులగణనపై కేంద్రం మోసం చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. తాము ఇది చేశామని చెప్పుకోవడానికి బిఆర్ఎస్ పార్టీకి ఏమీ లేదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జనగననపై కేంద్రం విడుదల చేసిన ప్రశ్నావళిలో బిసిల ప్రస్తావన లేదని, జనగణన పత్రంలో 40 ప్రశ్నలలో ఎస్సీ, ఎస్టీల ప్రస్తావన మాత్రమే ఉందని పొన్నం తెలియజేశారు. తెలంగాణ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణనలో కులగణన చేపట్టిందని పేర్కొన్నారు. రిజర్వేషన్లలో 50 శాతం సీలింగ్ ఎత్తివేసి ఒబిసిలకు న్యాయం చేయాలని, ప్రధాని నరేంద్ర మోడీ అప్పుడు ప్రకటన చేశారని, లెక్కల సేకరణకు వచ్చేసరికి విస్మరించారని పొన్నం విమర్శించారు. జనగణనపై కేంద్రం ఇచ్చిన సర్క్యులర్ ను సవరించాలని, దేశంలో

మిగతా2లో...

సోమవారం ,
ఆగస్టు 17, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# మాది సామాజిక న్యాయం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం మాట్లాడుతూ శాసనసభకు రాకుండా కేసీఆర్ ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడాన్ని తప్పుబట్టారు. కేసీఆర్ తన కొడుకు, అల్లుడికి మంత్రి పదవులు ఇచ్చుకున్నాడని గుర్తు చేశారు. కానీ.! తాను మాత్రం కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆడబిడ్డలైన సీతక్క, కొండా సురేఖలను మంత్రిపదవుల్లో కూర్చోబెట్టామని తెలిపారు. కేసీఆర్ ఎర్రబెల్లికి మినిస్టర్ పదవి ఇస్తే.. తాను దళితుడైన అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ని మంత్రిని చేశానని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కల్వకుంట్ల కవితను ఎంపీ చేస్తే తాను మాత్రం ఎస్సీ ఆడబిడ్డ అయిన కడియం కావ్యను పార్లమెంట్‌కు పంపానని వివరించారు. యశస్విని ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపానని తెలిపారు. కేసీఆర్ తన సడ్డకుని కొడుకు సంతోష్‌రావును ఎంపీ చేస్తే తాము మిత్ర ధర్మం పాటించి వేం నరేందర్‌రెడ్డిని రాజ్యసభకు పంపామని తెలిపారు. ఉద్యమకారుడైన కోదండరామ్‌కి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించిందన్నారు. కేసీఆర్ మాత్రం తన కొడుక్కి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని కట్టబెట్టారని ఎద్దేవా చేశారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌కు తాము బీసీ బిడ్డ అయిన మహేశ్‌కుమార్ గౌడ్‌ను రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చి గౌరవించామని అన్నారు. ఈ రకంగా కేసీఆర్ హయాంలో ఆయన కుటుంబానికే న్యాయం జరిగితే తమ పార్టీ హయాంలో సబ్బండ వర్గాలకు అన్ని రకాలుగా న్యాయం జరుగుతుందని సీఎం వివరించారు. **సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాలు..** అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని కేటీఆర్, హరీశ్‌రావు పదే పదే అడుగుతున్నారని, రాష్ట్ర అభివృద్ధిపై సెప్టెంబర్ నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో తేల్చుకుందా మని బీఆర్ఎస్ పార్టీకి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ చేశారు. నా లెక్కలన్నీ పక్కా చెబుతానని, సుమారు ఈ మూడేండ్ల పాలనలో మేం చేసిన అభివృద్ధిని, మీరు చేయలేని పనులను పూర్తిస్థాయిలో చర్చిద్దా మన్నారు. ఈ సమావేశాలకు కేటీఆర్, హరీశ్‌రావులే కాకుండా కేసీఆర్ ను సైతం తీసుకురావాలని కోరారు. ఆయన సలహాలు రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడతాయని అన్నారు. కేసీఆర్ నాకు రాష్ట్రాన్ని అప్పగించిన సమయంలో 8లక్షల11వేల కోట్ల అప్పులను అప్పగించారని అన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు రాష్ట్రంపై రూ.6500కోట్ల అప్పుల భారమే ఉండేదని, కేసీఆర్ అధికారంలోకి వచ్చాక 8లక్షల11వేల కోట్లకు అప్పులు పెరిగాయన్నారు. లక్ష రూపాయలు రుణ మాఫీ చేస్తామని కేసీఆర్ రైతులను మోసం చేశారని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో 25లక్షల మంది రైతులకు 2లక్షల రుణమాఫీలో భాగంగా 25వేలా 617కోట్లను రైతుల ఖాతాల్లో వేసి రుణ విముక్తులను చేశామన్నారు. రూ.36వేల కోట్ల నిధులను రైతుభరోసాకు ఇచ్చామన్నారు. ఉచిత విద్యుత్ కోసం రూ.30వేల కోట్లను రైతుల ప్రయోజనార్థం ఖర్చు పెడుతున్నామన్నారు. తమ ప్రభుత్వంలో ఇద్దరు మహిళలకు మంత్రి పదువులు ఇచ్చామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయాలనే లక్ష్యంతో పెట్రోల్ పంపులు, సోలార్ ప్లాంట్స్, ఆర్టీసీ బస్సులకు యజమానులుగా చేసిన విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. **కేసీఆర్ ధృతరాష్ట్రుడా ?** కేసీఆర్ బిడ్డ కవితకు ఆస్తిలో భాగం ఇవ్వాల్సి వస్తుందని కర్కోటకుడైన అన్న కేటీఆర్ కవితను మెడలు పట్టి బయటకు నెట్టారని, దీన్ని సరిదిద్దాల్సిన కన్నతండ్రి కేసీఆర్ ధృతరాష్ట్రుడిగా ప్రేక్షకపాత్ర వహించారని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఇచ్చిన బతుకమ్మ చీరెలను ఎన్నడన్న కట్టుకున్నారా..చేండ్లలో అడవి పందులను బయపెట్టడానికి ఆ చీరెలను కట్టారని, కానీ మేము ఇచ్చిన పాలపిట్ట చీరెలు కట్టుకుని వచ్చిన మహిళలకు అన్నగా నేను ఎంతో సంతోష పడుతున్నానని అన్నారు. **నిరుద్యోగులు రెచ్చిపోవ్వొద్దు** నిరుద్యోగులు రెచ్చగొడితే రెచ్చిపోవద్దని సీఎం రేవంత్‌రెడ్డి హితవు పలికారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇప్పటి వరకు 70వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, పోలీసు నియామకాలకు నోటిఫికేషన్ కూడా వేశామన్నారు. నిరుద్యోగులకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో గరిష్ట వయోపరిమితిని కూడా పెంచామని, ఈ విషయాన్ని నిరుద్యోగులు గ్రహించాలని కోరారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం నియామకాలు చేయలేదన్నారు. నిరుద్యోగులను రెచ్చగొట్టి 1200మంది యువకులు ఆత్మహత్యలు చేసుకోవడానికి కారకులయ్యారని అన్నారు. రెచ్చగొట్టాలి...మంది పిల్లలను చంపగొట్టాలనే విధంగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరించారని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఇటీవల బీఆర్ఎస్ నేతలు రక్తదాన శిబిరం నిర్వహించారని, ఇందులో కేసీఆర్ గానీ, అతని కుటుంబ సభ్యులు ఎవరూ రక్తదానం చేయలేదన్నారు. కార్యకర్తలు మాత్రం రక్తదానం చేశారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు రక్త పిశాచాలుగా మారారని, హరీశ్‌రావు, కేటీఆర్,ఎర్రబెల్లి దయాకర్‌రావు, వినోద్‌రావు, సంతోష్‌రావులు ఎందుకు రక్తదానం చేయలేదని ప్రశ్నించారు. కాకలు తీరిన నాయకుడని చెప్పుకునే ఎర్రబెల్లి దయాకర్‌రావును చిన్న అమ్మాయి యశస్విని 50వేల మెజార్టీతో ఓడించి బండకేసి కొట్టిందన్నారు. ఇది నా విజయమో.. యశస్విని విజయమో కాదని, ఇది ప్రజల విజయమని అన్నారు. రైతు, మహిళల అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తున్నామని, నిండు మనస్సుతో 2029లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. **హైదరాబాద్ తర్వాత వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం కృషి : మంత్రి పొంగులేటి** మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. రూ.300కోట్లకు పైగా ఖర్చు పెట్టి మామునూరులో భూసేకరణ చేసి ఆ భూమిని ఎయిర్‌ఫోర్ట్ అథార్టీ ఆఫ్ ఇండియాకు అందించినట్టు తెలిపారు. రానున్న రెండేండ్లలో ఎయిర్‌ఫోర్ట్ నిర్మాణం పూర్తి చేసి విమానాలు తిరిగేలా చేస్తామన్నారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందన్నారు.

# ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి, గిరిజనుల సంక్షేమమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సాంప్రదాయ డోలు వాయిద్యాల నడుమ సీఎంకు ఘన స్వాగతం పలికారు. సమ్మక్క- సారలమ్మ గద్దెలను దర్శించుకున్న ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించి మొక్కులో భాగంగా నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించారు. గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అర్హులైన 24 మంది వితంతువులు, ఒంటరి మహిళలకు ఒక్కొక్కరికి నెలకు రూ.2,016 చొప్పున చేయూత సామాజిక భద్రత పింఛన్ చెక్కులను సీఎం స్వయంగా అందజేశారు. మేడారానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన తాగునీటి ప్లాంట్‌ను ప్రారంభించారు. ఆలయ ప్రాంగణంలో మొక్క నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు. ములుగు వేదికగా రాష్ట్రవ్యాప్తంగా రూ.16,007 కోట్లతో చేపట్టనున్న గ్రామీణ రహదారుల అభివృద్ధి పైలాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. దీని ద్వారా రాష్ట్రంలోని 2,145 రహదారులు (మొత్తం 7,448 కి.మీ) అభివృద్ధి చెందనున్నాయి. ములుగు జిల్లా కలెక్టరేట్ సముదాయ ప్రారంభోత్సవం అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి, గిరిజనుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. మేడారం సమ్మక్క -సారలమ్మ దేవాలయాన్ని రామప్ప, వేయి స్తంభాల గుడి తరహాలో అద్భుతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. మల్లూరు నరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి త్వరలో ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు. జంపన్న వాగుపై చెక్‌డ్యామ్‌లు, స్నాన ఘట్టాల నిర్మాణం చేపట్టి సమగ్ర అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి కల్పించేందుకు జర్మన్, జపనీస్, కొరియన్ వంటి విదేశీ భాషల్లో ఉచిత శిక్షణ అందించడంతో పాటు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ (సీతక్క), అడ్లూరి లక్ష్మణ్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. **తెలంగాణ ఆడబిడ్డ అంటూ సీఎం కితాబు** ములుగు కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్కపై ప్రశంసల జల్లు కురిపించారు. "తెలంగాణ ఆడబిడ్డ" అయిన సీతక్క ములుగు అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారంటూ ఆమె పనితీరును సీఎం ప్రత్యేకంగా కొనియాడారు. **ప్రజా ప్రభుత్వంలోనే అభివృద్ధి గత పాలకులపై మంత్రి సీతక్క విమర్శలు** గత పాలకులు ఎన్నికల సమయంలో కేవలం శంకుస్థాపనలు చేసి, ఆ తర్వాత నిధులు కేటాయించకుండా పనులను నిలిపివేశారని మంత్రి సీతక్క మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే నిలిచిపోయిన పనులను మళ్లీ ముందుకు తీసుకువెళు_న్నామని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రజలు వాటిని నమ్మవద్దని మంత్రి సీతక్క కోరారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి, స్వర్గీయ నల్లెల్ల కుమారస్వామి చేసిన పోరాటాల ఫలితంగానే ములుగు జిల్లా ఏర్పాటయిందని సీతక్క గుర్తుచేశారు. నేడు అదే జిల్లాను వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసే బాధ్యతను సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్నారన్నారు.

# లెబనాన్‌పై ఇజ్రాయిల్ భీకర దాడులు

**వైమానిక దాడుల్లో 11 మంది మృతి**

**హిజ్బుల్లా దాడులకు ప్రతీకారంగా దాడులు**

**లెబనాన్‌కు అండగా ఉంటామన్న ఇరాన్**



**నబాటిహ్ ,ఆగస్టు 16:** లెబనాన్‌పై ఇజ్రాయిల్ సైన్యం విరుచుకుపడింది. దక్షిణ లెబనాన్‌లోని వివిధ ప్రాంతాలపై భీకర వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో 11 మంది మృతిచెందారు. మరో 19 మంది తీవ్రంగా గాయపడ్డారు. చనిపోయిన వారిలో ముగ్గురు చిన్నారులు ఉన్నట్టు అధికారులు తెలిపారు. హిజ్బుల్లా జరిపిన దాడుల్లో తమ దేశానికి చెందిన ముగ్గురు సైనికులు గాయపడినట్టు ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) ప్రకటించిన లెబనాన్‌లోని నబాటిహ్ జిల్లాలో గల అన్సార్, డెయిర్ ఎజ్-జహ్రానీ ప్రాంతాలను ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు లక్ష్యంగా చేసుకుని శనివారం తెల్లవారుజామున విరుచుకు పడ్డాయి. అన్సార్‌లో ఒక నివాస గృహంపై జరిపిన క్షిపణి దాడిలో ముగ్గురు చిన్నారులతో సహా ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరు గాయపడ్డారు. అలాగే డెయిర్ ఎజ్-జహ్రానీలో జరిగిన మరో వైమానిక దాడిలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. 17 మంది తీవ్రంగా గాయపడినట్లు అంతర్జాతీయ మీడియా రాసుకొచ్చింది. లెబనాన్‌పై దాడులతో పాటు పౌరులు మృతి చెందిన విషయాన్ని ఇజ్రాయిల్ సైన్యం ధ్రువీకరించింది. అయితే, హిజ్బుల్లానే ఉద్దేశపూర్వకంగా ఆ సైనిక శిబిరాల్లో పౌరులను ఉంచిందని ఐడీఎఫ్ ఆరోపించింది. మృతి చెందిన మహిళలు, పిల్లలు ఒక సీనియర్ హిజ్బుల్లా కమాండర్ కుటుంబ సభ్యులని ఇజ్రాయిల్ మీడియా పేర్కొంది.

# ఘనంగా జనని-సూర్యతేజ వివాహం..

(మొదటి పేజీ తరువాయి)

సెంటర్‌లో జరిగిన ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి విచ్చేశారు.వారు నూతన వధూవరులు జనని, సూర్య తేజ వద్దకు వెళ్లి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వారికి ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షిస్తూ, బండ్ల గణేశ్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, తన కుమార్తె పెళ్లి వేడుకకు చంద్రబాబు సతీసమేతంగా రావడం పట్ల బండ్ల గణేశ్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఓ దశలో ఏడ్చేశారు. దాంతో పక్కనే ఉన్న సీనియర్ నటుడు బ్రహ్మాజీ ఆయనను ఊరడించారు. కాగా, వరుడు సూర్యతేజ సీఎం చంద్రబాబు- నారా భువనేశ్వరిల చేతులమీదుగా తాళి అందుకుని వధువు మెడలో మంగళసూత్రధారణ చేయడం విశేషం. బండ్ల గణేశ్ కు సినీ, రాజకీయ రంగాల్లో మంచి సంబంధాలు ఉన్న నేపథ్యంలో, ఈ వివాహ వేడుకకు ఇరు రంగాలకు చెందిన నాయకులు, నటీనటులు, నిర్మాతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వారి రాకతో వివాహ ప్రాంగణం సందడిగా మారింది. అతిథులను బండ్ల గణేశ్ దంపతులు సాదరంగా ఆహ్వానించి, వారి బాగోగులు చూసుకున్నారు. ఈ వివాహ వేడుకకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# నేటి నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు..

(మొదటి పేజీ తరువాయి)

రానుండగా వైసీపీ పార్టీ ఎలాంటి నిర్ణయం ఇంకా తీసుకోలేదు.ఈ సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు మరోసారి వైసీపీ ఎమ్మెల్యేలకు సూచించారు. జగన్ అసెంబ్లీకి వస్తే డీఎస్పీతో సహా పలు అంశాలపై మంత్రులతో సమాధానాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని వెల్లడించారు. అర్హత లేకుండా ప్రతిపక్ష హోదా ఇవ్వలేనని స్పష్టం చేశారు.

# రష్యాతో బలపడుతున్న సంబంధాలు

(మొదటి పేజీ తరువాయి)

బలపడి అన్ని రంగాలలో సహకారం కొనసాగుతోందని తెలిపారు. న్యాయం కోసం సాగించిన ఉమ్మడి పోరాట చరిత్రను, స్నేహబంధం యొక్క విలువైన సంప్రదాయాలను ముందుకు తీసుకుపోయిన ద్వైపాక్షిక సంబంధాల భవిష్యత్తుపై ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.విమోచన వార్షికోత్సవం సందర్భంగా సద్భావనా పర్యటన కోసం రష్యా నౌక 'పల్లాడా' ఉత్తర కొరియాలోని వాన్సాన్ ఓడరేవుకు చేరుకుంది. ఉత్తర కొరియా ప్రాంతీయ అధికారులు, రష్యా రాయబార కార్యాలయ సిబ్బంది ఆ నౌకకు స్వాగతం పలికారు. ఇదిలావుండగా శాంతియుత సహజీవనం కోసం ఉత్తర కొరియాతో చర్చలు జరపాల్సిన అవసరం ఉన్నదని దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ అభిప్రాయపడ్డారు.ఘర్షణల నివారణకు ఉభయ కొరియాల మధ్య రక్షణ చర్యలు అవసరమని సియోల్ విమోచనా దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయన అన్నారు. అయితే లీ అభిప్రాయంతో ఉత్తర కొరియా ఏకీభవించలేదు. అమెరికా-దక్షిణ కొరియా సైనిక విన్యాసాలు తనను రెచ్చగొట్టేందుకు ఉద్దేశించినవేనని విమర్శించింది.

# 'కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్' రద్దుపై నేడు నిరసనలు

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర జనరల్ బాడీ సభ్యులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కేటీఆర్ ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కేవలం ఒక సంక్షేమ పథకం మాత్రమే కాదనీ, తెలంగాణ పేద కుటుంబాల ఆడబిడ్డల ఆత్మగౌరవమని పేర్కొన్నారు. 2014 అక్టోబర్ 2న ఈ పథకాన్ని ప్రారంభించినప్పటి నుంచి బీఆర్ఎస్ హయాంలో 13 లక్షల మంది ఆడబిడ్డల కుటుంబాలకు రూ.13 వేల కోట్ల మేర ఆర్థిక సహాయం అందిందన్నారు. కోవిడ్ వంటి తీవ్రమైన ఆర్థిక సంక్షోభ సమయంలోనూ పథకాన్ని ఆపలేదని గుర్తు చేశారు. కల్యాణలక్ష్మి అంశం హైకోర్టు పరిధిలో ఉన్న సమయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై కేటీఆర్ మండిపడ్డారు. నాలుగుసార్లు గడువిచ్చినా ప్రభుత్వం కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రూ.లక్షతో పాటు తులం బంగారం ఇవ్వాల్సి వస్తుందనే ఉద్దేశ్యంతోనే కోర్టులో కౌంటర్ దాఖలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని ప్రజలకు తెలియజేసేందుకే నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్టు వివరించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీలు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుని ఆందోళనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# నేడు సర్ ముసాయిదా విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి నిర్దేశిత గడువు ఆగస్టు 10 వరకు ఎన్నికల సంఘానికి అందజేశారు. అందులో 2002 సర్‌తో మ్యాపింగ్ కాని 89.88 లక్షల మంది, పేరు, ఇంటి పేరు, ఇతర తేడాలతో పాటు సరైన పత్రాలు అందజేయని దాదాపు 50 లక్షల మంది ఓటర్లు కూడా ఉన్నారు. జూన్ 25 నుంచి ఆగస్టు 10 వరకు ఎన్యూమరేషన్ల పంపిణీ, వాటి స్వీకరణ అనంతరం మొత్తం 73,39,234 ఓట్లను ఎన్నికల సంఘం తొలగించింది. అందులో మరణించిన వారు 9,22,230, శాశ్వతంగా వలస వెళ్లిన వారు 45,18,961, ఆచూకీ లభించని ఓటర్లు 11,25,546, ఇప్పటికే ఎన్‌రోల్ అయిన ఓటర్లు 6,70,203, ఇతరులు 1,02,294 మంది ఉన్నారు. నేటి నుంచి సెప్టెంబర్ 16 వరకు నెల రోజుల పాటు అభ్యంతరాలను స్వీకరిస్తారు. అక్టోబర్ 15 వరకు ఓటర్ల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి, 19న తుది ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం విడుదల చేయనుంది.

## తెలంగాణ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణనలో కులగణన చేపట్టింది: పొన్నం

(మొదటి పేజీ తరువాయి)

బిసిల జనాభా ఎంత ఉందో తెలుసుకునే ప్రశ్నను ఉంచాలని సూచించారు. దేశంలో ఎవరి జనాభా ఎంత ఉందో తెలిస్తేనే న్యాయం జరుగుతుందని, బిసి అయిన కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా స్పందించకపోవడం బాధాకరం అని పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు.

# ఏపీలో ఘోర ప్రమాదం..

**- కాలువలోకి దూసుకెళ్లిన కారు, ముగ్గురు మృతి, మరో ఇద్దరు గల్లంతు**

**అమరావతి ఆగస్టు 16:** ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లా ఇరగవరం మండలం ఐతంపూడిలాకుల వద్ద విషాదం చోటు చేసుకుంది.ఓగిడి నుంచి తూర్పుగోదావరి జిల్లాలోని పెరవలిలో పెళ్లికి వెళ్లి వస్తుండగా నరసాపురం ప్రమాదవశాత్తు కారు కాల్వలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఐదుగురు ఇంజినీరింగ్ విద్యార్థులు గల్లంతయ్యారు.వీరిలో లక్ష్మీభాను (18), నాగిరెడ్డి (18), వీరమల్లుకలసాయి (19) మృతదేహాలు లభ్యం కాగా మరో ఇద్దరు రాజారాం ( 17 ) , సాయిసూర్య(19) గల్లంతయ్యారు. వీరి కోసం గాలింపు చర్యలు మొదలు పెట్టారు. ఈ ప్రమాదం నుంచి ఒక యువకుడు సురక్షితంగా బయటపడ్డాడు.

ఘటనపై ఏపీ మంత్రులు కొలుసు పార్థసారథి, గొట్టిపాటి రవికుమార్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గల్లంతైన ఇద్దరి కోసం గాలింపు ముమ్మరం చేయాలని జిల్లా పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. **మరో ఘటనలో ఇద్దరు ..** పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు మండలం వేంద్ర కాలువలో ఈతకు దిగి మరో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతి చెందారు. మృతులు భీమవరం, పార్వతీపురం మండల వాసులుగా పోలీసులు గుర్తించారు. ఈ ప్రమాదంలో మరో ఇద్దరు విద్యార్థులు సురక్షితంగా బయటపడ్డారు.

# కేఎస్ఆర్ లేఅవుట్‌లో నెలకే ధ్వంసమైన తారు రోడ్డు

- ప్రజాధనం వృథాపై టీఆర్ఎస్ ఇన్‌ఛార్జ్ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆగ్రహం





**చందానగర్, ఆగస్టు 16:** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలోని కేఎస్ఆర్ లేఅవుట్‌లో నాసిరకం రోడ్డు పనులపై టీఆర్ఎస్ ఇన్‌ఛార్జ్ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జూన్ 29న వేసిన తారు రోడ్డు కేవలం నెల రోజులకే, జూలై 31 నాటికి పూర్తిగా ధ్వంసమైందని ఆయన ఆరోపించారు.నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా రోడ్డు పనులు చేపట్టడం వల్ల ప్రజాధనం వృథా అవుతోందని ఆయన మండిపడ్డారు. కాంట్రాక్టర్, సంబంధిత అధికారులు రోడ్డు నాణ్యతపై బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. "ఇదేనా శేరిలింగంపల్లిలో చెబుతున్న అభివృద్ధి?" అని ప్రశ్నించారు.రోడ్డు నాణ్యతపై వెంటనే విచారణ చేపట్టి, బాధ్యులైన కాంట్రాక్టర్, క్వాలిటీ ఇన్‌స్పెక్షన్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అదనపు ప్రజాధనం ఖర్చు చేయకుండా కాంట్రాక్టర్ సొంత ఖర్చుతో రోడ్డును పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇందుకు నిరాకరిస్తే కాంట్రాక్టర్ లైసెన్స్ రద్దు చేసి బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ కోరారు.

# కేఎస్ఆర్ లేఅవుట్ లో రాత్రి కి రాత్రి రోడ్డు వేసిన కాంట్రాక్టర్

- మీడియా కథనాలతో స్పందించిన అధికారులు. రోడ్డు పనులు పూర్తి



**చందానగర్ :( ప్రజావాణి) ఆగస్టు 16** చందానగర్ డివిజన్ పరిధిలోని కేఎస్ఆర్ లేఅవుట్‌లో నాసిరకం రోడ్డు పనులపై గతంలో తాను చేసిన ఫిర్యాదు, మీడియా కథనాల ప్రభావంతో అధికారులు, కాంట్రాక్టర్, ప్రజాప్రతినిధులు స్పందించారని టీఆర్ఎస్ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ తెలిపారు.రోడ్డు వేసిన నెలకే దెబ్బతినడంతో తాను అధికారులకు ఫిర్యాదు చేయగా, మీడియా మిత్రులు సమస్యను వార్తల రూపంలో ప్రజల దృష్టికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శనివారం (15-08-2026) కేఎస్ఆర్ లేఅవుట్‌లో కొత్త రోడ్డు వేయడం జరిగిందని తెలిపారు.ప్రజా సమస్యను వెలుగులోకి తీసుకువచ్చి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన మీడియా మిత్రులందరికీ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

# బూర్గంపాడు మండలంలోని (ఎల్ హెచ్ పి ఎస్) లంబాడి హక్కుల పోరాట సమితి కమిటీలన్ని రద్దు

- భూక్యా.మంగిలాల్ నాయక్
- (ఎల్ హెచ్ పి ఎస్ ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు
- పాత కమిటీలకు చరమగీతం,, త్వరలోనే నూతన కమిటీలకు శ్రీకారం,,
- త్వరలోనే బూర్గంపహాడ్ మండలంకు (ఎల్‌హెచ్‌పీఎస్) లంబాడి హక్కుల పోరాట సమితి నూతన కమిటీల ప్రకటన



**బూర్గంపాడు మండలం, ఆగస్టు17 (ప్రజావాణి): న్యూస్,,**బూర్గంపాడు మండలంలో (ఎల్‌హెచ్‌పీ ఎస్) లంబాడి హక్కుల పోరాట సమితి కు సంబంధిం చిన పాత కమిటీలన్నింటినీ రద్దు చేసినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) అధ్యక్షులు భూక్యా.మంగి లాల్ నాయక్ తెలిపారు.మండలంలోని గ్రామస్థాయి నుంచి మండలస్థాయి వరకు సంస్థను మరింత బలోపేతం చేసే దిశగా నూతన కమిటీల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. లంబాడి సమాజ హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం, ప్రజా సమస్యలపై సమష్టిగా పోరాడే విధంగా కొత్త కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.ప్రస్తుతం ఉన్న పాత కమిటీలను పూర్తిగా "రద్దు చేస్తూ ," కార్యకర్తలు, నాయకులతో చర్చించి అర్హత, సమర్థులైన ,సామర్థ్యం ఉన్నవారికి బాధ్యతలు అప్పగించనున్నట్లు జిల్లా అధ్యక్షులు భూక్యా.మంగి లాల్ నాయక్ తెలిపారు.త్వరలోనే నూతన కమిటీలను అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు.లంబాడి సమాజానికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, హక్కుల సాధన కోసం ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. గ్రామస్థాయిలో సంస్థను బలోపేతం చేసి, ప్రజలకు అందుబాటులో ఉండేలా నూతన కమిటీలను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు.

# సమస్య చెప్పండి.. పరిష్కారం పొందండి!

- ప్రజల కోసం ప్రజావాణి.. ప్రతి సోమవారం వినతుల స్వీకరణ
- ఎంపీడీవో జమాలారెడ్డి...



**బూర్గంపాడు, ఆగస్టు 17,. (ప్రజావాణి):న్యూస్,** మండల ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించేందుకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బూర్గంపాడు ఎంపీడీవో జమాలారెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 4 మేరకు ప్రజల నుంచి వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ నెల 17వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు బూర్గంపాడు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులు కార్యక్రమానికి హాజరై ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరిస్తారని చెప్పారు.ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు ప్రజావాణి మంచి అవకాశమని ఎంపీడీవో పేర్కొన్నారు. అందిన ఫిర్యాదులను పరిశీలించి, నిబంధనల మేరకు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలతో 17వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటలోపు మండల పరిషత్ కార్యాలయానికి హాజరై ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జమలారెడ్డి కోరారు. సంబంధిత అధికారులు సకాలంలో విధుల్లో ఉండాలన్నారు, ప్రజల నుండి వచ్చే వినుతులను పరిష్కరించాలని కోరారు

# నాగుల పంచమి -- నాగదేవత ఆరాధనకు ప్రత్యేకత చాటే పర్వదినం

**మంథని నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 16, ప్రజావాణి:** నాగుల పంచమి.. హిందూ సంప్రదాయంలో నాగదేవతను భక్తిశ్రద్ధలతో పూజించే విశిష్టమైన పర్వదినం. శ్రావణ మాసంలో శుక్ల పక్ష పంచమి రోజున ఈ పండుగను తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. కుటుంబ సౌభాగ్యం, సంతానం, ఆరోగ్యం, పంటల సమృద్ధి కోసం నాగదేవతను ప్రార్థించడం ఆనవాయితీగా వస్తోంది.

నాగదేవతకు ప్రత్యేక పూజలు

నాగుల పంచమి సందర్భంగా తెల్లవారుజామునే మహిళలు ఇళ్లను శుభ్రం చేసి, పూజా కార్యక్రమాలకు సిద్ధమవుతారు. నాగదేవత ప్రతిమలు, నాగుల పుట్టలకు పసుపు, కుంకుమ, పూలతో అలంకరణ చేసి పూజలు నిర్వహిస్తారు. పాలు, పండ్లు, పసుపు, కుంకుమ తదితరాలతో నాగదేవతకు నైవేద్యం సమర్పిస్తారు. ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, నాగదేవతకు సంబంధించిన పూజలు జరుగుతాయి.

పుట్టకు పూజ.. ప్రకృతికి గౌరవం

గ్రామీణ ప్రాంతాల్లో నాగుల పంచమి రోజున నాగుల పుట్టలకు పూజ చేయడం ప్రత్యేకంగా కనిపిస్తుంది. పాములను దైవ స్వరూపంగా భావించే సంప్రదాయం వెనుక ప్రకృతి, జీవజాలం పట్ల గౌరవ భావన కూడా అంతర్లీనంగా ఉంది. పాములు వ్యవసాయ క్షేత్రాల్లో ఎలుకలను నియంత్రించడంలో కీలక పాత్ర



పోషిస్తాయి. అందుకే నాగుల పంచమి పండుగ రైతు సంస్కృతితోనూ ముడిపడి ఉంది.

మహిళలకు ప్రత్యేక పర్వదినం

నాగుల పంచమిని మహిళలు విశేషంగా జరుపుకుంటారు. వివాహిత మహిళలు కుటుంబ సభ్యుల ఆరోగ్యం, భర్తకు ఆయురారోగ్యాలు, సంతాన సౌభాగ్యం కోసం నాగదేవతను ప్రార్థిస్తారు. ఇంటిల్లిపాదీ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు, వ్రతాలు చేస్తారు.

సంప్రదాయ వంటకాలకు ప్రత్యేక స్థానం

ఈ పర్వదినం సందర్భంగా ప్రాంతీయ సంప్రదాయాలను అనుసరించి వివిధ రకాల పిండి వంటలు, నైవేద్యాలను తయారు చేస్తారు. కొన్ని ప్రాంతాల్లో ఉపవాసం పాటించి పూజల అనంతరం నైవేద్యాన్ని స్వీకరించడం ఆనవాయితీగా ఉంది.

భక్తి.. సంప్రదాయం..

పర్యావరణ సందేశం

కాలానుగుణంగా పండుగ నిర్వహణ పద్ధతుల్లో మార్పులు వచ్చినా నాగుల పంచమి ప్రాధాన్యం మాత్రం కొనసాగుతోంది. నాగదేవతను ఆరాధించడం ద్వారా ప్రకృతిలోని ప్రతి జీవికి గౌరవం ఇవ్వాలనే సందేశాన్ని ఈ పండుగ అందిస్తుంది. పాములను చంపకుండా వాటి ఆవాసాలను కాపాడటం, జీవ వైవిధ్యాన్ని పరిరక్షించడం వంటి విషయాలపై కూడా ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉంది.నాగుల పంచమి కేవలం ఒక ఆచారం మాత్రమే కాదు.. భక్తి, సంప్రదాయం, ప్రకృతి పరిరక్షణను కలిపే పర్వదినం. తరతరాలుగా వస్తున్న ఈ సంస్కృతిని కాపాడుతూ, పర్యావరణ హితంగా పండుగను జరుపుకోవడం నేటి తరానికి అవసరమైన బాధ్యత.

# ముప్పై ఏళ్ల నిరంతర పోరాటం.. గొర్రెల కాపరుల హక్కుల కోసం మళ్లీ సమరశంఖం!

- ఉప్పరపల్లి వేదికగా ఊపందుకున్న జీఎంపీఎస్ జెండా పండుగ
- అధికారంలోకి వచ్చాక మాట మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం: పరికి మధుకర్.
- కాపరుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్.





**చెన్నారావుపేట ఆగస్టు 16 ప్రజావాణి** ముళ్ల బాటలో పయనిస్తూ, ఎండనకా వాననకా మేకలు, గొర్రెలను కాపాడే కాపరుల హక్కుల పరిరక్షణకు పోరాటమే ఏకైక మార్గమని తెలంగాణ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం (జీఎంపీఎస్) వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ పిలుపునిచ్చారు. సంఘం ఆవిర్భవించి ముప్పై ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి పశువైద్యశాల ప్రాంగణంలో జీఎంపీఎస్ జెండాను గ్రామ సొసైటీ అధ్యక్షుడు కాసాని రమేష్ ఘనంగా ఆవిష్కరించారు.?ఈ సందర్భంగా నిర్వహించిన సభలో పరికి మధుకర్ మాట్లాడుతూ.. 1995లో విత్తనమై నాటిన జీఎంపీఎస్ నేడు మహావృక్షమై కాపరుల హక్కుల రక్షణకు అండగా నిలిచిందన్నారు. 559, 1016 జీవోల కోసం పోరాడి పంచరాయి, పోరంబోకు, ప్రభుత్వ భూముల్లో స్వేచ్ఛగా మేత మేపుకునే హక్కును సాధించాం.ఏడాదికి మూడుసార్లు ఉచితంగా నట్టల నివారణ మందులు, వ్యాక్సిన్ల పంపిణీతో పాటు కాపరులకు ప్రమాదపరిహారం సాధించడంలో సంఘం కీలక భూమిక పోషించిందనీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలకు ఇచ్చిన రూ.2 లక్షల నగదు బదిలీ ఆమెని అమలు చేయాలని, మృతి చెందిన కాపరులకు రూ. 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు చింతకింది అశోక్, పెరుమళ్ల శ్రీధర్ రెడ్డి, ఉప సర్పంచ్ మంతుర్తి అన్వేష్, కసరబోయిన కుమారస్వామి, చిలపాక మొగిలి, కావటి ఐలయ్య, కొల్లూరి మల్లయ్య, ఇట్టబోయిన అశోక్, అందె వెంకట రాములు, కాసాని కుమారస్వామి, కుర్రు రవికుమార్, కుక్కల రాజు, కసరబోయిన రాజకుమార్, దేనబోయిన రజనీకాంత్, బోయిని శ్రీకాంత్, కుక్కల అశోక్, కుక్కల సాంబరాజు, తోటకూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలకు మహర్దశ ఎప్పుడో? మట్టి రోడ్డైనా మంజూరు చేయండి!

- అధికారులకు వరంగల్ సమాచార పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు కాట కుమారస్వామి విజ్ఞప్తి.

**చెన్నారావుపేట ఆగస్టు 16 ప్రజావాణి** మండల కేంద్రంలోని ఎల్లాయి గూడెం మాధవ్ నగర్ కాలనీ వ్యవసాయ భూములకు వెళ్లే దారిలో వానొస్తే చాలు.. ఆ బాటల్లో అడుగు పెట్టడమే ఒక నరకం! రైతులు పొలాలకు వెళ్లాలన్నా, విద్యార్థులు బడులకు చేరాలన్నా బురదతో కూడిన తిప్పలు తప్పడం లేదు. ఈ రవాణా కష్టాలకు చెక్ పెట్టేలా గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసరమైన చోట తక్షణమే మట్టి రోడ్లను మంజూరు చేసి పనులు ప్రారంభించాలని వరంగల్ సమాచార పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు కాట కుమారస్వామి అధికారులను డిమాండ్ చేశారు.?ఆదివారం చెన్నారావుపేట మండల పరిధిలో ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో సరైన రహదారి సౌకర్యాలు లేక ప్రజలు పడుతున్న వేదన వర్ణనాతీతమన్నారు. గ్రామ కార్యదర్శులు, ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి.. వ్యవసాయ భూములకు వెళ్లే బాటలు, నివాస ప్రాంతాల అంతర్గత రహదారులను గుర్తించాలి. వెంటనే నివేదికలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాలని,గ్రామంలో ఇప్పటికే ఉన్న రోడ్ల పరిస్థితి,




కొత్తగా అవసరమైన మట్టి రోడ్ల వివరాలు, గతంలో మంజూరైన పనులు-వాటి నిధుల కేటాయింపులు, పనుల పురోగతికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని ,గుర్తించిన రోడ్లకు సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన సాంకేతిక, పరిపాలనా అనుమతులు ఇప్పించి పనులు ప్రారంభమయ్యేలా చూడాలని,రైతులు, విద్యార్థుల కష్టాలను దృష్టిలో



ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించాలని, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి అర్హత ఉన్న ప్రతి దారికి మట్టి రోడ్డు మంజూరు చేయాలని కాట కుమారస్వామి డిమాండ్ చేశారు.

# ఘనంగా గుజ్జుల రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

- 500 బైక్‌లతో అభిమానులు, కార్యకర్తల భారీ ర్యాలీ
- ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి: ఆగస్టు 16** పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి 67వ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గుజ్జుల అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గుజ్జుల రామకృష్ణారెడ్డి నివాసం నుంచి సుమారు 500 బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ నుంచి జెండా చౌక్ వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం కేక్ కట్ చేసి గుజ్జుల రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.రోగులకు పండ్లు, బ్రెడ్



పంపిణీ జన్మదిన వేడుకల సందర్భంగా పెద్దపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా గుజ్జుల రామకృష్ణారెడ్డి మరింతకాలం ప్రజలకు సేవలందించాలని



ఆకాంక్షించారు.పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, బలహీన వర్గాల హక్కుల కోసం గుజ్జుల రామకృష్ణారెడ్డి చేసిన సేవలను నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గుజ్జుల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యమదారిగా కట్టకోమ్మగూడెం జంక్షన్

- అండర్ పాస్,సర్వీస్ రోడ్డు కోసం ప్రజల ఆక్రందన ప్రతి రోజు ప్రాణాలతో చెలగాటం
- గ్రామాల నుండి విద్యార్థులు ఆటోలలో హైవే దాటుతున్న భయంకర దృశ్యాలు
- ప్రజాప్రతినిధులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్







**చిలుకూరు ఆగస్టు16(ప్రజావాణి):** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణ పరిధిలోని చిలుకూరు మండలం కట్టకోమ్ముగూడెం జంక్షన్ ప్రజలకు యమదారిగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జాతీయ రహదారిని దాటాలంటే ప్రతి క్షణం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొన్నదని వారు వాపోతున్నారు.ఈ ప్రమాదకర పరిస్థితుల కారణంగా ఇప్పటికే అనేక ప్రమాదాలు చోటుచేసుకుని పలువురు ప్రాణాలు కోల్పోగా,మరెందరో తీవ్రంగా గాయపడినట్లు స్థానికులు చెబుతున్నారు.కట్టకోమ్ముగూడెం జంక్షన్ ఆనుకుని ఉన్న ఈశ్వరరావు వెంచర్ సమీపంలో అండర్పాస్ వరకు సర్వీస్ రోడ్డు కల్పిస్తే హైవే దాటకుండా బాబు నగర్,కట్టకోమ్ముగూడెం (రామాపురం),నరసింహపురం, ఆర్లెగూడెం,కొత్త కొండాపురం, పాత కొండాపురం,చేన్నారి గూడెం,ఆచార్యగూడెం తదితర గ్రామాల ప్రజలు సురక్షితంగా రాకపోకలు సాగించే అవకాశం ఉంటుందని స్థానికులు కోరుతున్నారు. ముఖ్యంగా గ్రామాల నుండి ఆటోలలో విద్యార్థులు,మహిళలు, వృద్ధులు,రైతులు, ఉద్యోగులు ప్రతి రోజు ఈ రహదారిని దాటే సమయంలో తీవ్ర భయాందోళ నలకు గురవుతున్నారని పేర్కొంటున్నారు.అత్యంత వేగంగా దూసుకెళ్తున్న కార్లు, లారీలు, ఇతర భారీ వాహనాల కారణంగా రోడ్డు దాటడం సాహసంగా మారిందని ప్రజలు అంటున్నారు. రాత్రి వేళల్లో తగినంత వెలుతురు లేకపోవడం, వాహనాల వేగం అధికంగా ఉండడం వల్ల ప్రమాదాలు మరింత పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చీకటి పడిన తర్వాత పరిస్థితి మరింత భయానకంగా మారుతోందని, రోడ్డు దాటే వరకు అటో... ఇటో... చూస్తూ ప్రాణభయంతో ముందుకు వెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు.ఈ సమస్యపై గతంలో పలుమార్లు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు శాశ్వత పరిష్కారం లభించలేదని స్థానికులు ఆరోపిస్తున్నారుఅండర్ పాస్ నిర్మాణం కోసం పలు మార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ సమస్య మాత్రం యథాతథంగానే ఉందని తెలిపారు.ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ సమస్యపై ప్రజాప్రతినిధులు, జాతీయ రహదారుల అధికారులు, సంబంధిత శాఖలు తక్షణమే స్పందించి హుజూర్ నగర్ అండర్ పాస్ వైపు 1 కిలోమిటర్ వాహనాల రాకపోకలను రాంగ్ రూట్ లో కాకుండా లిఈశ్వరరావు వెంచర్ సమీపంలో అండర్పాస్ వరకు సుమారు 250 మీటర్ల సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేస్తే ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.భవిష్యత్తులో మరిన్ని ప్రాణనష్టాలు జరగకముందే శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం కట్టకోమ్ముగూడెం జంక్షన్ వద్ద నెలకొన్న పరిస్థితులు ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తుండగా, అండర్ పాస్ నిర్మాణమే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారమని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.

# విద్యుత్ లైన్లు ఉన్నా.. కరెంట్ సరఫరా ఏదీ?

- 66వ డివిజన్‌లో చీకట్లో ప్రజల అవస్థలు.. ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని అధికారులు!





**హసన్‌పర్తి:**హసన్‌పర్తి పరిధిలోని 66వ డివిజన్‌లో విద్యుత్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో విద్యుత్ స్తంభాలు, కరెంట్ లైన్లు ఉన్నప్పటికీ.. వాటిలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రజలు చీకట్లోనే జీవనం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కరెంట్ లేకపోవడంతో రాత్రివేళల్లో పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.విద్యుత్ లైన్లు, స్తంభాలు ఉన్నప్పటికీ విద్యుత్ సరఫరా ఎందుకు నిలిచిపోయిందో అధికారులు పరిశీలించి, వెంటనే సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి 66వ డివిజన్‌కు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించి ప్రజల సమస్యను పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ సమస్యపై జన్ను రజనీకాంత్, గొర్రె రవీందర్, జన్ను అశోక్,జన్ను బంటీ,జన్ను సతీష్, జన్ను సౌందర్య, తాళ్ల వినీత్, గొర్రె సాంబయ్య, జన్ను ప్రశాంత్, బోడా ఆనంద్, మేకల సారయ్య తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు.

# చెరువు పక్కన భారీ గొయ్యి తో ప్రమాదం



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని మండలం గుంజపడుగు గ్రామంలో ని పెద్ద చెరువు మొదటి తూము పక్కన పెద్ద గొయ్యి ఏర్పడడంతో స్థానికులు రైతులను ఆందోళన గురిచేస్తుందని గుంజపడుగు గ్రామ ఉపసర్పంచ్ ఎల్కల లక్ష్మీ సదానందం పౌర సమాచార సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ ఎల్కల సదానందం భారతీయ జనతా పార్టీ మంథని మండల అధ్యక్షులు వీరబోయిన రాజేందర్ లు అన్నారు ఇటీవల కురుస్తున్న వర్షాలకు చెరువు నీరు గొయ్యిలోకి చేరడంతో మట్టి కోత గురై మరింత ప్రమాదకరంగా మారుతుంది దీంతో చెరువు కట్ట బలహీనపడడంతో పాటు నీరు పంట పొలంలోకి చేరి పంటలకు నష్టం కలిగే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు గొయ్యి మరింత విస్తరిస్తే చెరువు కట్టకు గండిపడే ప్రమాదం ఉందని సమీపంలోని పొలాలు రహదారులు ఇళ్లకు ముప్పు వాటిల్లె అవకాశం ఉందని వారు అంటున్నారు రాత్రి వేళలో గొయ్యి కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు దీని గురించి గతంలో ఇరిగేషన్ అధికారులకు కలెక్టర్ గారికి ఫిర్యాదు చేశామని అయినా వారి పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి గొయ్యిని పూడ్చి చెరువు కట్టను పటిష్టం చేసి ప్రమాదాన్ని నివారించాలని వారు కోరుతున్నారు

# మూడేండ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో...బ్రిడ్జి రోడ్డు నిర్మాణ పనులకు టెండర్ లు పిలవకపోవడం విడ్డూరం

- గతసంవత్సరం కురిసిన వర్షాలతో కొట్టుకుపోయిన రాజ్ పేట బ్రిడ్జి రోడ్డు
- నీళ్ళలో ఆటో కొట్టుకుపోవడంతో ఇద్దరు-రైతులు.చనీపోయినా నిమ్మకునీరెత్తనట్టు. వ్యవహరిస్తున్న అధికారులు-
- మూడు గ్రామాలు, రెండు మండలాల రైతులు, ప్రజల ఇబ్బందులు వర్ణణాతీతం- 2023 లోనే బ్రిడ్జి పనులకు రెన్యువల్ వచ్చినప్పటికి ప్రారంభం కాని పనులు.మూడు.రోజుల్లో నిర్మాణ పనులు. చేపట్టకపో.
- గ్రాస్థుల సహకారంతో శ్రమధానం నిర్వహించి రోడ్డు ను ఏర్పాటు చేస్తా
- మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మాదేవేందర్ రెడ్డి





**మెదక్ జిల్లా బ్యూరో ప్రజావాణి ఆగస్టు 16**గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోయిన రాజ్‌పేట బ్రిడ్జి రోడ్డు నిర్మాణ పనులకు ఇప్పటికీ టెండర్లు పిలవకపోవడం విడ్డూరంగా ఉందని మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ నాయకురాలు యం. పద్మాదేవేందర్ రెడ్డి.విమర్శించారు. బ్రిడ్జి రోడ్డు లేక మూడు గ్రామాలు, రెండు మండలాలకు చెందిన రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం హావేళిఘణాపురం మండలం రాజిపేట బ్రిడ్జి రోడ్డు నిర్మాణ పనులను ఆమె స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఏడాది వర్షాల సమయంలో రాజ్‌పేట బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహానికి ఆటో కొట్టుకుపోయి ఇద్దరు రైతులు మృతి చెందిన ఘటన జరిగినప్పటికీ అధికారులు స్పందించకపోవడం. దారుణమన్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు ఉన్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. 2023లోనే బ్రిడ్జి నిర్మాణ పనులకు రెన్యువల్ వచ్చినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడంపై ఆమె ప్రశ్నించారు. మూడేండ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో కనీసం బ్రిడ్జి రోడ్డు నిర్మాణ పనులకు టెండర్లు పిలవకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు రోడ్డు సౌకర్యం లేక రైతులు తమ వ్యవసాయ పనులకు వెళ్లేందు కు,పంటలను తరలించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థులు, వృద్ధులు, అత్యవసర సేవలకు వెళ్లే ప్రజల పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు. మూడు రోజుల్లోగా రాజ్‌పేట బ్రిడ్జి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించక పోతే గ్రామస్థుల సహకారంతో శ్రమదానం నిర్వహించి రోడ్డు ఏర్పాటు చేస్తామని పద్మాదేవేందర్ రెడ్డి.హెచ్చరించారు. ప్రజల సమస్యను ప్రభుత్వం, అధికారులు ఇకనైనా తీవ్రంగా పరిగణించి వెంటనే టెండర్లు పిలిచి నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ళ శశిధర్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మెన్ లావణ్య రెడ్డి హావేలిఘణపురం మండల నాయకులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాజిరెడ్డి



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** చేగుంట మండలంలోని మక్కరాజ్ పేట గ్రామ ఉప సర్పంచ్ మొగులయ్య కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన చేగుంట మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు,బి.కొండాపూర్ సర్పంచ్ రంగయ్యగారి రామకృష్ణారెడ్డి రాజిరెడ్డి,మకరాజుపేట గ్రామ సర్పంచ్ రేఖ సురేష్ రెడ్డి,చేగుంట మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్,రాజిరెడ్డి,సుభాష్ రెడ్డి, పాండు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# వేములవాడకు చేరుకున్న తిరంగా విహార్ యాత్ర

- విహెచ్‌పి, బజరంగ్ దళ్ కార్యకర్తల ఘన స్వాగతం



**ప్రజావాణి వేములవాడ టౌన్ 17 ఆగస్ట్ 2026**దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవం మరియు 'వందేమాతరం' గీత ఆవిర్భవించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని చేపట్టిన 'తిరంగా విహార్ యాత్ర' ఆదివారం వేములవాడకు చేరుకుంది. సికింద్రాబాద్‌లోని ప్రసిద్ధ వీర్ హనుమాన్ దేవాలయం నుండి ప్రారంభమైన ఈ యాత్ర, కొండగట్టు హనుమాన్ దేవాలయం మీదుగా కరీంనగర్ దుర్గాభవాని ఆలయానికి బయలుదేరింది. ఈ సందర్భంగా వేములవాడ పట్టణానికి చేరుకున్న విశ్వహిందూ పరిషత్ (VHP), బజరంగ్ దళ్ మహంకాళి జిల్లా కార్యకర్తలకు స్థానిక విహెచ్‌పి, బజరంగ్ దళ్ నాయకులు, ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు.?ఈ తిరంగా విహార్ యాత్రలో సుమారు 40 ద్విచక్ర వాహనాలపై 80 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.చేతుల్లో జాతీయ జెండాలు ధరించి, "వందేమాతరం", "జై హింద్" నినాదాలతో హోరెత్తిస్తూ సాగిన ఈ బైక్ ర్యాలీ పట్టణంలో దేశభక్తిని, హిందూ ధర్మ చైతన్యాన్ని, జాతీయ ఐక్యతను చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గడప కిషోర్ రావుతో పాటు నాయకులు గుండోజీ గోపాల్, గన్నమనేని ప్రదీప్ రావు, విశాల్ కుమార్, సాయికృష్ణ, వల్లకట్ల సుకుమార్, వెదిరె రాంరెడ్డి, కడవ సతీష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తమ జిల్లా పంచాయతీ కార్యదర్శిగా నూతనకంటి ప్రశాంత్‌కు ప్రశంసా పత్రం



**నల్లబెల్లి16 ప్రజావాణి:** నల్లబెల్లి మండలంలోని లెంకలపెల్లిగ్రామపంచాయతీ కార్యదర్శి నూతనకంటి ప్రశాంత్ఉత్తమజిల్లా పంచాయతీ కార్యదర్శిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఆగస్టు 15న వరంగల్ జిల్లా కుష్ మహల్ ప్రాంగణంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవవేడుకల్లోదేవాదయ, పర్యావరణ,అటవీశాఖ మంత్రి కొండా సురేఖచేతుల మీదుగా ఆయన ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.లెంకలపెల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ప్రశాంత్, అదనంగా నల్లబెల్లి గ్రామపంచాయతీబాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. స్వచ్ఛత, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, పారదర్శకఆర్థికలావాదేవీలు,( పభుత్వపథకాలసమర్థవంతమైన అమలులో చూపిన అంకితభావానికి గుర్తింపుగా జిల్లా స్థాయిలో ఈ పురస్కారం లభించింది.రెండు గ్రామ పంచాయతీల బాధ్యతలను ఏకకాలంలో నిర్వహిస్తూ అభివృద్ధి, పారిశుధ్య కార్యక్రమాల్లో చూపిన కృషిని అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ ప్రశాంత్ సేవలను ప్రశంసించారు. జిల్లా కలెక్టర్ సత్య శారద, డీపీవో కల్పన, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో రవి తదితరులు ప్రశాంత్‌ను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# నర్సాపూర్ టు యాదగిరిగుట్ట ' యాదగిరిగుట్ట టు నర్సాపూర్ కొత్త బస్ సర్వీస్ ప్రారంభం



**నర్సాపూర్.ఆగస్టు 16 ప్రజా వాణి** నర్సాపూర్ పట్టణ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రయాణికులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) శుభవార్త అందించింది. యాదగిరిగుట్టకు వెళ్లే భక్తులు, ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని నర్సాపూర్ డిపో ఆధ్వర్యంలో నర్సాపూర్ నుంచి యాదగిరిగుట్టకు నూతన బస్సు సర్వీసును ప్రారంభించనున్నారు. ఈ నూతన సర్వీసు రేపటి నుంచి ప్రతిరోజూ అందుబాటులోకి రానుంది. ఉదయం 7 గంటలకు నర్సాపూర్ నుంచి బయలుదేరి. నర్సాపూర్ బస్ స్టేషన్ నుంచి ప్రతిరోజూ ఉదయం 7 గంటలకు నూతన బస్సు సర్వీస్ ప్రారంభమవుతుంది. ఈ బస్సు నర్సాపూర్ నుంచి మంగళపర్తి, వెల్దుర్తి, తూప్రాన్, గజ్వేల్, భువనగిరి మీదుగా యాదగిరిగుట్టకు ప్రయాణిస్తుంది. ప్రయాణికులను ఆయా ప్రాంతాల్లో ఎక్కించుకుని, దింపుతూ ఉదయం 11:30 గంటలకు యాదగిరిగుట్టకు చేరుకునేలా సర్వీసును ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 12:30 గంటలకు తిరుగు ప్రయాణం యాదగిరిగుట్టలో దర్శనం, ఇతర అవసరాలు పూర్తి చేసుకున్న ప్రయాణికులు తిరిగి నర్సాపూర్ చేరుకునేందుకు కూడా ఇదే బస్సు సౌకర్యం కల్పించనుంది. యాదగిరిగుట్ట నుంచి మధ్యాహ్నం 12:30 గంటలకు బస్సు తిరుగు ప్రయాణం ప్రారంభిస్తుంది. భువనగిరి, గజ్వేల్, తూప్రాన్, వెల్దుర్తి, మంగళపర్తి మీదుగా ప్రయాణించి సాయంత్రం 5 గంటలకు నర్సాపూర్ బస్ స్టేషన్‌కు చేరుకుంటుంది. కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు! యాదగిరిగుట్ట భక్తులకు ఎంతో ఉపయోగకరం నర్సాపూర్ ప్రాంతం నుంచి యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వెళ్లే భక్తులు, అలాగే విద్య, ఉద్యోగ, వ్యాపార అవసరా ల కోసం ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలకు ఈ నూతన బస్సు సర్వీస్ ఎంతో ఉపయోగకరంగా మారనుంది. ముఖ్యంగా ఒకే బస్సులో నర్సాపూర్ నుంచి యాదగిరిగుట్ట వరకు వెళ్లి, అదే సర్వీసులో తిరిగి నర్సాపూర్ చేరుకునే అవకాశం ఉండటంతో ప్రయాణికులకు మరింత సౌకర్యం కలగనుంది. నర్సాపూర్ పట్టణంతో పాటు మంగళపర్తి, వెల్దుర్తి, తూప్రాన్, గజ్వేల్, భువనగిరి మార్గంలోని గ్రామాల ప్రజలు ఈ నూతన బస్సు సర్వీసును సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ డిపో అధికారు లు కోరుతున్నారు. ప్రయాణికుల ఆదరణను బట్టి భవిష్యత్‌లో సర్వీసులను మరింత మెరుగుపరిచే అవకాశం ఉంటుందని తెలిపారు. నూతన బస్సు సర్వీసును ప్రయాణికులు పెద్ద సంఖ్యలో వినియోగించుకుని సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని నర్సాపూర్ డిపో మేనేజర్ పరమేశ్వరి కోరారు.

# సిర్పూర్ (టి)లో ప్రజావాణికి శ్రీకారం



**ప్రజావాణి, ప్రతినిధి నక్క సునీల్ కుమార్, ఆగస్టు 16**(సిర్పూర్ టి):మండల ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు సిర్పూర్ (టి) మండల కేంద్రంలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కోట ప్రసాద్ తెలిపారు. ఆగస్టు 17 నుంచి ప్రతి సోమవారం ఉదయం 10 గంటలకు ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు. మండల పరిధిలోని గ్రామాల ప్రజలు తమ సమస్యలు, వినతులు, వివిధ ప్రభుత్వ సేవలకు సంబంధించిన అంశాలపై దరఖాస్తులను ప్రజావాణిలో సమర్పించవచ్చని తెలిపారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలకు పారదర్శకంగా, సమయపాలనతో సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మండల ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో కోట ప్రసాద్ కోరారు.

## ఏవీ వినూత్న హోమ్స్‌లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 16 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** పోచారంలోని ఏవీ వినూత్న హోమ్స్‌లో బోనాల పండుగ వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా నిర్వహించబడ్డాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ఏవీ వినూత్న హోమ్స్ కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏవీ వినూత్న హోమ్స్ కుటుంబ సభ్యులు, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి బోనాల వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.అనంతరం పోచారం శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయానికి చేరుకుని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ఏవీ వినూత్న హోమ్స్‌లో తొలిసారిగా బోనాల పండుగను ఇంత గొప్పగా, ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం అని అన్నారు.బోనాల వేడుకల్లో ఏవీ వినూత్న హోమ్స్ కుటుంబ సభ్యులు, మహిళలు, చిన్నారులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. డప్పుల మోతలు, భక్తుల సందడి, మహిళల ఉత్సాహంతో ఏవీ వినూత్న హోమ్స్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. భక్తి, సంప్రదాయం, కుటుంబ ఆత్మీయతల సమ్మేళనంగా బోనాల వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

## గంజాయి మత్తు నుండి యువతని కాపాడాలని ఎస్సై కి వినతిపత్రం అందజేసిన సిపిఎం నాయకులు

- జిల్లా యాదగిరి ,బోస్కా పరమేష్



**ప్రజావాణి వేములపల్లి ఆగస్టు16** వేములపల్లి గ్రామంలో రోజురోజుకీ ఆకతాయిల ఆగడాలు ఎక్కువవుతున్నాయని వారి ఆగడాలను అరికట్టాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై డి వెంకటేశ్వర్లుకు, ఆదివారం సిపిఐ నాయకులు జిల్లా యాదగిరి,బోస్క పరమేష్ ఫిర్యాదు చేయడం జరిగింది. వేములపల్లి గ్రామంలో కొంతమంది ఆకతాయిలువివిధ రకాల మత్తుకు బానిసలై వాటిని అధికంగా సేవిస్తూ మత్తులో స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారిపై నిఘా పెంచి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా పోలీసు వారు స్థానికంగా ఉన్నటువంటి ఎస్సీ కాలనీలోని ప్రైమరీ స్కూల్ హరిజనవాడ ప్రాంతం,కనకదుర్గమ్మ గుడి పరిసర ప్రాంతం, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాంతంలో విచ్చలవిడిగా వీరి ఆగడాలు ఎక్కువ అయ్యాయని అట్టి ప్రాంతాలలో గంజాయిని కూడా చేరిస్తున్నారని సేవిస్తున్నారని అనుమానాలు రేకిత్తిస్తున్నాయని తెలిపారు. వెంటనే స్థానికంగా ఉన్న పోలీసు వారు అట్టి ప్రాంతాలలో నిగాపించి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఆశిరెడ్డిపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ

- రూ.20 లక్షల వ్యయంతో గ్రామ అభివృద్ధికి మరో అడుగు: విప్ ఆది శ్రీనివాస్



**ప్రజావాణి వేములవాడ టౌన్ 17 ఆగస్ట్ 2026** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవనానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యాలయాలు గ్రామ పాలనకు కేంద్ర బిందువులుగా నిలుస్తాయని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజలకు సౌకర్యవంతమైన సేవలందింపులో ఈ నూతన భవనం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి నిర్మాణ పనుల వివరాలను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ అమ్మ వారి ఆశీర్వాదం ఉప్పల్ ప్రజలు అందరికి ఉండాలి

- మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 16 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీర్వాదం ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలి మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఉప్పల్ , బీరప్ప గడ్డ చిల్కానగర్ లో ఆషాడ మాస బోనాల పండుగను పురస్కరించుకొని పలు దేవాలయాల్లో ఆలయ కమిటీల ప్రత్యేక ఆహ్వానం మేరకు ప్రత్యేక పూజలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ,అనంతరం గీతా ప్రవీణ్ మాట్లాడుతూ మొదటిగా ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఇందిరానగర్, అంబేద్కర్ నగర్, శ్రీనగర్ కాలనీ, ఆదర్శనగర్ నల్ల పోచమ్మ ఆలయాల్లో చిలికానగర్ మరల మైసమ్మ ,నల్ల పోచమ్మ ఆలయల్లో అమ్మవారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్న మన్నారు . ఉప్పల్ నియోజకవర్గంలోని నల్ల పోచమ్మ అమ్మవారి దయతో ప్రజలను పీడిస్తున్న బాధలన్నీ తొలగి పోవాలని కోరుకుంటూ ఆ చల్లని తల్లి దీవెనలను ప్రజలందరికీ లభించాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు అంతే కాకుండా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ అమ్మవారి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆ అమ్మవారిని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏదుల్ల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, ఇందనూరు రవీందర్ గౌడ్, మార్క శీను, ముద్దం శ్రీనివాస్ యాదవ్, సకినాల ప్రసాద్,శ్యామ్, బంటి గౌడ్, బాలకృష్ణ గౌడ్, పలు ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు భక్తులు మొదలగువారు పాల్గొన్నారు

# రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాష్ట్రానికే పెద్ద చీడ,పీడ

**సంగారెడ్డి మన ప్రజావాణి ప్రతినిధి ఆగస్ట్ :16:** సంగారెడ్డి పర్యటనలో స్థానిక ఎమ్మెల్యేకు కనీస సమాచారం ఇవ్వకపోవడం అహంకారానికి నిదర్శనం సంగారెడ్డి ప్రజలను అవమానించినట్లే ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంగారెడ్డి పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహరించిన తీరు, చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.ముఖ్యమంత్రి హోదాలో అధికారిక కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సమావేశంలా నిర్వహించారని, స్థానిక ఎమ్మెల్యేగా తనకు కనీస సమాచారం ఇవ్వకుండా కార్యక్రమం నిర్వహించడం అహంకారానికి నిదర్శనమని అన్నారు.తనను అవమానించడం కాదని, తనను ఎన్నుకున్న సంగారెడ్డి ప్రజలను అవమానించినట్లేనని చింత ప్రభాకర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్‌రెడ్డికి సంగారెడ్డిలో అడుగుపెట్టే నైతిక హక్కు లేదని తాను భావిస్తున్నానన్నారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సంగారెడ్డికి కొత్తగా ఒక్క ప్రాజెక్టు లేదా పథకం కూడా తీసుకురాలేదని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మంజూరైన ఎస్‌డీఎఫ్, ఇతర అభివృద్ధి నిధులతో చేపట్టిన పనులను రద్దు చేశారని ఆరోపించారు. సంగారెడ్డి, సదాశివపేటతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగాల్సిన అభివృద్ధి పనులకు ఆటంకాలు కల్పించారని అన్నారు.ఖాళీ చేతులతో వచ్చి.. ఖాళీ మాటలతో వెళ్లారు సీఎం పర్యటనలో సంగారెడ్డి అభివృద్ధికి సంబంధించి స్పష్టమైన హామీలు, నిధుల కేటాయింపులు లేకపోవడం బాధాకరమని చింత ప్రభాకర్ అన్నారు. జాతీయ జెండా సాక్షిగా




రాష్ట్ర సమగ్ర అభివృద్ధి గురించి మాట్లాడాల్సిన ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి రాజకీయ విమర్శలకు దిగజారడం సరికాదన్నారు.సంగారెడ్డిలో విద్యార్థి నాయకులు, యువ నాయకులను ముందస్తు అరెస్టుల పేరుతో అదుపులోకి తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. శ్రావణ్‌రెడ్డితో పాటు పలువురు విద్యార్థి, యువజన నాయకులను పోలీసులు నిర్బంధించి, సీఎం పర్యటన ముగిసే వరకు విడుదల చేయకపోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే రాజకీయ విమర్శలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో చెప్పుకోవడానికి ఒక్క మంచి పని లేదని చింత ప్రభాకర్ విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ముఖ్యమంత్రి రాజకీయ విమర్శలు, వివాదాస్పద వ్యాఖ్యలతో ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ముఖ్యమంత్రి హోదాలో ఉండి చౌకబారు వ్యాఖ్యలు చేయడం మానుకుని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఎలా అమలు చేయాలనే దానిపై దృష్టి సారించాలని సూచించారు.ఎన్నికల్లో ప్రజలు ఓడించిన నాయకులను సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి ఆకాశానికెత్తి పొగడటం ఎందుకని ప్రశ్నించారు. ప్రజలు ఎందుకు ఓడించారో కూడా ఆలోచించుకోవాలని అన్నారు. అధికారం ఉంది కాబట్టి సంగారెడ్డి లో తిరుగుతున్నాడు. లేకుంటే మళ్లీ హైదరాబాద్ కు పరిమితం. ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని హితవు పలికారు.భూముల వ్యవహారాల్లో రైతులకు అన్యాయం జరుగుతోందని, TGIIC పేరుతో భూసేకరణ వందల ఎకరాలు దోచుకున్నారు .రైతుల ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ప్రజలు అన్నీ గమనిస్తున్నారు ప్రభుత్వాలు శాశ్వతం కావని, పదవులు కూడా శాశ్వతం కావని చింత ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వ పథకాలపై ముఖ్యమంత్రి, మంత్రుల ఫొటోలు పెట్టుకోవడం ద్వారా శాశ్వత గుర్తింపు వస్తుందని భావించడం సరికాదన్నారు.ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, విద్యావంతులు, విజ్ఞానవంతులు ప్రభుత్వ పనితీరును పరిశీలిస్తున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు.తెలంగాణ ప్రజలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని తిరిగి కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో ప్రజలే తమ నిర్ణయాన్ని స్పష్టంగా వెల్లడిస్తారని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చౌకబారు విమర్శలకు స్వస్తి చెప్పి, తెలంగాణ అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు

# మెదక్ నుంచి మాందాపూర్ గేటుమీదుగా గజగట్లపల్లి నుండి శంకరంపెట్ వరకు బస్సు నడపండి

- రోడ్డు ఉంది. బస్సు సౌకర్యం లేదు విద్యార్థుల ఆవేదన తల్లిదండ్రుల రోదన
- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు విద్యార్థుల రిక్వెస్ట్
- మా గ్రామాలకు బస్ నడపండి సార్
- మా విద్యార్థుల బాధను అర్థం చేసుకోండి సార్






**మెదక్ జిల్లా బ్యూరో ప్రజావాణి.ఆగస్టు 16** గజగట్లపల్లికి బస్సు సౌకర్యం కల్పించాలి సుమారు 100 మంది విద్యార్థుల ఇబ్బందులు -- విద్య, వైద్య, ఉద్యోగ అవసరాలకు ప్రజా రవాణా అత్యవసరం గజగట్లపల్లి: గ్రామీణ ప్రాంత విద్యార్థుల చదువుకు రవాణా సౌకర్యం లేకపోవడం తీవ్ర ఇబ్బందిగా మారింది. గజగట్లపల్లి గ్రామం నుంచి ప్రతిరోజూ సుమారు 100 మంది విద్యార్థులు మదూర్ హైస్కూల్, మోడల్ స్కూల్, ప్రభుత్వ కళాశాలలకు విద్యాభ్యాసం కోసం వెళ్లాల్సి వస్తోంది. అయితే సరైన బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, ముఖ్యంగా బాలికలు, నిత్యం తీవ్ర ఇబ్బందులు మీదుగా మెదక్ నుండి మాందాపూర్ గ్రామం తండా -- గజగట్లపల్లి - మదూర్ -- సంగాయిపల్లి -- గవ్వలపల్లి - అంబాజీపేట్ - శంకరంపేట్ మార్గంలో బస్సు సర్వీసు నడపాలని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.ప్రస్తుతం విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు చేరుకోవడానికి ప్రైవేట్ వాహనాలు, ఆటోలు లేదా ఇతర మార్గాలపై ఆధారపడాల్సి వస్తోంది. దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడటంతో పాటు, సమయానికి విద్యాసంస్థలకు చేరుకోవడంలో కూడా సమస్యలు ఎదురవుతున్నాయి.“చదువుకునే హక్కు ప్రతి విద్యార్థికీ ఉంది. కానీ పాఠశాలకు వెళ్లేందుకు రవాణా సౌకర్యం లేకపోతే ఆ హక్కు ఎలా సాకారం అవుతుంది?” అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.ప్రతిరోజూ విద్య కోసం ప్రయాణించే దాదాపు 100 మంది విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, సంబంధిత అధికారులు ఈ మార్గంలో ఉదయం విద్యార్థులకు అనుకూలమైన సమయంలో ఒక బస్సు, సాయంత్రం తిరుగు ప్రయాణానికి మరో సర్వీసు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఈ బస్సు సర్వీసు ప్రారంభమైతే గజగట్లపల్లితో పాటు మార్గమధ్యంలోని మాందాపూర్ తండా, సంగాయిపల్లి, గవ్వలపల్లి, అంబాజీపేట్ తదితర గ్రామాల ప్రజలకు కూడా ఎంతో ప్రయోజనం కలుగుతుంది. విద్యార్థుల చదువుతో పాటు ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు, రైతులు కూడా మండల కేంద్రాలు, మార్కెట్లు, ఆసుపత్రులకు వెళ్లేందుకు ప్రజా రవాణా అందుబాటులోకి వస్తుంది.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని గజగట్లపల్లి మీదుగా శంకరంపేట్ వరకు బస్సు సర్వీసును వెంటనే ప్రారంభించాలని గ్రామస్తులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఆర్టీసీ అధికారులు మరియు ప్రజాప్రతినిధులను. కోరుతున్నారు.“బస్సు సౌకర్యం కల్పించండి -- మా పిల్లల చదువుకు బాట వేయండి” అంటూ గజగట్లపల్లి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మెదక్ సీమ ముద్దుబిడ్డ

- మాజీ మంత్రి హరీష్ రావు ఆశీస్సులు తీసుకున్న
- యువ న్యాయవాది జీవన్ రావు





**మెదక్ జిల్లా బ్యూరో ప్రజావాణి ఆగస్టు 16**

ప్రజల పక్షాన గళం...

ఉద్యమకారుడిగా ప్రత్యేక గుర్తింపు

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న యువ.

నాయకత్వానికి జన్మదిన శుభాకాంక్షలు:

మెదక్ గడ్డపై ప్రజా సమస్యలపై స్పందిస్తూ, యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న యువ న్యాయవాది జీవన్ రావు తనదైన శైలిలో ప్రజా జీవితంలో ముందుకు సాగుతున్నారు. న్యాయవాదిగా తన వృత్తిని కొనసాగిస్తూనే ప్రజల సమస్యలపై అవగాహన కల్పిస్తూ, అవసరమైన సందర్భాల్లో ఉద్యమాల ద్వారా తన స్వరాన్ని వినిపిస్తున్నారు. మెదక్ సీమతో ఆయనకు ఉన్న అనుబంధం ఆయన ప్రజా ప్రస్థానంలో ప్రత్యేకంగా నిలుస్తోంది.

న్యాయవాది నుంచి ప్రజా ఉద్యమకారుడిగా...

చట్టంపై తనకున్న అవగాహనను ప్రజా సమస్యల పరిష్కారానికి ఉపయోగించాలనే లక్ష్యంతో జీవన్ రావు ముందుకు సాగుతున్నారు.సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడం,వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, న్యాయం కోసం ప్రజల తరఫున గళం వినిపించడం ఆయన సామాజిక ప్రస్థానంలో ప్రధాన అంశాలుగా కనిపిస్తున్నాయి.యువతకు స్ఫూర్తిగా...యువత సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని, ప్రజా సమస్యలపై జీవన్ రావు . విద్య, ఉపాధి, మౌలిక వసతులు, ప్రజా హక్కులు వంటి అంశాలపై యువత చైతన్యవంతం

మెదక్ గడ్డతో మమేకమైన ప్రయాణం

మెదక్ ప్రాంత ప్రజల కష్టాలు, స్థానిక సమస్యలు తనకు ఎంతో దగ్గరగా ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేయడం ద్వారా లి“మెదక్ సీమ ముద్దుబిడ్డ”లిగా ప్రత్యేక గుర్తింపు

ప్రజల కోసం మరో అడుగు...

న్యాయవాద వృత్తిని కేవలం వృత్తిగానే కాకుండా ప్రజలకు ఉపయోగపడే వేదికగా మలుచుకుంటూ, సామాజిక ఉద్యమాల్లో . ప్రజల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, యువతను చైతన్యపరిచే దిశగా పనిచేయడం ఆయన భవిష్యత్ ప్రయాణంలో కీలకంగా మారనుంది.

జన్మదిన శుభాకాంక్షలు జీవన్ రావు కు !

ప్రజల గొంతుకగా నిలవాలనే సంకల్పం...

న్యాయం కోసం పోరాడాలనే లక్ష్యం...

మెదక్ సీమ అభివృద్ధి కోసం ముందడుగు...

ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, న్యాయం కోసం తన వంతు కృషి చేస్తున్న యువ న్యాయవాది, ఉద్యమకారుడు, మెదక్ సీమ ముద్దుబిడ్డ జీవన్ రావుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.ఆయనకు ఆయురారోగ్యాలు, ఆనందం, విజయాలు కలగాలని, ప్రజా సేవలో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ...జీవన్ రావు -- యువ న్యాయవాది । మెదక్ సీమ ముద్దుబిడ్డ । ఉద్యమకారుడు

జన్మదిన శుభాకాంక్షలతో... ప్రత్యేక కథనం

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్ గడ్డమీద కృష్ణ గౌడ్.మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా నరేందర్ మాజీ సర్పంచ్ రంగారావు ఉన్నారు

# బాలవికాస ఆధ్వర్యంలో రామన్నపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

- మూడో వార్డు కౌన్సిలర్ కొలకాని రాజకుమారిరాజు
- బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన కోఆర్డినేటర్లు సుమలత స్వాతి ఆసియా







**జమ్మికుంట ఆగస్టు 16 (ప్రజావాణి)**జమ్మికుంటమున్సిపల్.పరిధిలోని రామన్న పల్లిలో వైద్య చికిత్స కోసం ఆస్పత్రులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని జమ్మికుంట మండలం మూడో వార్డు కౌన్సిలర్ కొలకాని రాజకుమారిరాజుఅన్నారుబాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రామన్నపల్లి గ్రామంలోని భూలక్ష్మి గద్దె ఆవరణలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు హనుమకొండ శ్రీ లక్ష్మీనరసింహ లుమినస్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారుఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గైనకాలజిస్టులు డాక్టర్ శ్రీనిజ డాక్టర్ సంకీర్తన మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు ప్రస్తుత సీజన్లో వచ్చే వివిధ రకాల వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని కోరారు పేద సామాన్య ప్రజలకు ఉపయోగపడే విధంగా బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో భవిష్యత్తులో కూడా మరిన్ని ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలని కౌన్సిలర్ కొలకాని రాజకుమారి రాజు కోరారుఈ కార్యక్రమంలో బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన కోఆర్డినేటర్లు సుమలత స్వాతి ఆసియా హాస్పిటల్స్ పీఆర్వోలు సంపత్ రెడ్డి బిక్షపతి రాజేష్ సిబ్బంది భారతి కృష్ణవేణి గ్రామస్తులు బోనగిరి ప్రణీత్ పర్వత సుమన్ తురాయి తిరుపతి తదితరులతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుద్యోగ ధర్నాను జయప్రదం చేయండి

- ఈనెల 20న కలెక్టరేట్ ఎదుట ధర్నా
- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి



**జమ్మికుంట ఆగస్టు 16 (ప్రజావాణి)**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆగస్టు 20న నిర్వహించ తలపెట్టిన నిరుద్యోగ ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారుఆదివారం రోజున స్థానిక పార్టీ కార్యాలయంలో వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, వెంటనే ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన యూత్ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు20 వేల కానిస్టేబుల్ పోస్టులు ఖాళీ ఉంటే కేవలం 5 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ వేయడంశోచనీయమన్నారు ఉద్యోగఅవకాశం వచ్చేవరకు నిరుద్యోగ భృతి నెలకు 4వేలు ప్రకటించి అమలు చేయాలన్నారుకేంద్ర ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఆచరణలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారుప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సెక్టార్కు కారు చౌకగా విక్రయిస్తూ ఉద్యోగ అవకాశాలు లేకుండా యువతను నిర్వీర్యం చేస్తున్నార న్నారు యువత దేశానికి చోదక శక్తిగా ఉండే విధంగా పరిశ్రమలు నెలకొల్పి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారుప్రతి ఏటా నిరుద్యోగం పెరిగి యువకుల్లో అసంతృప్తి పెరుగుతుంది అనడాని కి ఇటీవల జరిగిన ఢిల్లీ ఉద్యమమే ఉదాహరణ అన్నారునిరుద్యోగ సమస్య పరిష్కరించకుంటే అలాంటి ఉద్యమాలు దేశంలో మరిన్ని వస్తాయన్నారుదేశంలో మతోన్మాద రాజకీయాల కు కాలం చెల్లిందన్నారుకుల మతాల మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుకునే రోజులు పోయాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు నడ్డి విరిచే విధంగా కాంప్లెక్స్ చెరువుల ధరలు విపరీతంగా పెంచాలని తద్వారా పెట్టబడును పెరిగి రైతాంగం దివాలా తీసే పరిస్థితి దాపురించిందన్నారుశాస్త్రీయ పద్ధతిలో అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధరలు నిర్ణయించి అమలుచేయాలన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూన్ లో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి మాటలకే పరిమితమైందన్నారు రాజీవ్ యువ వికాసం అటకెక్కించారా అని ప్రశ్నించారుస్థానిక సమస్యలపై ఆందోళన పోరాటాలు ఉధృతం చేయాలన్నారువిద్యా ,వైద్య రంగాలు ప్రభుత్వ ఆధీనంలోనే నడవాలన్నారువిద్య ,వైద్యం ఉచితంగా ప్రజలందరికీ అందించాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వాలపై ఉందన్నారుకష్టపడ్డ సొమ్ములన్నీ ప్రైవేటు విద్యకు వైద్యానికి ఖర్చు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారుప్రైవేటు విద్యా, వైద్య సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం చేయాలన్నారు ప్రభుత్వ విద్యా వైద్య రంగాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు ఆగస్టు 20 వరకు క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహిస్తామని ఆగస్టు 21 నుండి 25 వరకు రౌండ్ టేబుల్ సమావేశాలు సదస్సులు నిర్వహిస్తామ న్నారుఆగస్టు 31న మండల కార్యాలయాల ముందు ప్రజా సమస్యలపై ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు సెప్టెంబర్ 10 నుండి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్స వాలు నిర్వహిస్తామన్నారు తెలంగాణలో జరిగిన సాయుధ పోరాటాన్ని కొన్ని పార్టీలు మొత్తం రంగు పులుముతూ వక్రీకరిస్తు న్నాయనిప్రజలకు ఆనాడు జరిగిన ఆయుధ పోరాట వాస్తవాలను వివరిస్తామన్నారుఈ సందర్భంగా మోటార్ సైకిల్ యాత్రలు సదస్సులుసెమినార్లు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామ న్నారుమూడు నెలలుగా పెండింగ్లో ఉన్న ఉపాధి హామీ పథకంలోని సిబ్బందికి వేతనాలు వెంటనే విడుదల చేయాల ని డిమాండ్ చేశారు నియోజవర్గంలో ఉన్న ప్రజా సమస్యలపై పాలక పార్టీలు దృష్టిపెట్టిపరిష్కరించాలన్నారుఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కొప్పుల శంకర్ మండల నాయకులు కొంకట చంద్రయ్య బైస చేరాలు మహేష్ రవి,తదితరులు పాల్గొన్నారు

# మెదక్ ముద్దుబిడ్డకు మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డికి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారి ఆశీస్సులు







**మెదక్ జిల్లా బ్యూరో ప్రజావాణి ఆగస్టు 16:**మెదక్ ముద్దుబిడ్డ.. బలహీన వర్గాల ఆశాజ్యోతి.. పేదల పెన్నిధి శేరి సుభాష్ రెడ్డి కేసీఆర్ రాజకీయ కార్యదర్శిగా.. తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్గా.. మాజీ ఎమ్మెల్సీగా.. ప్రజాసేవలో ప్రత్యేక ముద్ర మెదక్: మెదక్ గడ్డపై పుట్టి, తెలంగాణ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న శేరి సుభాష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) గారిని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.బలహీన వర్గాల ఆశాజ్యోతి.. పేదల పెన్నిధి.. మెదక్ ముద్దుబిడ్డ.. ప్రజల పక్షాన నిలిచే నాయకుడుగా శేరి సుభాష్ రెడ్డి రాజకీయ, ప్రజా జీవితంలో ప్రత్యేక గుర్తింపు పొందారు.కేసీఆర్కు విశ్వసనీయ రాజకీయ కార్యదర్శిగా..తెలంగాణ ఉద్యమం, పార్టీ నిర్మాణ దశల నుంచి కేసీఆర్తో సన్నిహితంగా పనిచేసిన శేరి సుభాష్ రెడ్డి, ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ కార్యదర్శిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు.ప్రజలు,పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమన్వయం చేస్తూ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్గా..

రాజకీయ కార్యదర్శిగా సేవలందించిన అనంతరం తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టీఎస్ఎండీసీ) చైర్మన్గా కూడా శేరి సుభాష్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ ఖనిజ రంగానికి సంబంధించిన కార్యక్రమాల్లో సంస్థకు నాయకత్వం వహించారు. అంతర్జాతీయ మైనింగ్ ప్రదర్శనలు, సమావేశాల్లో తెలంగాణ తరఫున పాల్గొన్నట్లు అప్పటి నివేదికలు పేర్కొన్నాయి.

మాజీ ఎమ్మెల్సీగా ప్రజల గొంతుకగా..2019లో ఎమ్మెల్యేల కోటా నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన శేరి సుభాష్ రెడ్డి, మెదక్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తూ శాసనమండలిలో ప్రజా సమస్యలను వినిపించారు. రైతులు, పేదలు, బలహీన వర్గాల సమస్యలపై స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు పొందారు.పదవులు ఎన్నో.. ప్రజాసేవే లక్ష్యం మండల పార్టీ అధ్యక్షుడిగా..జిల్లా ఉపాధ్యక్షుడిగా.. కేసీఆర్ రాజకీయ కార్యదర్శిగా.. తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్గా.. ఎమ్మెల్సీగా శేరి సుభాష్ రెడ్డి వివిధ బాధ్యతలు నిర్వర్తించారు. ప్రతి పదవిలోనూ ప్రజలతో మమేకమై పనిచేయడమే తన రాజకీయ ప్రస్థానానికి ప్రత్యేకతగా నిలిచింది.పేదల సమస్యలకు అండగా.. బలహీన వర్గాల సంక్షేమానికి తోడుగా.. మెదక్ ప్రాంత అభివృద్ధికి కృషి చేసే నాయకుడిగా శేరి సుభాష్ రెడ్డి తనదైన ముద్ర వేశారు. జన్మదిన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ను కలిసి ఆశీస్సులు తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా శేరి సుభాష్ రెడ్డి రాజకీయ ప్రస్థానం, ఆయన అనుభవించిన పదవులు, ప్రజలకు అందించిన సేవలను నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గుర్తుచేసుకుంటూ ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు."మెదక్ ముద్దుబిడ్డగా.. బలహీన వర్గాల ఆశాజ్యోతిగా.. పేదల పెన్నిధిగా.. ప్రజల పక్షాన నిలిచే నాయకుడిగా శేరి సుభాష్ రెడ్డి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి" అని అభిమానులు ఆకాంక్షించారు.

# చిన్ననాగారంలో"ఊరముత్యాలమ్మ"కు ఘనంగా బోనాలు





**ప్రజావాణి,ఇనుగుర్తి:**మండలంలోని చిన్ననాగరంలో శ్రావణమాసం,ఆశ్లేషకార్తె లో ఊర ముత్యాలమ్మ తల్లికి అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవోపేతంగా బోనాలు పండుగ ఆదివారం ఘనంగా నిర్వహించారు.కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారి బోనాల పండుగకు గ్రామస్తులు బంధువులను,ఆడబిడ్డలను, మిత్రులు శ్రేయోభిలాషులను ఆహ్వానించడంతో చిన్ననాగారం సందడిగా మారింది. గ్రామపంచాయతీ పండుగకు డిజె డప్పు చప్పులను ఏర్పాటు చేసింది.శ మహిళలు బోనాలను ఎత్తుకొని చెరువు గట్టున ఉన్న ఊర ముత్యాలమ్మ ఆలయానికి తరలి వెళ్లారు. శ్రీ ముత్యాలమ్మ తల్లియే నమః అంటూ దేవాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం అమ్మవార్లకు చీర శారలతోపాటు బోన నైవేద్యం సమర్పించారు. పాడిపంటలతో అష్ట,ఐశ్వర్య, ఆయురారోగ్యాలతో ప్రజలు చల్లగా ఉండాలని ముత్యాలమ్మ ను వేడుకున్నారు.అంతకుమునుపు భక్తులైన గ్రామస్తులు పొట్టేళ్లు,కోళ్ల తో మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చెడుపాక సుజాత యాకయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బైరు అశోక్ గౌడ్, వార్డు మెంబర్లు బైరు వెంకటేశ్వర్లు,నిడిగంటి చంద్రమౌళి, మునిగంటి సరిత రాజు,గుండాల మంగమ్మ ధర్మయ్య, చెడుపాక అలివేలు వెంకన్న, గుర్రం సత్యం,గుండ్ల నరసయ్య, గుండ్ల సుధాకర్,బింగి శరత్,బోసెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

# 11వ వార్డులో డ్రైనేజీ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

- వర్షపు నీరు, మురుగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం: పుల్కం రాజు



**ప్రజావాణి వేములవాడ టౌన్ 17 ఆగస్ట్ 2026**వేములవాడ పట్టణంలోని 11వ వార్డులో చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పరిశీలించారు. స్థానిక కౌన్సిలర్ వెంగల అనిత శ్రీకాంత్తో కలిసి పనుల పురోగతిని ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, డ్రైనేజీ నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్కు సూచించారు. డ్రైనేజీ నిర్మాణం పూర్తయిన తర్వాత స్థానికంగా వర్షపు నీరు నిల్వ ఉండటం, మురుగునీటి సమస్యలు వంటి ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు.పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ను ఆదేశించారు. స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి మున్సిపాలిటీ కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.

# ముత్యాలమ్మను దర్శించుకున్న ఎస్సై నరేష్..



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా మండలం చిన్న నాగారంలో ఆదివారం నిర్వహిస్తున్న భవనాల పండుగ పురస్కరించుకొని స్థానిక ఎస్సై పి.నరేష్ లోకపావని శ్రీ ముత్యాలమ్మ తల్లిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల ప్రజల ప్రశాంతంగా ఉంటూ సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో అభివృద్ధి చెందాలని వేడుకున్నట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో బోనాల పండుగ నిర్వహించుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఎస్సై వెంట స్థానిక సర్పంచి చెడుపాక సుజాత యాకయ్య,ఉపసర్పంచి తుమ్మనపల్లి సతీష్, వార్డు సభ్యులు మునిగంటి సరిత రాజు, కాంగ్రెస్ నాయకులు కొయ్యడి యాకాంతం గౌడ్, ఆర్టీసీ కండక్టర్ పోలోజు సుధాకర్ చారి తదితరులు ఉన్నారు.

# బీరప్ప గడ్డ డివిజన్ లో ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 16 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** బీరప్పగడ్డ డివిజన్లో బోనాల సందడి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలతో ఆత్మీయ కలయిక బీరప్పగడ్డ డివిజన్లో బోనాల పండుగ సందర్భంగా వివిధ కాలనీల్లో నిర్వహించిన వేడుకల్లో బీజేపీ యువ నాయకులు రాచకొండ శివ కుమార్ పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా శ్రీనగర్ కాలనీలోని వరాల మైసమ్మ అమ్మవారి దేవాలయం, సెవెన్ హిల్స్ కాలనీలోని నల్ల పోచమ్మ దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీలు, కాలనీ పెద్దలు మరియు స్థానిక ప్రజలతో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు.బోనాల పండుగ మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబం. అమ్మవారిని దర్శించుకోవడంతో పాటు ప్రజల మధ్యకు వెళ్లి వారి ఆత్మీయతను స్వీకరించడం, వారి సమస్యలను తెలుసుకోవడం ప్రజా జీవితంలో ఎంతో విలువైన అనుభవం.బీరప్పగడ్డలోని ప్రతి కాలనీకి అవసరమైన అభివృద్ధి, మౌలిక వసతులు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలతో కలిసి, ప్రజల మధ్యనే ఉంటూ నిరంతరం కృషి చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నాం. అమ్మవారి ఆశీస్సులు బీరప్పగడ్డ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని కోరుకుంటూన్నాను

# మొదలైన శ్రావణమాసం బోనాలు





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ముత్యాలమ్మ గుడి సెంటర్ నందు అంగరంగ వైభవంగా ఎంతో భక్తిశ్రద్ధలతో శ్రావణమాసం మొదటి ఆదివారం బోనాలు పండుగ ప్రారంభమైంది . ఎన్నో సంవత్సరాల నుంచి శ్రావణమాసం మొట్ట మొదటి బోనాలను రజకులే సమర్పిస్తారని ఈ ఆచారంగా తరతరాల నుండి ఆనవాయితీగా వస్తుందని రజక కులస్తుడు బాతరాజు కనకయ్య పేర్కొన్నారు . ఆడవాళ్లు ఉదయాన్నే లేచి తలంటు స్థానాలు చేసి సాంప్రదాయంగా మట్టి కుండలో అమ్మవారికి నైవేద్యం వండుకుని బోనాలు ఎత్తుకొని గుడి దగ్గరికి వచ్చి అమ్మవారికి సమర్పిస్తారని అన్నారు . ఈ కార్యక్రమంలో బాతరాజు భవాని , ప్రసాద్ , పిల్లుట్ల కృష్ణ , మామిడాల తిరుమలరావు , నాగరాజు , వెలిశాల శ్రీను , పెల్లిట్ల శ్రీను కొండలు , బాతరాజు సరిత భోగి శాంతి , పుష్ప , అశ్విని , గంగమ్మ , స్పందన తదితరులు పాల్గొన్నారు.

# వివాహాది శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి -BLR



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 16**ఈరోజు మిర్యాలగూడ నియోజకవర్గం వ్యాప్తంగా పలు గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో నిర్వహించిన పలు వివాహాది శుభకార్యాలలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి – BLR పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించిన , వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ప్రేమాభిమానాలతో, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు. శుభకార్యాలకు హాజరైన పెద్దలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు... ప్రజల సుఖదుఃఖాల్లో ఎల్లప్పుడూ భాగస్వామిగా ఉంటానని, ప్రజల ఆప్యాయత తనకు మరింత బాధ్యతను పెంచుతుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు...

## ఉప్పల్ గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న

● బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి.





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 16 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి బోనాల సందర్భంగా ఉప్పల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి కుటుంబ సమేతంగా అమ్మవారికి బోనం సమర్పించి, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనార్థం వచ్చే ఉప్పల్ ప్రజలకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న కమిటీ సభ్యులకు,గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా ఉప్పల్ పట్టణ ప్రజలందరికీ బోనాల శుభాకాంక్షలు తెలియజేస్తూ, మన ఉప్పల్ గ్రామ దేవత నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆశించారు.

## ప్రమాద మృతుడి కుటుంబానికి వంగ రాజేశ్వర్ రెడ్డి రూ.5 వేల ఆర్థిక సాయం



**నంగునూరు, ఆగస్టు 16 (ప్రజావాణి):** నంగునూరు మండలం రాజగోపాలపేట గ్రామానికి చెందిన గౌరబోయిన సంతోష్ ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందడం పట్ల వంగ రాజేశ్వర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ట్రాక్టర్ బోల్తా పడిన ప్రమాదంలో సంతోష్ మృతి చెందడం కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులను విషాదంలోకి నెట్టిందన్నారు.విషయం తెలుసుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి సంతోష్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, సంతోష్ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కుటుంబానికి అవసరమైన సమయంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. సంతోష్ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి, వారి కష్టాల్లో తోడుగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల క్రీడా పోటీల్లో భిక్కనూర్ వాసి సత్తా



**భిక్కనూర్, ఆగస్ట్ 16 ( ప్రజావాణి ):** తూప్రాన్ లో నిర్వహించిన విద్యుత్ ఉద్యోగుల క్రీడా పోటీల్లో భిక్కనూర్‌కు చెందిన ఉప్పరి లింబాద్రి ప్రతిభ చాటాడు. స్వతహాగా క్రికెట్ క్రీడాకారుడైన లింబాద్రి ప్రస్తుతం మనోహరాబాద్‌లో విద్యుత్ శాఖలో ఉద్యోగం చేస్తూ క్రీడలపై ఆసక్తిని కొనసాగిస్తున్నాడు.విద్యుత్ ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో క్రికెట్‌తో పాటు బ్యాడ్మింటన్‌లోనూ లింబాద్రి అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించాడు. రెండు క్రీడల్లోనూ విజయం సాధించడం పట్ల భిక్కనూర్ వాసులు హర్షం వ్యక్తం చేశారు.లింబాద్రి సాధించిన విజయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ ప్రతినిధి శ్రీరామ్ వెంకటేష్ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ వెంకటేష్ మాట్లాడుతూ భిక్కనూర్ మండల కేంద్రంలో ఎంతో నైపుణ్యం కలిగిన క్రీడాకారులు ఉన్నప్పటికీ వారికి సరైన వేదిక, ప్రోత్సాహం అవసరమన్నారు. మండల కేంద్రంలో ప్రత్యేకంగా స్పోర్ట్స్ కమిటీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.స్పోర్ట్స్ కమిటీ ఏర్పాటు ద్వారా స్థానిక క్రీడాకారులకు శిక్షణ, ప్రోత్సాహం, పోటీలకు అవసరమైన సహకారం అందించి మరింత మంది ప్రతిభావంతులను వెలుగులోకి తీసుకురావచ్చని అన్నారు. భిక్కనూర్‌లో స్పోర్ట్స్ కమిటీ ఏర్పాటు కోసం తనవంతు కృషి చేస్తానని శ్రీరామ్ వెంకటేష్ తెలిపారు.ఈ సందర్భంగా పలువురు లింబాద్రిని అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## శ్రావణమాసం సందర్భంగా సామూహిక అభిషేకాలు



**భిక్కనూర్, ఆగస్ట్ 16 ( ప్రజావాణి ):** శ్రావణమాసాన్ని పురస్కరించుకుని భి క్కనూర్‌లోని శ్రీ సిద్ధ రామేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో సామూహిక అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రావణమాసం సందర్భంగా ఆలయానికి ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, శివనామస్మరణతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. భక్తులు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.సామూహిక అభిషేకాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. శ్రావణమాసంలో ప్రతి శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగనున్నట్లు ఆలయ వర్గాలు తెలిపారు.

## అన్నదాతకు ఘన సన్మానం



**భిక్కనూర్, ఆగస్ట్ 16 ( ప్రజావాణి ):** తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న భి క్కనూర్ పార్వతి సిద్ధ రామేశ్వర స్వామి స్వయంభూ లింగ మహాక్షేత్రంలో శ్రావణమాసం సందర్భంగా ప్రతిరోజూ నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం హైదరాబాద్‌కు చెందిన శ్రీనివాస్ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు శ్రీనివాస్ దంపతులు రూ.15 వేల మొత్తాన్ని దేవస్థానానికి చెల్లించి రసీదు పొందారు. భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేసి తమ వంతు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించిన శ్రీనివాస్ దంపతులను ఆలయ పక్షాన అనువంశిక అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు. అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షులు తాటిపాముల లింబాద్రి, కమిటీ సభ్యులు ప్రభాకర్ గుప్త, జూనియర్ అసిస్టెంట్ శ్యామ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కోరపల్లిలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ ముందస్తు జయంతి వేడుకలు

● సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు

● సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండిరంజిత్.కుమార్ ఆధ్వర్యంలో





**జమ్మికుంట ఆగస్టు 16 (ప్రజావాణి)** జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలోని అంబేద్కర్ కూడలి వద్ద బహుజన వీరుడు బడుగు బలహీన వర్గాల ఆత్మ ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్376వ ముందస్తు జయంతి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారుసర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగండిరంజిత్. కుమార్‌ఆధ్వర్యంలో ఈవేడుకలుఉత్సాహభరితవాతావరణంలోజరిగాయికార్యక్రమము ఖ్యవివరాలునివాళులుముందుగా అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పాపన్న గౌడ్ అమరవీరుల స్ఫూర్తిని స్మరించుకుంటూ జోహార్లు అర్పించారు వేడుకలు జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని సంఘం నాయకులు యువకులు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు పంపిణీఅనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి, అలాగే స్థానిక ప్రజలకు స్వీట్లు పండ్లను ఉచితంగా పంపిణీ చేశారునాయకుల సందేశంఈ సందర్భంగా గండి రంజిత్ కుమార్ మాట్లాడుతూ నిరంకుశ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించి సబ్బండ వర్గాలకు రాజ్యాధికారం సాధించిపెట్టిన మొట్టమొదటి బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న గౌడ్. ఆయన పోరాట స్ఫూర్తి, పౌరుషం ధైర్యసాహసాలు నేటి యువతకు మరియు భావితరాలకు ఎంతో ఆదర్శం ఆయన ఆశయ సాధన కోసం బడుగు బలహీన వర్గాలు విద్యా ఉద్యోగరాజకీయ రంగాల్లో ఐక్యంగా ముందుకు సాగాలిఅని పిలుపునిచ్చారు అదేవిధంగా జనగామ జిల్లాను సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు ఐదు సంవత్సరాలు గడుస్తున్న ప్రమాదవశాత్తు తాడిచెట్టి పైనుండి మరణించిన కుటుంబాలకు ఐదు లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించక పోవడం బాధాకరమని వారు అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చనిపోయిన గీత కార్మికుల కుటుంబాలకు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని వెల్లడించారుఈ కార్యక్రమంలో స్థానిక గౌడ సంఘం నాయకులుగ్రామస్తులు యువకులు సర్వాయి పాపన్న అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర పల్లి గ్రామ ఉపసర్పంచ్ రేవెల్లి వెంకటేశ్వర్లు కోరపల్లి మాజీ ఎంపిటిసి సభ్యులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ వార్డ్ మెంబర్లు బండారి ప్రశాంత్ గోదారి కొమరయ్య మాట్ల సురేష్ మైనార్టీ యువ నాయకులు సజాద్ మహమ్మద్ పొడాల లక్ష్మయ్య పింగిలి శ్రీనివాస్ పెంగిలి రమేష్ గండి యాదగిరి మొగిలిపాక లక్ష్మణ్ గౌడ్ ఉయ్యాల రాకేష్ గడ్డం శ్రీనివాస్ ఉయ్యాల సారయ్య రాహుల్ గండి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధల ‘బోనం’.. కేసముద్రం పులకితం!





**కేసముద్రం, ఆగస్టు 16, ప్రజావాణి.** తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు సజీవ సాక్ష్యంగా నిలిచే బోనాల ఉత్సవాలు కేసముద్రం మండలంలో అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో జరిగాయి. లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ, సకల జనులు సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకుంటూ భక్తులు గ్రామదేవతలను భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. అధిక శ్రావణ మాస ఆశ్లేష కార్తె పుణ్య ఘడియల్లో ఆదివారం నాడు మండల పరిధిలోని ఆయా గ్రామాలు భక్తిభావంతో పులకించిపోయాయి. కేసముద్రం స్టేషన్ మున్సిపాలిటీ పరిధి, కేసముద్రం స్టేషన్, ధన్నసరి, అమీనాపురం, నారాయణపురం తదితర గ్రామ పంచాయతీల పరిధిలోని ముత్యాలమ్మ దేవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఉదయం నుంచే ఆడపడుచులు సాంప్రదాయ దుస్తులలో నూతన కుండలను పసుపు, కుంకుమలు, వేప ఆకులతో అలంకరించి.. భక్తిశ్రద్ధలతో బోనాలను తలపైకెత్తుకుని ఆలయాలకు తరలివచ్చారు. మంగళవాయిద్యాలు, పోతురాజుల విన్యాసాల నడుమ అమ్మవారికి బోనం నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.బోనాల పండుగ వెనుక ఉన్న ఆధ్యాత్మిక పరమార్థాన్ని పెద్దలు ఈ సందర్భంగా కొనియాడారు. మానవ శరీరమే బోనపు కుండకు ప్రతీక అని, అందులోని అన్నం జీవశక్తికి సంకేతమని వివరించారు. బోనం కుండపై వెలిగే దీపం ఆత్మజ్యోతిని పరంజ్యోతితో మమేకం చేయాలనే ఉత్కృష్ట భావనకు నిదర్శనమని, ఇదే బోనాల సంబరాల అంతర్యమని భక్తులు శ్లాఘించారు.ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్‌పర్సన్ అల్లం రమా – నాగేశ్వరరావు ఫిలిం, కేసముద్రం స్టేషన్ ముత్యాలమ్మ దేవాలయం కమిటీ బాధ్యులు జాటోత్ హరీష్, కౌన్సిలర్ జాటోత్ సుజాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరితో పాటు ఆయా గ్రామాల విశ్వబ్రాహ్మణ కులస్తులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు మరియు యువత పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. గ్రామాలన్నీ ఈ వేడుకలతో పండగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

# సర్దార్ గౌతు లచ్చన్న సేవలు, త్యాగాలు చిరస్మరణీయము

● స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన సర్దార్ గౌతు లచ్చన్న









**పలాస ప్రజావాణి ప్రతినిధి** సర్దార్ గౌతు లచ్చన 117వ జయంతి వేడుకలు శ్రీకాకుళం పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.జయంతి వేడుకల్లో భాగంగా ముందుగా శ్రీకాకుళం పట్టణంలోని డే అండ్ నైట్ జంక్షన్ వద్ద ఉన్న సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు గౌతు శ్యామసుందర్ శివాజీ హాజరయ్యారు. అలాగే శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ , నర్సంపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి , జిల్లా కలెక్టర్ సప్నికల్ దినకర్ , డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవో, బీసీ వెల్ఫేర్ అధికారి, కైవాడీ రాజు గారు(జిల్లా అధ్యక్షులు) జిల్లా గ్రంథాలయ చైర్మన్ పీరికట్ల విటల్ గారు,శ్రీ దండాసి జ్యోతి భాస్కర్ గారు(ప్రధాన కార్యదర్శి) గూరు జగదీష్ గారు( రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) బంటుపల్లి కోటేశ్వరరావు, పాండురంకి శంకర్ గారు ( పట్టణ పార్టీ అధ్యక్షులు) , పి.ఎం.జె. బాబు తదితర నాయకులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న సమాజంలోని బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం, ఆయన చేసిన త్యాగాలు, ప్రజాసేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన జీవితాంతం చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం, సామాజిక సమానత్వం కోసం లచ్చన్న గారు చూపిన మార్గంలో నేటి తరం ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు.సర్దార్ గౌతు లచ్చన్న గారి 117వ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ఆయన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ఘనంగా జరిగింది.

# “ఫెలిసిటేషన్ సెర్మని”కార్యక్రమం “

● ఆలిండియా వీరశైవ లింగాయత్ మహాసభ”

● లింగాయత్ మహాసభకు హాజరైన లింగాయత్ లింగ బలిజ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ తుల్జాపూర్ స్వప్న



**అనంత పురం బ్యూరో ఆగస్టు 16 ప్రజా వాణి** ఆల్ ఇండియా వీరశైవ లింగాయత్ మహాసభ, ఫెలిసిటేషన్ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న మహారాష్ట్ర అధ్యక్షులు, మాజీ మేయర్, మాజీ ఎమ్మెల్యే విశ్వనాథ్ బాబురావు చకోటి కి, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఆలిండియా వీరశైవ లింగాయత్ అధ్యక్షులు, మంత్రి ఈశ్వర్ కంద్రే కి అతిథిగా విచ్చేసిన తుల్జాపూర్ స్వప్న, చైర్ పర్సన్,ఆంధ్రప్రదేశ్ వీరశైవ లింగాయత్/లింగ బలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమం మొక్క ముఖ్య ఉద్దేశం మన వీరశైవ లింగాయతుల ముద్దుబిడ్డ, మెంబర్ ఆఫ్ పార్లమెంట్, ప్రభాకర్ జి కోర్ కి “పద్మశ్రీ అవార్డును” గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి అందజేశారు అందువలన మన వీరశైవ లింగాయతులు “వీరశైవ రత్న అవార్డును” ఈ కార్యక్రమం నందు అందజేశారు. అరవింద్ జి సాహెబ్ కూడా బసవ రత్న”అవార్డును అందజేశారు, అమిత్ జి కళ్యాణి శ్రీ గహిని నాథ్ మహారాజ్ ఔసేఖర్ ని కూడా సత్కరించారు. మన మహానుభావుడు జగ జ్యోతి శ్రీశ్రీశ్రీ బసవన్న మనకు కేవలం ఒక ఆధ్యాత్మిక మార్గాన్ని మాత్రమే చూపించలేదు. మానవత్వం, కాయకం, దాసోహం, మానవత్వం, స్త్రీ–పురుష సమానత్వం వంటి గొప్ప విలువలను సమాజానికి అందించారు.ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు ఆల్ ఇండియా వీరశైవ లింగాయత్ సమాజం చైర్మన్లు కమిటీ మెంబర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# అంబేద్కర్ అభయహస్తం హామీలను అమలు చేయాలి..

- ఈ నెల 25న చలో కోదాడ బహిరంగ సభను విజయవంతం చేయాలి..
- హామీలు నెరవేర్చే వరకు పోరాటం..
- ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు పిలుపు..



**కోదాడ, ఆగస్టు 16/ ప్రజావాణి** ప్రభుత్వం ఎన్నికల్లో దళితులకు ప్రకటించిన అంబేద్కర్ అభయహస్తం హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న కోదాడ వర్తక సంఘం ప్రాంగణంలో చలో కోదాడ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ తెలిపారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్ మాదిగ ల ఆదేశాల మేరకు కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడి సాధించుకున్నప్పటికీ, దళితుల సంక్షేమానికి ఇచ్చిన హామీలు నెరవేరడం లేదన్నారు. చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం దళిత కుటుంబాలకు 'అంబేద్కర్ అభయహస్తం' కింద రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందించాలని, అసైన్డ్ భూములపై అమ్ముకునే హక్కు కల్పిస్తూ వెంటనే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే భూమి లేని దళితులకు భూమి, ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ విద్యకు సహాయం, ప్రతి మండలంలో గురుకులాల ఏర్పాటును పూర్తి చేయాలన్నారు. హామీలను నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్గూరి హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం, జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బొల్లెపోగు స్వామి, కోదాడ మండల అధ్యక్షులు నారకట్ల ప్రసాద్,యమ్. యస్. యఫ్ నాయకులు పిడమర్తి బాబురావు,ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు ఏర్పుల చిన్ని, బేడా బుడగ జంగాల అధ్యక్షులు ముత్తయ్య, రాజేష్,వంశీ,ప్రతాప్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 16** మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో ఆదివారం నిర్వహించిన పలు వివాహాది శుభకార్యాలకు మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు, మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి హాజరై, నూతన దంపతులను ఆశీర్వదించారు. మిర్యాలగూడ పట్టణం రామచంద్రగూడెంలోని ఎస్.వి. గార్డెన్స్‌లో మన్నెం సైదారెడ్డి కుమార్తె వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.దామరచర్ల మండల కేంద్రంలోని లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్‌లో దామరచర్ల మాజీ సర్పంచ్ వీరబాబు కుమార్తె వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు మాజీ శాసనసభ్యులు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలుతెలియజేశారు ఈ కార్యక్రమాల్లో చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,ఎండి యూసుఫ్, దుర్గంపూడి నారాయణరెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, ఆంగోతు హతి రామ్ నాయక్ , కుందూరు వీర కోటిరెడ్డి, సోము సైదిరెడ్డి, ఆర్ సైదులు, కొండారపు బ్రదర్స్, రామ్ రెడ్డి ,రామ్ రెడ్డి, బాల సత్యనారాయణ, అన్విరెడ్డి, లావూరి శ్రీను, కందుల నాగిరెడ్డి, పర్శానాయక్, మలావత్ రవీందర్, వినోద్ నాయక్, రఫీ బాయ్, నాయుడు, పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు మరియు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# "నాకు న్యాయం కావాలి" - చేతిలో పురుగుల మందుతో భార్య నిరసన...!

- వేములవా డ సాయి నగర్‌లో కలకలం.
- దివ్యాంగ కొడుకుని వదిలేస్తేనే ఇంట్లోకి రానిస్తానంటూ భర్త వేధింపులు.. బాధితురాలి ఆవేదన.
- నాలుగు నెలల పసిపాపతో రోడ్డున పడ్డ బాధితురాలు.. భర్త ఇంటి ఎదుట నిరసన.
- భార్య చేతిలోని పురుగుల మందు తాగి హంగామా చేసిన భర్త!.
- బాధితుడు రామును ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స.
- కల్వకోట వాసి అరుణ (వైష్ణవి) ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన వేములవాడ పట్టణ పోలీసులు.



**//వేములవాడ// ఆగస్టు - 16 (ప్రజావాణి) ఆర్. సి. ఇంచార్జ్. తాటిపల్లి నరసింహస్వామి.** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని 12వ వార్డు సాయి నగర్‌లో కట్టుకున్న భర్త ఇంటి ముందే ఓ మహిళ పురుగుల మందు డబ్బాతో నిరసనకు దిగిన ఘటన తీవ్ర కలకలం రేపింది. మేడిపల్లి మండలం కల్వకోట గ్రామానికి చెందిన తోపారపు అరుణ (వైష్ణవి) (36), రుద్రంగి మండల కేంద్రానికి చెందిన తోకల రాము (37)లకు ఏడాదిన్నర క్రితం కుటుంబ సభ్యుల సమక్షంలో వేములవాడలోని ఓ ఆలయంలో వివాహం జరిగింది. ప్రస్తుతం రాము పట్టణంలోని సాయి నగర్‌లో నివాసం ఉంటున్నాడు. వీరికి ప్రస్తుతం నాలుగు నెలల పసిపాప ఉంది. అయితే, తాను గర్భంతో ఉన్నప్పటి నుంచి భర్త ప్రవర్తనలో మార్పు వచ్చిందని, తమను ఇంటికి రానివ్వకుండా వేధిస్తున్నాడని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. ఈ దంపతులిద్దరికీ ఇది ద్వితీయ వివాహం. అరుణ కు మొదటి వివాహం ద్వారా 17 ఏళ్ల దివ్యాంగ కుమారుడు ఉండగా, రాముకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. మొదటి భార్యతో విభేదాల కారణంగా దూరంగా ఉంటున్న సమయంలో అరుణ ను పెళ్లి చేసుకున్న రాము, వేములవాడలో కాపురం పెట్టాడు. ఇటీవల మొదటి భార్యను తిరిగి తెచ్చుకున్న రాము, వైష్ణవిని, ఆమె పసిపాపను పట్టించుకోవడం మానేశాడు. మొదటి వివాహం ద్వారా ఉన్న దివ్యాంగ కుమారుడిని వదిలేసి వస్తేనే ఇంట్లోకి రానిస్తానని రాము షరతు విధించాడని బాధితురాలు వాపోయింది. పెద్ద మనుషుల సమక్షంలో పలుమార్లు పంచాయితీలు నిర్వహించినా ఫలితం లేకపోవడంతో, ఆదివారం ఉదయం భర్త ఇంటి ముందు పురుగుల మందు డబ్బాతో ధర్నాకు దిగింది.

బాధితురాలు నిరసన తెలుపుతుండగా, ఆమె చేతిలోని పురుగుల మందును రాము కొంత తాగేసి అక్కడ హంగామా సృష్టించాడు. అనంతరం నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి, తన భార్యే బలవంతంగా మందు తాగించిందని పోలీసులకు చెప్పాడు. పోలీసులు రామును చికిత్స నిమిత్తం వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. భర్త వేధింపులపై బాధితురాలు అరుణ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# వెలిమలలో ఘనంగా బోనాలు

- పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి






**పటాన్‌చెరు, ఆగస్టు 16 (ప్రజావాణి):** పటాన్‌చెరు నియోజకవర్గం ముత్తంగి జీహెచ్ఎంసీ డివిజన్ పరిధిలోని వెలిమల గ్రామంలో బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ వెలిమల గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మాజీ కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, కొమురయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్





**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 16.** కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ ఆది వరహాల స్వామిని మంథని మున్సిపల్ చైర్మన్ ఆదివారం దర్శించుకున్నారు.శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని స్వామి వారి వద్ద చైర్మన్ దంపతులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆయనకు ఆలయ పూజారులు ఆయన అర్చన,అభిషేకం చేయించారు. అనంతరం పాలకవర్గం ఆదివారహ స్వామి ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ చైర్మన్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం స్వామి వారి ఫోటోను అందజేశారు. అలాగే శ్రీ ఆది వరహస్వామి ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ తోపాటు పాలకవర్గాన్ని మున్సిపల్ చైర్మన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బూస శ్రీనివాస్,సదయ్య తోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా పి హరినాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు, డివిజన్ల అధ్యక్షులు, కాంగ్రెస్ నేతలు





**మేడిపల్లి ఆగస్టు 16( మన ప్రజావాణి)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి హరినాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ రాపోలు రాములు,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పోగుల నర్సింహ్మారెడ్డి,మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్,చెంగిచెర్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ బుక్యా సుమన్,బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్తా, కాంగ్రెస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గుప్తా,దానగళ్ళ యాదగిరి, బోడుప్పల్ ఫెడరేషన్ వైస్ చైర్మన్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి,మధు, రాజేష్,ఫెడరేషన్ సభ్యులు,ఆంజనేయ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు,బంధుమిత్రులు హరినాథ్ రెడ్డిని ఘనంగా సన్మానించి,పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండే రాజకీయంగా భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ప్రజలకు మెరుగైన సేవలు చేయాలని వారు ఆకాంక్షించారు.

# శాయంపేట మండల కేంద్రంలో పోచమ్మ తల్లి బోనాలు



**ప్రజావాణి శాయంపేట :** మండల కేంద్రంలో శ్రావణమాసం మొదటి ఆదివారం రోజున పురాతనమైన పోచమ్మ తల్లికి సాంప్రదాయ పద్ధతిలో ఆనవాయితీగా ప్రతి సంవత్సరం విశ్వకర్మలు ముందుగా బోనాలు సమర్పించడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా విశ్వకర్మలు వాళ్ల కుటుంబాలు పిల్ల పాపలతో నైవేద్యాలు వండుకుని అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు ఘనంగా సమర్పించారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మొదటి ఆదివారం బోనాలు సమర్పించుచున్నామని ఊరి ప్రజలు సంపూర్ణ ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లేలా ఆ తల్లిని చూడమని వేడుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శాయంపేట గ్రామంలోని విశ్వకర్మలకు సంబంధించిన కుల బాంధవులు మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించడం జరిగినది.

# రూల్స్ ఆయిల్ కంపెనీలవి.. రాజ్యాంగం బంకు యజమానులదా?

- నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దు చేయాలనే నియమం ఉన్నా బేఖాతర్!
- కేసముద్రం, ఉప్పరపల్లి బంకుల్లో నిలువుదోపిడీ.. 'ఉచిత' సేవలకు మంగళం!
- గాలి లేదు.. నీరు లేదు.. ఫిర్యాదుల పుస్తకం అడిగితే నోరు నొక్కేస్తున్నారు!






**కేసముద్రం ఆగష్టు 16, ప్రజావాణి.** పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని తాకుతున్నా వాహనదారులు తప్పనిసరి పరిస్థితుల్లో కొనుగోలు చేస్తున్నారు. లీటరుకు వందకు పైగా చెల్లిస్తున్న కస్టమర్లకు చట్టబద్ధంగా దక్కాల్సిన కనీస ఉచిత సౌకర్యాలను కేసముద్రం, ఉప్పరపల్లి పరిధిలోని పెట్రోల్ బంకుల యాజమాన్యాలు పూర్తిగా గాలికొదిలేశాయి. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల కఠిన నిబంధనల ప్రకారం.. ఈ కనీస సౌకర్యాలు కల్పించని బంకుల లైసెన్సులను రద్దు చేసే అధికారాలు ఉన్నప్పటికీ, ఇక్కడి బంకుల్లో యథేచ్ఛగా ఉల్లంఘనలు జరుగుతున్నాయి.

**కాగితాలకే పరిమితమైన 'ఉచిత గాలి'.. సిబ్బంది ఎక్కడ?**

నిబంధనల ప్రకారం ప్రతి బంకులో పనిచేసే స్థితిలో ఉన్న డిజిటల్ ఎయిర్ మిషన్ ఉండాలి, దాన్ని ఆపరేట్ చేయడానికి ప్రత్యేకంగా సిబ్బందిని ఉంచాలి. కానీ క్షేత్రస్థాయిలో సీన్ రివర్స్ గా ఉంది. యంత్రాలు పనిచేయవు.. ఒకవేళ పనిచేసినా గాలి కొట్టే మనుషులుండరు. వాహనదారులే స్వయంగా గాలి కొట్టుకోవాలంటూ సిబ్బంది దురుసుగా సమాధానం ఇస్తున్నారు. అవగాహన లేని ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

**నీటి చుక్క లేని మూత్రశాలలు.. మహిళల నరకయాతన!**

ప్రతి బంకులో 24 గంటలూ నీటి వసతితో కూడిన శుభ్రమైన మూత్రశాలలు ఉండాలి. కానీ కేసముద్రం, ఉప్పరపల్లి బంకుల్లోని టాయిలెట్లకు తాళాలు వేసి ఉంచుతున్నారు. తెరిచిన వాటిలో నీరు లేక, తీవ్ర దుర్వాసనతో నరకప్రాయంగా మారాయి. కనీసం తాగడానికి స్వచ్ఛమైన తాగునీరు కూడా అందుబాటులో ఉంచడం లేదు.

**ఫస్ట్ ఎయిడ్ లేదు.. ఫైర్ సేఫ్టీ శూన్యం!**

రోడ్డు ప్రమాదాలు లేదా అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడే ఫస్ట్ ఎయిడ్ కిట్ ఏ బంకులోనూ అందుబాటులో లేదు. ప్రమాదాలు జరిగితే అడ్డుకునే ఫైర్ సేఫ్టీ పరికరాలు గడువు ముగిసిదా,లేదా మూలనపడ్డాయ. కస్టమర్లకు కనీసరక్షణ కరువైంది

# శ్రీశైలం దేవస్థానంలో నినాగులచవితి



**నంద్యాల జిల్లా శ్రీశైలం ఆగస్టు 16 ( ప్రజావాణిన్యూస్)** నాగులచవితిని కొన్ని ప్రాంతాలలో శ్రావణమాసంలో ఆచరిస్తుండగా, మరికొన్ని చోట్ల కార్తీకమాసంలో ఆచరిస్తున్నారు. ఈ కారణంగా శ్రావణ శుద్ధ చవితి అయిన భక్తులు ఆలయ ప్రాంగణంలోని నాగులకట్ట వద్ద నాగదేవతలను పూజించారు. ఈ రోజు వేకువజాము నుండి భక్తులు నాగులకట్ట వద్దకు చేరుకొని పత్తితో చేసిన వస్త్రం, యజ్ఞోపవీతం, పలురకాల పుష్పాలు మొదలైన వాటితో నాగమూర్తులను అలంకరించి పాలతో అభిషేకించారు. తరువాత నువ్వులపిండి, చలిమిడి, వడపప్పులను నివేదించారు. కాగా మనసంస్కృతిలో నాగసంప్రదాయానికి ఎంతో ప్రాముఖ్యం వుంది. అదేవిధంగా శ్రీశైలంలో కూడా పలుచోట్ల నాగవిగ్రహాలు కనిపిస్తాయి. ముఖ్యంగా ఆలయ ప్రాకారంపై పలుచోట్ల నాగశిల్పాలను దర్శించవచ్చు. ఈ నాగశిల్పాలలో తూర్పు ప్రాకారంపై గల ఆదిశేషుడు, దక్షిణవైపున గల నాగబంధశిల్పం ముఖ్యమైనవి.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# విద్యార్థులు పోటీతత్వము అలవార్చుకోవాలి



పలాస, ప్రజావాణి ప్రతినిధి విద్యార్థులు పోటీతత్వము అలవర్చుకొని విద్య లో రాణించాలని రిటైర్డ్ ఎం ఇ ఓ సుడియా సత్యనారాయణ అన్నారు. పలాస రామకృష్ణ సేవ సంఘము ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవము సందర్భంగా నియోజకవర్గ స్థాయి లో హైస్కూల్ విద్యార్థుల కు వక్తృత్వ, వ్యాసరచన, క్విజ్ పోటీ లను నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించి మాట్లాడారు. వివిధ పోటీలలో విద్యార్థులు పాల్గొని ప్రతిభను ప్రదర్శించితే రానున్న కాలములో పోటీ పరీక్షలకు ఉపయోగకరంగా ఉంటుందని, ప్రస్తుత కాలములో పరతి రంగములో పోటీ పెరిగిందని, భవిష్యత్ లో ఉద్యోగం సాధనకు ఇటువంటి పోటీలు ఉపయోగ పడతాయాన్నారు. అనంతరము విజేతలకు బహుమతులు అందజేశారు. వక్తృత్వములో మొదటి స్థానమును పి. తేజస్విని (కాశీబుగ్గ హైస్కూల్ ) సాధించగలిగితే, ద్వితీయ, తృతియ స్థానమును ధరణి (టెక్కలిపట్నం హైస్కూల్ ), ప్రవలిక (కాశీబుగ్గ హైస్కూల్ ) సాధించారు. వ్యాసరచన లో హిమాన్స్ (టెక్కలిపట్నం సాయి స్కూల్ ), నవ్యశ్రీ (కాశిబుగ్గ హైస్కూల్ ), నేహా (కాశీబుగ్గ హైస్కూల్ ), క్విజ్ లో బొడ్డపాడు,ఎర్రముక్కము, కొత్తపల్లి హైస్కూల్ జట్లు సాధించారు. కార్యక్రమం లో సంఘం అధ్యక్షులు ఉప్పాడ పాండురంగారావు, కార్యదర్శి తర్లన మోహనరావు, గౌరవ అధ్యక్షులు బల్ల సుభాష్ బాబు, సభ్యులు జె సి హెచ్ శ్రీనివాస రావు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# విద్యార్థులకు నగదు బహుమతులు అందించిన గుంటు వేణుగోపాలరావు

- ప్రతీ ఏటా విద్యార్థులకు ముప్పై వేలు
- సహాయము చేస్తున్న గుంటు వేణుగోపాల్





పలాస ప్రజావాణి ప్రతినిధి శ్రీకాకుళం జిల్లాలోని వజ్రపు కొత్తూరు మండలం లోని వంకులూరు జిల్లా పరిషత్ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతి ఏటా నగదు బహుమతులు అందించిన గుంటు వేణుగోపాలరావు అని స్థానికులు తెలిపారు. ఇందులో భాగంగా స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా 10వ తరగతిలో ఫస్ట్ సెకండ్ థర్డ్ వచ్చిన విద్యార్థులకు గుంటు వేణుగోపాల్ రావు ప్రతి ఏడాది లాగానే ఈ సంవత్సరం కూడా 30 వేల రూపాయలు లు ప్రైజ్ మనీ ఇవ్వడమైంది అలాగే నేవీలో పనిచేస్తున్న మడ్డు కోటేశ్వరరావు విద్యార్థులకు షీల్డ్స్ ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో శ్రీ ఆది బలిజ సంఘం అధ్యక్షులు గుంటు నాగేశ్వరరావు శ్రీ శ్రీశ్రీ ఉమామహేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ నేతాడ జగన్నాథం గారు డీలర్ రామ్మూర్తి , లండ రామస్వామి చీకటి ధనంజయ మాకు పల్లి లోకనాథం స్కూల్ చైర్మన్ జోగిడిల్లేశ్వరి ఎక్స్ ఎంపీటీసీ కొమరభారతి సర్పంచ్ ప్రతినిధి జోగి అప్పారావు టీచర్స్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది కి ప్రశంసా పత్రం



ముస్తాబాద్, ప్రజావాణి స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ముస్తాబాద్ ఎంపీడీఓ కార్యాలయంలో సబార్డినేట్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రసాద్కు ప్రశంసా పత్రం అందజేశారు. విధి నిర్వహణలో చూపిన సేవలను గుర్తిస్తూ జిల్లా కలెక్టర్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎస్పీ మహేష్ గితే చేతుల మీదుగా ప్రసాద్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు ప్రసాద్‌ను అభినందించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులను బాధ్యతగా నిర్వహిస్తున్న సిబ్బందిని ప్రోత్సహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ విజయరమణారావు



ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 16పెద్దపల్లి: పెద్దపల్లి ఏ బి ఎన్ కెమెరామెన్ కుమార్ తండ్రి వెంకటయ్య ఇటీవల మృతి చెందడంతో ఆదివారం కరీంనగర్ రూరల్ మండలం చెర్లభూత్కూర్ గ్రామంలోని వారి నివాసానికి ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు వెళ్లి కుమార్ ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మృతికి సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, కరీంనగర్ మార్కెట్ చైర్మన్, కార్పొరేటర్, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం

- ఐహెచ్‌ఆర్ పి సి జిల్లా అధ్యక్షుడు రాజమౌళి



రాయికల్ ;ఆగస్టు 16(ప్రజావాణి)80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆర్మూర్ పట్టణంలోని ఐహెచ్ఆర్‌పీసీ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆడెపు రాజమౌళి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన జగిత్యాల జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్ర నివేదికను ఐహెచ్ఆర్‌పీసీ రాష్ట్ర నాయకత్వానికి అందజేశారు. జిల్లాలో విద్యార్థులపై దాడులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అవినీతి, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలను నివేదికలో ప్రస్తావించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వాస్తవాల ఆధారంగా పరిశీలించి, సంబంధిత ప్రభుత్వ శాఖలు, అధికారులు మరియు అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టబద్ధమైన పరిష్కారం కోసం కృషి చేస్తామని రాజమౌళి తెలిపారు.

# విధుల నిర్లక్ష్యంపై అంగన్వాడీ టీచర్ సస్పెన్షన్ -జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

- అంగన్వాడీ సేవల అమలులో నిర్లక్ష్యంపై శాఖాపరమైన చర్యలు.
- సూపర్వైజర్ నివేదిక ఆధారంగా చర్యలు.



పెద్దపల్లి,మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 16.ఓదెల మండలం ఓదెల రెండవ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తున్న జె. ప్రమీలను విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, అంగన్వాడీ కేంద్రం నిర్వహణలో లోపాలు, ప్రభుత్వ సేవల అమలులో నిర్లక్ష్యం తదితర ఆరోపణల నేపథ్యంలో సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్, ఇంచార్జ్ మహిళ అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ అధికారి కోయ శ్రీహర్ష తెలిపారు.అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తున్న జె. ప్రమీల విధుల నిర్వహణకు సంబంధించి పలు ఆరోపణలు పేర్కొన్నట్లు కలెక్టర్ తెలిపారు.పిల్లలు, గర్భిణీలు,బాలింతలకు అందించాల్సిన సేవల అమలులో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు,ముందస్తు సమాచారం లేకుండా అంగన్వాడీ కేంద్రాన్ని మూసివేసినట్లు తెలిపారు. ఆరోపణల తీవ్రత, లబ్ధిదారుల ప్రయోజనాలు, అంగన్వాడీ కేంద్రం ద్వారా ప్రభుత్వ సేవలు నిరంతరాయంగా కొనసాగాల్సిన అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని, విషయం పూర్తిగా పరిశీలించబడే వరకు జె. ప్రమీలను అంగన్వాడీ సేవల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్‌లి తెలిపారు.సస్పెన్షన్ కాలంలో ఓదెల రెండవ అంగన్వాడీ కేంద్రం సేవలకు అంతరాయం కలగకుండా సంబంధిత సూపర్వైజర్ అందుబాటులో ఉన్న అంగన్వాడీ టీచర్‌కు కేంద్రం పూర్తి బాధ్యతలు అప్పగించాలని కలెక్టర్ ఆదేశించారు.సీడీపీవో, సంబంధిత సూపర్వైజర్ ఉత్తర్వులను తక్షణమే అమలు చేసి నివేదిక సమర్పించాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు,గర్భిణీలు, బాలింతలకు అందించే పౌష్టికాహారం,గుడ్లు,ఇతర సంక్షేమ సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.అంగన్వాడీ సిబ్బంది విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు.

# ఆగస్టు 30న పరిగి లో జరుగే బహుజన్ ముక్తి పార్టీ బీఎంపీ తెలంగాణ 6వ మహాసభ ను జయప్రదం చేద్దాం

- పాత్లావత్ గట్యా నాయక్,
- బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పరిగి



ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,ఆగస్టు 16: పరిగి నియోజకవర్గం లో ఆగస్టు 30 న కే ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగే మహాసభ ను తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి, వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎస్సి,ఎస్టి,ఓబీసీ,మైనారిటీ మూలనివాసి బహుజన సోదరులందరు పెద్ద ఎత్తున వచ్చి సభ ను విజయవంతం చెయ్యగలరని పిలుపునిచ్చారు. ఈ మహా సభ లో వచ్చే సంత్సరం జనగనణలో కులగణన లో ఓబీసీ కాలం ను పొందపార్చాలని .ఈవీఎం మిషన్ లను బంద్ చేసి బ్యాలేట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలి.రైతులకు ఎమ్ ఎస్ పి మినిమమ్ సపోర్ట్ ప్రైజ్ ను దేశ రైతులకు ఇవ్వాలి.దేశం లో నిరుద్యోగ యువతకు ఉద్యోగా నోటిఫికేషన్ ఇవ్వాలి,నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలనే ఏజెండా పై చర్చ ఉంటుంది కావున అందరు వచ్చి పెద్ద ఎత్తున సభను విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారత్ ముక్తి మోర్చా బి ఏం ఏం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బీఎంపీ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ కాంటెస్టెడ్ గోవింద్ నాయక్, దోమ మండల బీఎంపీ పార్టీ అధ్యక్షులు రవీందర్ నాయక్, ఓబీసీ మోర్చా నాయకులు పెద్దలు చేర్క సత్తయ్య, బీఎంపీ పార్టీ మండల నాయకులు మూడవత్ రవీందర్,గణేష్ తదితరులు పాల్గొన్నారు

# చెన్నారం గ్రామంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

- సర్పంచ్ చొరవ, మంత్రి సహకారంతో ప్రజల సమస్యకు పరిష్కారం



నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి ఆగస్టు 16 ఆదివారం ప్రజల అవసరమే ప్రథమ ప్రాధాన్యతగా చెన్నారం గ్రామంలో మరో అభివృద్ధి పని పూర్తయింది. అరుణక్క కొట్టు వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం తక్కువగా ఉండటంతో ప్రజలు విద్యుత్ సమస్యలు ఎదుర్కొంటున్నారని గుర్తించిన సర్పంచ్ బట్టపోతుల నాగమణి వెంటనే స్పందించారు. ఈ సమస్యను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకున్న మంత్రి కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే మంజూరు చేయించారు. మంజూరు అయిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులు, పాలకవర్గ సభ్యులు, వార్డు మెంబర్ల సహకారంతో అరుణక్క కొట్టు వద్ద కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,, "ప్రజల అవసరాలకు స్పందిస్తూ, సమస్యను గుర్తించి పరిష్కారం చూపించడమే మన పాలకవర్గం లక్ష్యం. ప్రజల కోసం, ప్రజలతో కలిసి అభివృద్ధి పథంలో చెన్నారం ముందుకు సాగుతుంది"బి అని అన్నారు. గ్రామస్తులు కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# 25 క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టివేత





గూడూరు మండల ప్రతినిధి:- ఆగస్టు 16. (మన సమగ్ర ప్రజావాణి):- మహబూబాబాద్ జిల్లా, శనివారం రోజు రాత్రి గూడూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో అందిన నమ్మదగిన సమాచారం మేరకు, లక్ష్మీపురం గ్రామంలోని సిద్ధి వినాయక రైస్ మిల్ వద్ద తనిఖీలు నిర్వహించారు. అక్కడ అశోక్ లేయలాండ్ వాహనం నెం. టీఎస్ - 08 యు జె 7989 లో అక్రమంగా తరలిస్తున్న, 50 బస్తాల పిడిఎస్ బియ్యం, మొత్తం 25 క్వింటాళ్లు, విలువ సుమారు రూ.75,000/- గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కొర్రా వెంకన్న, తండ్రి: బాలు, వయస్సు: 24 సంవత్సరాలు, చిర్రకుంట తండా, అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో పొనుగోడు గ్రామానికి చెందిన మేడి మల్లేశం, తండ్రి: శంకరయ్య, వయస్సు: 49 సంవత్సరాలు, పిడిఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక ధరకు విక్రయించేందుకు తరలించినట్లు వెల్లడైంది. ఈ బియ్యాన్ని సిద్ధి వినాయక రైస్ మిల్ యజమానులు సామ వెంకట్ రెడ్డి, షేక్ అంకుష్ కు అప్పగించేందుకు తీసుకువచ్చినట్లు విచారణలో వెల్లడైంది. ఈ వ్యవహారంలో సంబంధిత వ్యక్తుల పాత్రపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, రవాణా చేయడం లేదా విక్రయించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, గూడూరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్. రమేష్ బాబు హెచ్చరించారు.

# ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభను జయప్రదం చేయండి

- ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు
- ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభల గోడ పత్రిక విడుదల




చిలుకూరు ఆగస్టు16(ప్రజావాణి): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలను కల్పించడంలో పూర్తిగా విఫలమైందని, భవిష్యత్తులో నేటి యువత చేతిలో బిజెపికి గోర పరాభవం తప్పదని లిఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు హెచ్చరించారు. విద్య, వైద్యం ప్రైవేటీకరణను, కార్పొరేటికరణను వ్యతిరేకిస్తూ, నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలని, సబ్బండ వర్గాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 8,9,10 తేదీలలో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లో జరగనున్న అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను చిలుకూరు మండలం బేతవోలు గ్రామం సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ చిలుకూరు మండల నాయకులతో కలిసి విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పార్టీ 2014 ఎన్నికలకు ముందు తమకు అధికారం కేటాయిస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలను సృష్టిస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు, కార్పొరేట్ వ్యక్తులకు ధారాదత్తం చేసిందని విమర్శించారు. దేశ అభివృద్ధి అంటే కొద్దిమంది సంపద పెరగడం కాదని, ప్రజలందరికీ సమాన అవకాశాలు, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువలు, శాస్త్రీయ దృక్పథం బలపడటమే నిజమైన అభివృద్ధి అని వారు ఉద్ఘటించారు. ప్రజల పన్నుల డబ్బుతో నిర్మించిన ప్రభుత్వ రంగాన్ని కాపాడడం, ఖాళీ ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయడం, విద్య, వైద్యాన్ని హక్కులుగా అమలు చేయడం, రైతు, కార్మిక, యువజన ప్రయోజనాలను కాపాడే ప్రజా విధానాలను అవలంబించడం ప్రతి ప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన బాధ్యతన్నారు . ప్రజలు ప్రశ్నిస్తే వారిని అణచివేయడం కాదని , వారి సమస్యలను పరిష్కరించడమే ప్రజాస్వామ్య పాలన లక్షణం అని వారు అన్నారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో జరిగే ూాక్ఖీ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభల్లో ఉపాధి, విద్య, వైద్యం, ప్రజాస్వామ్య హక్కులు, యువజన సమస్యలు వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామని వారు తెలిపారు. యువత, విద్యార్థులు,ప్రజాస్వామ్యవాదులు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ చిలుకూరు మండల ప్రధాన కార్యదర్శి కడారు మధు, ఉపాధ్యక్షుడు ముస్కూల శ్రీనివాసరెడ్డి, బాలేబోయిన మహేష్, బెజవాడ సతీష్, పిల్లుట్ల రవి, నెమ్మది గురుస్వామి, షేక్ నాగుల్ మీరా, కాసాని అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన ఊరి రుణం తీర్చుకుంటూ.. బడి పిల్లల భవిష్యత్తుకు వెలుగులు!

- జమాండ్లపల్లి పాఠశాల టాపర్ ప్రియాంకకు రూ. 10,000 ప్రోత్సాహకం.
- తమ విద్యార్థులపై మమకారం చాటుకున్న ఎన్ఎల్సీ మాజీ సీఎండీ కె. మోహన్ రెడ్డి, మాజీ గురువు విష్ణువర్ధన్.

**మహబూబాబాద్ (కేసముద్రం)ఆగష్టు 16,ప్రజావాణి.** తాము ఎదిగిన మూలాలను మరిచిపోకుండా, చదువుకున్న బడికి, పుట్టిన ఊరికి తిరిగి ఏదో ఒకటి చేయాలనే తపన కొందరిలోనే కనిపిస్తుంది. అలాంటి ఉదారతతో విద్యార్థుల భవిష్యత్తుకు వెలుగులు నింపుతున్నారు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ 'ఎన్ఎల్సీ ఇండియా లిమిటెడ్' మాజీ సీఎండీ శ్రీ కె. మోహన్ రెడ్డి. జడ్పీహెచ్ఎస్ జమాండ్లపల్లి పాఠశాలలో విద్యా సంవత్సరం టాపర్‌గా నిలిచిన విద్యార్థిని వి. ప్రియాంకకు ఆయన తరఫున రూ. 10,000 నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు.

**అత్యున్నత స్థాయికి ఎదిగినా.. మూలాలు మరవని వైనం:**



జమాండ్లపల్లి గ్రామానికి చెందిన శ్రీ కాలసాని బక్కిరెడ్డి, శ్రీమతి సుభద్రమ్మల కుమారుడైన కె. మోహన్ రెడ్డి 1964లో ఇక్కడే జన్మించారు. ఇదే ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యనభ్యసించిన ఆయన.. పట్టుదలతో చదివి మైనింగ్, ఎంబీఏ (యూనివర్సిటీ గోల్డ్ మెడలిస్ట్) పూర్తి చేసి, ఐఐఎం లక్నోలో ఉన్నత కోర్సులు చేశారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అధినేతగా అత్యున్నత స్థాయికి ఎదిగినప్పటికీ, తన పాత బడిని ఆయన గుండెల్లోనే ఉంచుకున్నారు. గతంలోనూ ప్రథమ ర్యాంక్ సాధించిన వారికి ఆర్థిక సాయం అందిస్తూ వస్తున్న ఆయన.. తనలాగే ఇతర పూర్వ విద్యార్థులు, గ్రామస్థులు కూడా ప్రభుత్వ పాఠశాల పిల్లలను ప్రోత్సహించడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

**గురుదక్షిణ చాటుకున్న మాజీ ఉపాధ్యాయుడు:**

ఈ వేడుకలో మరో హృదయపూర్వక ఘట్టం చోటుచేసుకుంది. గతంలో ఇక్కడ జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేసిన శ్రీ ఎస్. విష్ణువర్ధన్ గారు బదిలీ అయి వెళ్లినా, తన పాత విద్యార్థులపై మమకారాన్ని చాటుకున్నారు. గత విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ముగ్గురు విద్యార్థులకు ఆయన స్వయంగా నగదు బహుమతులను ప్రోత్సాహకంగా అందించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ ఆత్మీయ కార్యక్రమంలో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ శ్రీమతి ఆర్. సునీత, 2వ వార్డు కౌన్సిలర్ శ్రీ అంబాల శివ, 3వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి కొరివి రజిత లింగుస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# నకిలీ ఏజెన్సీ సర్టిఫికెట్లతో ప్రభుత్వ ఉద్యోగం..?

- నకిలీ విద్యార్హత సర్టిఫికెట్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు
- విచారణకు ఆదేశాలిచ్చినా..? జాప్యంపై ఫిర్యాదుదారుడి అసంతృప్తి
- గిరిజన గురుకుల ఉపాధ్యాయురాలిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్

**గూడూరు మండల ప్రతినిధి:- ఆగస్టు 16. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ )లో గతంలో పనిచేసి, ప్రస్తుతం దామర వంచ గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న బాధితురాలిపై నకిలీ ఏజెన్సీ సర్టిఫికెట్, హిందీ పండిట్ శిక్షణ ధ్రువపత్రం సమర్పించారనే ఆరోపణలు ఉన్నాయని, వాటిపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను నిగ్గు తేల్చాలని ఎన్‌టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ రామన్న నాయక్ డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై గతంలో తాను సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు రామన్న నాయక్ తెలిపారు. తన ఫిర్యాదుపై అధికారులు విచారణకు ఆదేశించిన విషయాన్ని సంబంధిత అధికారిక ఉత్తర్వులు స్పష్టం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. జూలై 27, 2026న జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుంచి జారీ అయిన లేఖలో, సదరు



ఉపాధ్యాయురాలు 2009లో కేజీబీవీ గూడూరులో సి ఆర్ టి. (హిందీ) గా నియమితులు అయినట్లు పేర్కొంటూ.. ఆమె సమర్పించినట్లు ఆరోపణలు ఉన్న ఏజెన్సీ సర్టిఫికెట్‌పై సమగ్ర విచారణ చేపట్టాలని, ఐ టి డి ఏ. ఏటూరునాగారం ప్రాజెక్ట్ అధికారిని కోరారు. విచారణ అనంతరం నివేదికను ఫిర్యాదుదారుడికి అందజేయడంతో పాటు, సంబంధిత కార్యాలయానికి కూడా పంపాలని సూచించారు. అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం నుంచి ఆగస్టు 2026లో జారీ చేసిన ఉత్తర్వుల్లోనూ బాధితురాలుకు సంబంధించిన ఏజెన్సీ సర్టిఫికెట్, హిందీ పండిట్ ట్రైనింగ్ సర్టిఫికెట్ అసలుదా? నకిలీ దా? విచారణ జరిపి వాస్తవ నివేదిక నిగ్గుతేల్చి సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విచారణలో భాగంగా ఏజెన్సీ సర్టిఫికెట్ అసలుదనం, హిందీ పండిట్ ట్రైనింగ్ సర్టిఫికెట్ చెల్లుబాటు, సర్టిఫికెట్లను జారీ చేసిన సంస్థలు లేదా అధికారుల వివరాలు, నియామక ప్రక్రియ, విద్యార్హతలు, సర్వీస్ రికార్డులు తదితర అంశాలను పరిశీలించాలని అధికారులు స్పష్టంగా సూచించారు. అయితే విచారణకు ఆదేశాలు జారీ అయినప్పటికీ ఇప్పటివరకు పూర్తి స్థాయి వాస్తవ నివేదిక వెల్లడించకపోవడంపై ఫిర్యాదుదారుడు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత సర్టిఫికెట్లు నిజమైనవా? నకిలీవా? అనే విషయాన్ని వాటిని జారీ చేసిన సంస్థలు, సంబంధిత అధికారుల ద్వారా అధికారికంగా ధృవీకరించాలని ఆయన కోరుతున్నారు. విచారణలో సర్టిఫికెట్లు నకిలీవని తేలితే సంబంధిత ఉద్యోగిపై నిబంధనల ప్రకారం శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రామన్న నాయక్ డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వానికి నష్టం జరిగినట్లు తేలితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ వ్యవహారంపై ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా సమగ్ర విచారణ నిర్వహించి, వాస్తవాలను ప్రజల ముందుంచడంతో పాటు విచారణ తుది నివేదికను ఫిర్యాదుదారుడికి అందజేయాలని రామన్న నాయక్ కోరారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

**మెదక్ జిల్లా బ్యూరో ప్రజావాణి ఆగస్టు 16:** మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో పలు బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆదివారం పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యేలు ఎం. పద్మాదేవేందర్‌రెడ్డి, పట్లోళ్ల శశిధర్‌రెడ్డితో కలిసి ఆయా కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. గాంధారిపల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కూచిన్ పల్లి విష్ణువర్ధన్‌రెడ్డి తల్లి సువర్ణ శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా శానాయిపల్లికి చెందిన కర్రి పెద్ద వెంకయ్య కుటుంబాన్ని, ఎల్లాపూర్ గ్రామానికి చెందిన గొల్ల గోపాల్ కుటుంబాన్ని పరామర్శించి ఇరు కుటుంబాలకు రూ. 5000 ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట





మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విశ్వవర్ధన్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనాథ్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్యరెడ్డి, నాయకులు మహిపాల్‌రావు, ప్రభుగౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతమ్మ ఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకార మహోత్సవ అభినందన సభలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం తో కలిసి పాల్గొన్న ఎంపీ చిన్ని

- దేవాదాయ శాఖ మంత్రిని ఆలయానికి తీసుకొచ్చి ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకెళ్తాం
- రాష్ట్రంలోని ప్రసిద్ధ ఆలయాలలో తిరుపతమ్మ ఆలయం కూడా ఒకటని ఎంపీ చిన్ని స్పష్టం

**పెనుగంచిప్రోలు ఆగష్టు 16 మన ప్రజావాణి** పెనగంచిప్రోలు గ్రామంలో ని ఈరోజు న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి మన.రాష్ట్రంలో ప్రధానమైన ఆలయాల్లో ఒకటిగా పేరుగాంచిన జగ్గయ్యపేట నియోజకవర్గ పెనుగంచిప్రోలు ప్రాంతంలోని శ్రీ తిరుపతమ్మ ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకారం కార్యక్రమ అభినందన సభ కు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ చిన్ని స్థానిక ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని చిన్ని మాట్లాడుతూ పాలకమండలి సభ్యులు బాధ్యతలు స్వీకరించి పని అయిపోయిందని అనుకోకుండా ఆలయ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఆలయం మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం నుంచి నిధులు సహాయ సహకారాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉండి కృషి చేస్తానని ఎంపీ తెలియజేశారు ప్రభుత్వ నిధులతో పాటు దాతల సహకారంతో కూడా ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని అందరూ కలిసికట్టుగా ఉండి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు ఆలయ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించేం దుకు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిని తీసుకొచ్చి సమస్యలు అన్నిటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేలా కృషి చేస్తానని తెలిపారు తిరుపతమ్మ ఆలయానికి ఉన్న ఆధ్యాత్మిక చారిత్రాత్మక ప్రాధాన్యాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు





ప్రసాద్ పదకం ద్వారా కూడా నిధులు వచ్చే విధంగా కృషి చేస్తానని ఇప్పటికే కూటమి ప్రభుత్వం వచ్చాక ఆధ్యాత్మిక టూరిజం బాగా అభివృద్ధి చెందిందని రాబోయే రోజుల్లో దీన్ని మరింతగా ముందుకు తీసుకువెళ్లే దిశగా ఆలయ పాలకమండలి కృషి చేయాలని జగ్గయ్యపేట ఎల్లప్పుడూ ఒక ప్రత్యేకమైన నియోజకవర్గమని రాబోయే రోజుల్లో కష్టపడిన ప్రతి ఒక్కరికి ఏదో ఒక రూపంలో న్యాయం చేస్తామని కూటమినేతలంతా కలిసికట్టుగా ఉండి ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని ఎంపీ చిన్ని తెలియజేశారు మరి ముఖ్యంగా తిరుపతమ్మ ఆలయాన్ని ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేయాలని ఆలయ చైర్మన్ మరియు పాలక మండలి ఎంపీ చిన్ని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని చిన్ని,ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెంరఘురాం, జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, తిరుపతమ్మ ఆలయ చైర్మన్ చుంచు రమేష్, జగ్గయ్యపేట రూరల్ మండల పార్టీ ప్రెసిడెంట్ కట్ట వెంకట నరసింహారావు, పెనుగంచిప్రోలు పార్టీ ప్రెసిడెంట్ చింతల సీతారామయ్య, జనసేన నాయకులు షౌకత్ అలీ, బిజెపి నాయకురాలు కల్లూరి శ్రీవాణి, జగ్గయ్యపేట సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరామ్ చినబాబు, పార్టీ సీనియర్ నాయకులు వేగినేటి గోపాలకృష్ణమూర్తి, నల్లమోలు శివరామ ప్రసాద్, కర్ల వెంకట నారాయణ, గజ్జిఈ కృష్ణమూర్తి, జిల్లేపల్లి సుధీర్ బాబు, పొన్నం బాలాజీ, గుమ్మఈ ఈ అధ్యక్షులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న వోడితల ప్రణవ్





**ప్రజావాణి ఆగస్టు 16** కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై మధువని గార్డెన్ సమీపంలో కారు బైక్ ఢీకొనగా యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి అటువైపుగా వెళ్తున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అక్కడ తన వాహనాన్ని ఆపి వెంటనే ఆంబులెన్స్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగా తీవ్ర గాయాలు అయిన వారిని ఆసుపత్రికి తరలించారు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారుం

# ఘనంగా ముత్యాలమ్మ తల్లుల బోనాల పండుగ వేడుకలు



**గూడూరు మండల ప్రతినిధి:- ఆగస్టు 16. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గూడూరు, చంద్రగూడెం, గొల్లగూడెం, అయోధ్యాపురంతో పాటుగా, పలు గ్రామాలలో ముత్యాలమ్మ తల్లుల బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళ భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలను ఎత్తుకుని ముత్యాలమ్మ తల్లిని దర్శించుకుని, కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగానే సకాలంలో వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండాలని, మండలంలోని గ్రామాల ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూవుతూ... ఉండాలని, ముత్యాలమ్మ తల్లిని వేడుకున్న గూడూరు మండల కేంద్రానికి చెందిన, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్, గ్రామ పెద్దలు. అదేవిధంగా పలు గ్రామాలలోని సర్పంచులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు, భారీ సంఖ్యలో పాల్గొని, ముత్యాలమ్మ తల్లిని మనసారా వేడుకున్నారు.

# అంతర్జాతీయ జాతీయ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకున్న హనుమాజీపేట యువకులు





బాన్సువాడ మండలంలోని హన్మాజీపేట్ గ్రామానికి చెందిన కమ్మరి ఆనంద్, పర్షా వినయ్, వడ్ల శ్రావణ్ లు అంతర్జాతీయ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ లో నిర్వహించిన 80 నిమిషాల నాన్‌స్టాప్ రోలర్ స్కేటింగ్ పోటీలో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో సుమారు 500కు పైగా పోటీదారులు పాల్గొనగా 80 నిమిషాల పాటు నిర్విరామంగా స్కేటింగ్ చేసి ముగ్గురు యువకులు గోల్డ్ మెడల్ సాధించారు. మారుమూల గ్రామమైన హన్మాజీపేట్ గ్రామంలో పుట్టి గోల్డ్ మెడల్ సాధించడం గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. ఈ విజయం పట్ల గ్రామస్థులు, కుటుంబ సభ్యులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ విజేతలకు అభినందనలు తెలిపారు.

# పేద విద్యార్థి నగేష్‌కు చేదోడుగా తొగరు చెన్నారెడ్డి స్వచ్ఛంద సేవ

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో రూ. 4,000 వేల రూపాయలు ఆర్థిక సాయం.



**చెన్నారావుపేట ఆగస్టు 16 ప్రజావాణి** చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలోని బోడ తండాకు చెందిన బోడ నగేష్ హైదరాబాద్‌లోని ప్రముఖ (ఎంజిఐటి) కళాశాలలో బీటెక్ సీటు సాధించారు. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా చదువు భారంగా మారడంతో నగేష్ తండ్రి రవి మండల పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డిని ఆశ్రయించారు. విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే మాధవరెడ్డి సూచనల మేరకు.. కీర్తిశేషులు తోగరు విజయ-గోవర్ధన్ రెడ్డిల జ్ఞాపకార్థం రూ.4000 వెల రూపాయల సాయాన్ని చెన్నారెడ్డి విద్యార్థి తండ్రికి అందజేశారు. కష్టకాలంలో చేయూతనందించిన నాయకులకు విద్యార్థి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాదావత్ విజయేందర్, అంబాల శ్రీనివాస్, గోడ మోతిలాల్, కుర్ర మోహన్,నూనె స్వామి, మంద శంకర్, రాదారపు వీరస్వామి,యాట శరత్, అరే శేఖర్, భాష, రవి,మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెదిరే వేణుగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాధగోని

- న్యాయవాది వేణుగోపాల్ రెడ్డి రాష్ట్రస్థాయిలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఎదగాలి
- వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్



**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆగస్టు 16 (ప్రజావాణి న్యూస్):** ఇబ్రహీంపట్నం కోర్టు సీనియర్ న్యాయవాది పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెదిరె వేణుగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ అంతటి రాజు గౌడ్, ప్రజాగలం భూపాల్ లు మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ మాట్లా డుతూ ఆరుట్ల గ్రామానికి చెందిన న్యాయవాది వెదిరె వేణుగోపాల్ రెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలకు రాజకీయ పార్టీల నాయకులకు పెద్దలకు మంచి పరిచయం ఉన్న వ్యక్తి అని ప్రతి ఒక్కరిని పేరు పెట్టి ఆప్యాయంగా పలకరించే న్యాయవాది అని మంచాల మండలంలో ఏదైనా గొడవలు జరిగినా పోలీసు కేసులు అయినా ఏదైనా సమస్యలు వచ్చినా ముందుగా గుర్తుకొచ్చే వ్యక్తి వేణుగోపాల్ రెడ్డి అని అన్నారు. అయన న్యాయవాది వృత్తిలో ఇంకా ఎదిగి రాష్ట్రస్థాయిలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా కావాలని కోరుకున్నారు. కార్యక్రమంలో రెడ్డి దండు హన్మంత్, వెదిరె నరసింహారెడ్డి, భగవంతు రెడ్డి, హరి రెడ్డి, పాండాల నరసింహగౌడ్, దూసరి రాజు గౌడ్, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి పోటెత్తిన భక్తజనం: ఉప్పరపల్లిలో కన్నులపండువగా పోచమ్మ బోనాలు



**చెన్నారావుపేట ఆగస్టు 16 ప్రజావాణి** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల పండుగ అత్యంత వైభవంగా జరిగింది. సంప్రదాయ దుస్తులు ధరించిన గ్రామ ఆడపడుచులు మంగళహారతులు, నైవేద్య బోనాలతో డప్పు చప్పుళ్ల నడుమ కోలాహలంగా పోచమ్మ తల్లి ఆలయానికి తరలివచ్చారు. అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పల్లె ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో విలసిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ, పండుగ కోలాహలం నెలకొంది.

## రేవంత్ రెడ్డి పరకాల 100 పడకల ఆసుపత్రి ఓపెనింగ్ పర్యటనలో భాగంగా బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ను అరెస్టు చేసి శాయంపేట పోలీస్ స్టేషన్ తరలించారు




**ప్రజావాణి శాయంపేట** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన లో విద్యార్థులు తీవ్ర మనోవేదన కు గురవుతున్నారని ఫీజు రీఎంబర్స్మెంట్ ఎనిమిది వేల కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని అవి వెంటనే విడుదల చేయాలని మండిపడ్డారు బిఆర్ఎస్వి కనీసం విద్యార్థుల సమస్యలపై పోరాడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాలు విధిస్తున్నారని రైతులకు నీళ్లు ఇవ్వకుండా అరి గోసలు పెడుతున్నారని ఎక్కడికక్కడ అరెస్టులు చేస్తున్నారు అని రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని విద్యార్థులు ప్రజలు యువకుల రైతుల చేతిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర పరాజయం పొందుతుందని ఎద్దేవా చేశారు ఈ అక్రమ అరెస్టులను వెంటనే నిలిపివేయాలని రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని ప్రజా పాలన కొనసాగించాలని కోరారు

## అన్నసాగర్ దర్గా 79వ ఉర్సే షరీఫ్ ఉత్సవాలు ప్రారంభం



**మన సమగ్ర ప్రజావాణి ఆగష్టు 16 (అన్నసాగర్ ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** అన్నసాగర్ దర్గాలో 79వ ఉర్సే షరీఫ్ వార్షిక ఆరాధన ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉర్సు ప్రారంభం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గాలో పూలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా పీఠాధిపతి బాధ్యతలు చేపట్టిన శ్రీ కుత్బోద్దిన్ ఉస్సేన్ శుత్తారిని మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ శాలువాతో సత్కరించారు. అనంతరం దర్గా తరపున మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ను బి ఆర్ ఎస్ నాయకులను సన్మానించారు. క్రాంతి కిరణ్‌తో పాటు పి. జైపాల్ రెడ్డి, పి. నారాయణ ముదిరాజ్, పట్లూరి శివశేఖర్, డి.బి. నాగభూషణం, చాపల వెంకటేశం, మాచర్ల విజయ్ కుమార్, బిర్ల శంకర్, రఫీక్ తదితరులను దర్గా పీఠాధిపతి సత్కరించి ఆశీర్వదించారు. ఉర్సే షరీఫ్ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది.

## ముందస్తు ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు

- మూడవ వార్డ్ నెంబర్ బండారి ప్రశాంత్



**జమ్మికుంట ఆగస్టు 16 (ప్రజావాణి)** కరీంనగర్. జిల్లాజమ్మికుంటమండలంలోనివెంకటేశ్వర్లపల్లి గ్రామంలోని అంబేద్కర్ కూడలి వద్ద సర్దార్ పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులుగౌడ సంఘం నాయకులు గౌడన్నలు గ్రామ పెద్దలుగ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సర్దార్ పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు అర్పించారుసర్దార్ పాపన్న గౌడ్ చూపిన ధైర్యసాహసాలు పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలనిపిలుపునిచ్చారుబండారి ప్రశాంత్.వెంకటేశ్వర్లపల్లి గ్రామపంచాయతీ3వ వార్డ్ మెంబర్

## మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల్లో సేవా స్ఫూర్తి

- అమీన్‌పూర్‌లో ఘనంగా మెగా రక్తదాన శిబిరం.. 300 మందికి పైగా రక్తదానం



**అమీన్‌పూర్, ఆగస్టు 16 (ప్రజావాణి ):** పద్మభూషణ్, పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని అమీన్‌పూర్ లో అభిమానులు ఘనంగా సేవా కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ వెస్ట్ జోన్ యూత్ ఫోర్స్ కన్వీనర్ దంగేటి సత్యనారాయణ ఆధ్వర్యంలో అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని సత్య స్పోర్ట్స్ అకాడమీలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని వారం రోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలతో జన్మదిన వారోత్సవాలను నిర్వహిస్తున్నామని దంగేటి సత్యనారాయణ తెలిపారు. అందులో భాగంగానే రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. రక్తదాన శిబిరానికి చిరంజీవి అభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. అమీన్‌పూర్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చి 300 మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని సత్యనారాయణ అన్నారు. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మాజీ కౌన్సిలర్ బసెట్టి కృష్ణ, యువత, చిరంజీవి అభిమానులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# అడవిదేవులపల్లి క్లస్టర్ పరిధిలో ELNO పై రైతులకు అవగాహన సమావేశం

- ఏఈఓ అబ్దుల్ సమీ నిర్వహించనున్నారు



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 16** అడవిదేవులపల్లి, ఆగస్టు 16, 2026:అడవిదేవులపల్లి మండలంలోని అడవిదేవుల పల్లి క్లస్టర్ పరిధిలోని గ్రామపంచాయతీల సర్పంచులు, రైతులు మరియు గ్రామ ప్రజలకు జూచీా అంశంపై అవగాహన కల్పించేందుకు ఆగస్టు 17, 2026 (సోమవారం) ఉదయం 10:00 గంటలకు అడవిదేవులపల్లి రైతు వేదికలో ముఖ్యమైన అవగాహన సమావేశం నిర్వహించనున్నారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సూచనల మేరకు ఈ సమావేశాన్ని అడవిదేవులపల్లి ఏఈఓ అబ్దుల్ సమీ నిర్వహించనున్నారు. ప్రస్తుతం భూగర్భ జలాలు క్రమంగా తగ్గిపోతుండటం, ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడం, అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటం వంటి పరిస్థితుల నేపథ్యంలో ఈ సీజన్‌లో వరి సాగుకు అనుకూల పరిస్థితులు తగ్గుతున్నాయని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతులు నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులు మరియు భవిష్యత్‌లో పంటలకు లభించే మార్కెట్ అవకాశాలను దృష్టిలో ఉంచుకొని వరి సాగుకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అధికారులు సూచిస్తున్నారు. ప్రత్యేకంగా కందులు, పెసలు, జొన్నలు, రాగులు, కూరగాయలు తదితర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు, అనుకూల పరిస్థితుల్లో రైతులు ఆర్థికంగా నష్టపోకుండా ఉండే అవకాశాలు ఉంటాయని వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించనున్నారు.

ఈ సమావేశంలో జూచీకు సంబంధించిన అంశాలతో పాటు ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, భూగర్భ జలాల పరిస్థితి, పంటల ఎంపిక, ప్రత్యామ్నాయ పంటల సాగు విధానాలు, రైతులకు అందుబాటులో ఉన్న వ్యవసాయ శాఖ సూచనలు తదితర అంశాలపై వివరంగా అవగాహన కల్పించనున్నారు.

అడవిదేవులపల్లి క్లస్టర్ పరిధిలోని అన్ని గ్రామపంచాయతీల సర్పంచులు, రైతులు మరియు గ్రామ ప్రజలు ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరై వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు తెలుసుకొని, తమ సాగు ప్రణాళికను తగిన విధంగా రూపొందించుకోవాలని అధికారులు కోరారు.: 17-08-2026 సమయం: ఉదయం 10:00 గంటలకు రైతు వేదిక, అడవిదేవులపల్లి సమన్వయం: అడవిదేవులపల్లి ఏఈఓ అబ్దుల్ సమీ రైతు సంక్షేమమే లక్ష్యం -- నీటి వనరుల పరిరక్షణతో స్థిరమైన వ్యవసాయం వైపు అడుగులు. అన్నారు

# జమ్మికుంటలో గంజాయి అక్రమంగా విక్రయిస్తున్న ఇద్దరి వ్యక్తులు అరెస్ట్

- 230 గ్రాముల గంజాయి సుమారు రూ. 11,400 విలువైన గంజాయి, సెల్ ఫోన్లు స్వాధీనం
- హుజురాబాద్ ఏసిపి మాధవి జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్ ఎస్సై



**జమ్మికుంట ఆగస్టు 16 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్లో సీఐ రామకృష్ణ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జమ్మికుంటలో గంజాయిని అక్రమంగా విక్రయించేందుకు ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి సుమారు రూ. 11,400 విలువ కలిగిన 230 గ్రాముల గంజాయితో పాటు రెండు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన నాగిరెడ్డి హరిప్రసాద్ (26) మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన దుర్గం కార్తిక్ (19) ఉన్నారు నాగిరెడ్డి హరిప్రసాద్ హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ కాలనీలోని ఒక ఓయో రూమ్స్‌లో రిసెప్షనిస్ట్‌గా పనిచేస్తుండగా దుర్గం కార్తిక్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఆదిబట్ల ప్రాంతంలో నివాసముంటున్నాడు. పోలీసుల విచారణలో నిందితులిద్దరూ గంజాయి అలవాటుకు బానిసై, సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో ఈ నేరానికి పాల్పడినట్లు తేలింది. వీరు మహారాష్ట్రలోని నాగపూర్ ప్రాంతంలో ఒక గుర్తుతెలియని వ్యక్తి వద్ద గంజాయిని కొనుగోలు చేసి, రైలు మార్గంలో మందమర్రికి తరలించి దాచిపెట్టారు. అనంతరం జమ్మికుంటలోని ఎఫ్‌సీఐ గోడౌన్ పరిసర ప్రాంతంలో విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన వీరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ యువత గంజాయి వంటి మాదకద్రవ్యాలకు బానిసై తమ జీవితాలను భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారుగంజాయి అక్రమ రవాణావిక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు మాదకద్రవ్యాల విక్రయాలు రవాణాపై జమ్మికుంట పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు

# బొడ్డపాడు ఉన్నత స్కూల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించిన దేశము నేత కిక్కర డిల్లీరావు

- విద్యార్థులకు 20 వేలు రూపాయలు నగదు బహుమతులు అందించిన కిక్కర డిల్లీరావు
- ప్రతీ ఏటా విద్యార్థులకు ప్రోత్సాహము ఇస్తున్న దేశము నేత కిక్కర దిల్లీరావు







**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలోని పలాస మండలం బొడ్డపాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏటా విద్యార్థులకు ప్రోత్సాహము ఇస్తున్న దేశము నేత కిక్కర దిల్లీరావు పులువురు మన్ననలు అందుకుంటున్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా బొడ్డపాడు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 20 వేల రూపాయలు నగదు బహుమతిని కిక్కర డిల్లీరావు అందించారు. ప్రథమ బహుమతి మద్దిల చాందిని 566/600. ప్రైజ్ మనీ 5,000/- స్వర్గీయ శ్రీ బుద్ధ వెంకటరమణ( లెక్కలు మాష్టర్ ) జ్ఞాపకార్థం కిక్కర ఢిల్లీరావు ప్రెజెంట్ చేయడం జరిగింది అలాగే ద్వితీయ స్థానం వంకల లక్ష్మి ప్రసన్న 564/600. ప్రైజ్ మనీ 4,000/-. స్వర్గీయ కిక్కర కామేశు ( నాన్న) జ్ఞాపకార్థం బహుకరించడం జరిగింది. తృతీయ బహుమతి సార అక్షిత 563/600. ప్రైజ్ మనీ 3,000. స్వర్గీయ కుమారి కిక్కర అనన్య (ప్రథమ పుత్రిక) జ్ఞాపకార్థం అలాగే చతుర్ధ బహుమతి పాతిన మేఘన 562/ 600. కీ!!శే!! కిక్కర కర్రియ్య గంగమ్మ (తాత, నాన్నమ్మ ) దంపతుల జ్ఞాపకార్థం ప్రైజ్ మనీ 2,000/-. పంచమ బహుమతి జడ్డే పూజ 560/600. ప్రైజ్ మనీ 1,000/-, మహేష్ మహరణ 560/600 ప్రైజ్ మనీ 1,000/--. కీ!!శే!! మద్దిల అప్పన్న అచ్చమ్మ (తాత అమ్మమ్మ) దంపతుల జ్ఞాపకార్థం అదేవిధంగా 6 స్థానం నుండి 10 స్థానాలు వరుసగా తెప్పల ప్రేమ్ కుమార్ 555/600,బొనేలా కౌశిక్ 554/600,జడ్డే పల్లవి 549/600,మద్దిల ఝాన్సీ 547/600, గుమ్మడి గోపాలకృష్ణ 546/600,మురుపింటి అనిల్ 546/600 వీరుందరికి చెరో 500/- ప్రైజ్ మనీ పంపిణీ చేయడం జరిగింది. మొత్తంగా 20,000/- నగదు ప్రోత్సాహ బహుమతులను అందించిన కిక్కర ఢిల్లీరావు,అలాగే స్కూల్ మ్యాథ్స్ అసిస్టెంట్ టీచర్ ఎస్. యర్రన్న మాష్టర్ మ్యాథ్స్ లో 100/100 వచ్చిన మద్దిల ఝాన్సీ అనే అమ్మాయి కు 5,000/- నగదు బహుమతి అందించారు. మిగతా 14 మంది పిల్లలకు 9కే శీ 99 వచ్చిన 14 మంది పిల్లలకు చెరో 1,000/- బహుకరించగా అలాగే మరో సోషల్ టీచర్ ఎస్ .సూర్యారావు సార్ సోషల్ లో 95 మార్కులు దాటినా ముగ్గురికి చెరో 1000/- బహుకరించడం జరిగింది. అదేవిదంగా స్కూల్ కు స్వర్గీయ గేదెల నోములరావు జ్ఞాపకార్థం వారి సతీమణి శ్రీమతి గేదెల కమల ఐదు ప్లాస్టిక్ కుర్చీలు బహుకరిశీచారు వీరికి ప్రోత్సాహం స్కూల్ చైర్మన్ పోతనపల్లి దివ్య యూవీ చిరంజీవి .ఈ కార్యక్రమంలోస్కూల్ చైర్మన్, వైస్ చైర్మన్, కో -ఆప్షన్ మెంబెర్స్, పంచాయతీ పెద్దలు, వార్డ్ మెంబెర్స్,వివిధ సంఘాల ప్రతినిధులు, వివిధ పార్టీల ప్రతినిధులు, బొడ్డపాడు స్వర్ణ గ్రామ సిబ్బంది, ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

## ఆగస్టు 17వ తేదీ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని అన్ని మండలాల ఎంపిడిఓ కార్యాలయాల్లో నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ .



**మెదక్ జిల్లా బ్యూరో ప్రజావాణి ఆగస్టు 16** మండల ప్రజలు తమ సమస్యల దరఖాస్తులను మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం లో ఇవ్వాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమాని కి అన్ని శాఖల మండలస్థాయి అధికారులు సకాలంలో హాజరుకాలని సూచించారు. ప్రజల సౌకర్యార్థం ప్రజావాణి కార్యక్రమాన్ని మండల స్థాయిలో నిర్వహిస్తున్నందున, ప్రజలు తమ సమస్యలు, వినతులు ఇచ్చేందుకు జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. మండల స్థాయిలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి,ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యల దరఖాస్తులను మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో అందచేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వ నిర్లక్ష్యం



**ప్రజావాణి ఆగస్టు 16** విద్య రంగం ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం నిర్లక్ష్యం పరిష్కార మార్గాలు అనే అంశంపై డెమొక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ సార్ మరియు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ సార్ ప్రొఫెసర్ అప్పారావు కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఐ ప్రసాద్ సార్ ప్రొఫెసర్ వీరస్వామి అధ్యాపకులు బండారి లక్ష్మయ్య ఉపాధ్యాయులు పోరిక ఉదయ్ సింగ్ రాథోడ్ మరియు న్యాయవాదులు పద్మ సాయిని నరేందర్ విద్యావేత్తలు పాల్గొని ఉపన్యాసించారు

సోమవారం, ఆగస్టు 17, 2026
ప్రజావాణి
తెలుగు డైలీ



# ప్రభుత్వ ఆర్థిక విధానాల్లో మా జోక్యం పరిమితం



హైదరాబాద్ :ఆర్థిక, సంక్షేమ విధానాలకు సంబంధించిన ప్రభుత్వ నిర్ణయాల్లో ప్రాధాన్యాలను కోర్టులు నిర్ణయించలేవని హైకోర్టు తేల్చి చెప్పింది. ఆర్థిక విధానాల్లో కోర్టుల జోక్యం పరిమితమని, ప్రభుత్వ విధానం ఏకపక్షం, వివక్షాపూరితం, రాజ్యాంగ, చట్టనిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు రుజువైతే తప్ప జోక్యం చేసుకోవాలని స్పష్టం చేసింది. కోవిడ్? 2019 ఖరీఫ్, రబీ సీజన్‌లలో రైతుబంధు పథకం నిధులు విడుదల చేయకపోవడం ప్రభుత్వ విధాన నిర్ణయంలో భాగమేనని పేర్కొంది. బడ్జెట్ కేటాయింపులు లేని మొత్తాన్ని చెల్లించాలంటూ కోర్టు ఆదేశాలు జారీ చేయలేదని పేర్కొంది. 2019 రబీ, ఖరీఫ్ సీజన్‌లో నిలిపివేసిన రైతుబంధు సొమ్ము చెల్లించాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వు లను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది.ప్రభుత్వం హైకోర్టులో అప్పీలు దాఖలు : కొవిడ్ సమయంలో 2019లో ఖరీఫ్, రబీ సీజన్‌లకు రైతుబంధు చెల్లించకపోవడాన్ని సవాలు చేస్తూ ఖమ్మం జిల్లా తల్లాడ మండలం తల్లాడ, తెలగారం గ్రామాలకు చెందిన టి.వెంకటనారాయణ మరో నలుగురు రైతులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన సింగిల్ జడ్జి రైతుబంధు చెల్లించాలంటూ ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ప్రభుత్వం హైకోర్టులో అప్పీలు దాఖలు చేసింది. అప్పీలుపై విచారించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పు వెలువరించింది. ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యాలపై ప్రభుత్వాలేదే నిర్ణయం : కొవిడ్ సమయంలో తక్కువ విస్తీర్ణం ఉన్న రైతులకు ప్రాధాన్యం ఇచ్చినట్లు ప్రభుత్వం సమర్పించిన వివరాల ద్వారా స్పష్టమవుతోందని ధర్మాసనం తెలిపింది. 2019 వానా కాలంలో 1.42 లక్షల మంది రైతులకు రూ.850.82 కోట్లు, యాసంగిలో 9.46 లక్షల మందికి రూ.2132.95 కోట్లు నిధులు విడుదల చేయలేదని స్పష్టం చేసింది. అయితే దీన్ని ఆధారంగా పిటిషనర్లు మాత్రమే ప్రత్యేకంగా వివక్షకు గురయ్యారని చెప్పడానికి ఎలాంటి ఆధారాలు లేవు అని ధర్మాసనం పేర్కొంది. ప్రభుత్వ నిధుల కేటాయింపులపై న్యాయ సమీక్ష పరిధిని సుప్రీంకోర్టు గతంలో స్పష్టం చేసిందని, ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యాలు, నిధుల లభ్యతవంటి అప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యాలు, నిధుల ంశాలను ప్రభుత్వాలే నిర్ణయించాల్సి ఉంటుందని, కోర్టులు కాదని తేల్చిచెప్పిందని గుర్తు చేసింది. రైతుబంధు కింద నిధులు విడుదల చేయాలన్న సింగిల్ జడ్జి ఉత్తర్వులు రద్దుచేస్తూ ప్రభుత్వ అప్పీలును అనుమతించింది.

# మంత్రి సీతక్క ఇసుక మాఫియా.



హైదరాబాద్ :ఆవును చేనులో మేస్తే దూడ గట్టు మీద మేస్తదా అన్నట్టు ఓ వ్యవహారం ఉంది. మంత్రి సీతక్క ఇసుక మాఫియా నడుపుతుంటే ఆమె కొడుకు బెట్టింగ్ మాఫియా నడుపుతున్నాడని బీఆర్ఎస్ నేత వై సతీష్ రెడ్డి ఆరోపించారు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. ములుగు జిల్లా లో ఉన్న యువతను తప్పుదోవ పట్టిస్తూ అక్కడ యువతను ఆకర్షించే విధంగా క్రికెట్ మ్యాచ్‌ల పేరు మీద స్వయంగా మంత్రి సీతక్క కొడుకు సూర్య ములుగు ప్రీమియర్ లీగ్ పేరు మీద క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తుండు. ఇది యూట్యూబ్ లైవ్‌లో కూడా ఓ లింక్ వస్తుంది. మీరూ కూడా చూడండి. ఈ లైవ్‌లోనే సూర్య ఫొటో కూడా ఉంటుంది. హస్తం గుర్తు.. సూర్య ఫొటోతో ఒక క్రికెట్ మ్యాచ్ లైవ్ వస్తుంది. ఇదేదో మేం ములుగు ఇతర ప్రాంతాల్లో నుంచి యువతను ప్రోత్సహించడానికి వీళ్లేమైనా టోర్నమెంట్ పెట్టారేమో అనుకున్నం. ఇదె క్కడ జరుగుతుందంటే ఈ రోజు సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడికైతే పోయి పైలాన్, కలెక్టరేట్ ఓపెనింగ్ చేస్తున్నారో.. అక్కడి 2-3 కిలో మీటర్ల దూరంలోనే ఉన్న పోలీస్ స్టేడియంలోనే జరుగుతుంది. ఆ పోలీస్ స్టేడియాన్నే లీజుకు తీసుకొని అదే స్టేడియంలో ఒక టోర్నమెంట్ పెట్టుకున్నారు. దాంట్లో 8 టీమ్‌లుంటాయి. పవిత్రమైన దేవుళ్ల మీద పేరు పెట్టుకొని వాళ్లు చేస్తున్న పనేందంటే బెట్టింగ్. ఆ టోర్నమెంట్‌ను ఓపెనింగ్ రోజు లాంచ్ చేసిందెవరంటే అక్కడున్న పోలీస్ అధికారి ములుగు ఎస్పీ.. పోలీస్ స్టేడియంలో పోలీస్ అధికారితోనే ఓపెన్ చేయించి.. ఓపెన్‌గా బెట్టింగ్‌కు పాల్పడుతున్నారని ఆరోపించారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఫేక్ టికెట్, బుల్లెట్ల కలకలం




రంగారెడ్డి జిల్లా: శంషాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో వరుస ఘటనలు కలకలం రేపాయి. సౌదీ అరేబియాలోని జడ్డా వెళ్లాల్సిన ఓ ప్రయాణికుడి వద్ద నకిలీ టికెట్‌ను అధికారులు గుర్తించారు. అనుమానం రావడంతో తనిఖీలు నిర్వహించగా టికెట్ నకిలీదిగా తేలింది. దీంతో సదరు ప్రయాణికుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మరోవైపు ఢిల్లీ వెళ్లేందుకు ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఓ ప్రయాణికుడి వద్ద బుల్లెట్లు లభించడం సంచలనంగా మారింది.తనిఖీల్లో భాగంగా సీఐఎస్ఎఫ్ అధికారులు బుల్లెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ప్రయాణికుడిని అదుపులోకి తీసుకున్నారు. ఇరువురు ప్రయాణికులను అదుపులోకి తీసుకున్న అధికారులు ఈ రెండు ఘటనలపై దర్యాప్తు చేపట్టారు. నకిలీ టికెట్ ఎక్కడి నుంచి వచ్చింది?, బుల్లెట్లు ప్రయాణికుడి వద్దకు ఎలా వచ్చాయి? అనే కోణాల్లో విచారణ కొనసాగుతోంది. ఘటనలకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారుల దర్యాప్తులో వెల్లడి కానున్నాయి.

# ఓటర్ల ఇంటి బాటలో రాజకీయ పార్టీలు - ఏఎస్‌డీడీ ఓట్లపై ఆరా!



హైదరాబాద్ :ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్?)తో రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల లెక్క తేల్చారు. భారీ సంఖ్యలో ఓట్లు గల్లంతు కానుండటంతో రాజకీయ పార్టీల్లో చర్చలు మొదలయ్యాయి. అన్‌కలెక్టబుల్ ఓటర్ల జాబితాను మరోసారి పరశీలించేందుకు నాయకులు దృష్టి సారించాయి. ఎన్నికల అధికారులు మొత్తం రూ.3.38 కోట్ల ఓటర్లలో 73.30 లక్షల మందిని ఏఎస్?డీడీ (ఆచూకీ లేనివారు, శాశ్వతంగా వలస వెళ్లినవారు, మృతి చెందిన వారు, డూప్లికేట్) విభాగాల కింద అన్?కలెక్టబుల్? చేర్చారు. ఇందులో శాశ్వతంగా వలస వెళ్లిన వారివి 45,18,981, చనిపోయిన వారివి 9,22,230, ఆచూకీ లేనివారీ ఓట్లు 11,25,546, డూప్లికెట్? ఓట్లు 6,70,203, ఇతర కారణాల ఓట్లు 1,02,294 ఉన్నట్లు వెల్లడించారు.ఈ ఓటర్లకు డిజిటలైజేషన్ కాకపోవడంతో ముసాయిదా జాబితాలో ఓట్లు ఉండవు. వీరిని తొలగించిన ఓట్ల కింద గుర్తిస్తారు. ఈ మేరకు రాష్ట్రంలో పెద్దఎత్తున ఓట్లు ఉండడంతో ప్రధాన రాజకీయ పార్టీలు వీటిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాయి. నియోజకవర్గాల వారీగా ఏఎస్?డీడీ ఓట్ల వివరాలను రాజకీయ పార్టీలకు అందించడానికి ఎన్నికల సంఘం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ లిస్ట్ ప్రకారం ఆ ఓటర్ల ఇంటి బాట పట్టడానికి ప్రధాన పార్టీలు సిద్ధమవుతున్నాయి.అకారణంగా పెట్టారంటూ : ప్రస్తుతం ఓ ప్రధాన రాజకీయ పార్టీ నియోజకవర్గాల వారీగా ఏఎస్?డీడీ జాబితా తీసుకుని ప్రతి ఓటరు ఇంటికి వెళ్లి విచారణ చేపడుతోంది. మరి నిజంగానే ఆ ఓటరు ఏఎస్?డీడీ జాబితాలో ఉన్నారా? స్థానికంగా ఓటరు ఉంటే ఎందుకు జాబితాలో ఉంచారు? అనే వాటిపై క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతోంది. చాలా చోట్ల ఎన్యూమరేషన్? పత్రాలను పంపిణీ చేయలేదని, వీటిని ఏఎస్?డీడీ జాబితాలో పెట్టినట్లు అనుమానాలు ఉన్నాయని, ఇంటింటికి వెళ్లి తమ పార్టీ విచారణకు సిద్ధమవుతోందని ఓ పార్టీ నేత తెలిపారు. ఇందులో పెద్దఎత్తున ఓటర్లను అకారణంగా ఏఎస్?డీడీలో పెడితే చట్ట ప్రకారం అధికారులపై కేసులు పెడతామని ఆ నేత వెల్లడించారు.ఓటు లభించేలా ప్రణాళికలు రూపొందన : ప్రధాన రాజకీయ పార్టీలు క్షేత్రస్థాయిలో పరిశీలన అనంతరం నిజంగానే స్థానికంగా ఓటర్లు ఉంటే వారికి తిరిగి ఓటు వచ్చేలా ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఏఎస్?డీడీ జాబితాలోని ఓట్లు తిరిగి పొందే అవకాశం లేకపోవడంతో ఫారం-6 ద్వారా మళ్లీ కొత్తగా ఓటు నమోదు చేయించాలని నిర్ణయించారు. ఈనెల 17న ముసాయిదా జాబితా విడుదల చేయించేలా దృష్టి పెట్టారు. అందుకు కావాల్సిన పత్రాలు, ఎస్?ఐఆర్?-2002 వివరాలను కూడా ఇప్పుడే సేకరించి దగ్గర పెట్టుకున్నారు.కొత్త ఓటర్లకు అవకాశం : ప్రతి ఏటా జనవరిలో ప్రత్యేక రివిజన్? కార్యక్రమం అమలు చేస్తారు. 18 ఏళ్లు నిండిన వారి నుంచి దరఖాస్తుల స్వీకరణ, తప్పుల సవరణ, మృతుల గుర్తింపు, తదితరాలు చేసేవారు. సర్? నేపథ్యంలో ప్రత్యేక రివిజన్? జరగలేదు. తాజాగా కొత్త ఓటర్ల స్వీకరణకు అవకాశం ఉండడంతో పదివేల వరకు ఓటర్లు పెరగవచ్చని భావిస్తున్నారు.

# కేసీఆర్ పాలనకు మీ పిల్లలే రిపోర్టు కార్డు ఇస్తున్నారు:



హైదరాబాద్, ఆగస్టు 16 : బీఆర్ఎస్, మాజీ మంత్రి కేటీఆర్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పదేళ్లు తెలంగాణను పాలించిందని... కానీ ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత, అకస్మాత్తుగా 'భారత్‌లో మంచి కాలేజీలు లేవు' అని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారు? అని ప్రశ్నించారు. మంచి పాఠశాలలు, కాలేజీలు ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారు అని నిలదీశారు.విద్యార్థు లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఎందుకొచ్చింది: బండి సంజయ్‌ఈ మేరకు బండి సంజయ్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కేసీఆర్ హయాంలో ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఎందుకు వచ్చింది? అని ప్రశ్నల వర్షం కురిపించారు. సరిపడా ఉపాధ్యాయులను ఎందుకు నియమించలేదు? అని నిలదీశారు. యూనివర్సిటీల్లో ఖాళీ పోస్టులు ఎందుకు పేరుకుపోయేలా చేశారు? అని అడిగారు. బీఆర్ఎస్ హయాంలో ఎన్ని పేపర్ లీక్‌లు జరిగాయి? అని ప్రశ్నించారు.మీ సొంత పిల్లలే ఇప్పుడు సమస్యలను ఎత్తిచూపుతున్నారు. .కాలేజీలకు నిధులు ఎందుకు ఇవ్వలేదు?, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను సకాలంలో ఎందుకు చెల్లించలేకపోయారు? అని బండి సంజయ్ ప్రశ్నించారు. 'అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమాల్లో పాల్గొన్న యూనివర్సిటీ విద్యార్థులకు కనీస గౌరవం అయినా ఇచ్చారా?. బీఆర్ఎస్ పాలనకు ఇప్పుడు కేసీఆర్ కుటుంబం నుంచే రిపోర్ట్ కార్డు వస్తోంది. మొదట ఆయన మనవడు పాఠశాలలు బాగోలేవని చెబుతున్నాడు. ఇప్పుడు ఆయన మనవరాలు కాలేజీలు కూడా బాగోలేవని చెబుతోంది. పదేళ్లు అధికారంలో ఉండి, మీరు పరిష్కరించలేకపోయిన సమస్యలను మీ సొంత పిల్లలే ఇప్పుడు ఎత్తిచూపుతున్నారు. మీ రాజకీయ ప్రత్యర్థుల పిల్లలు కాలేజీల్లో ఏం చేస్తున్నారో గమనించడం, మా ఫోన్లను ట్యాప్ చేయడంపై దృష్టి పెట్టడం బదులు, మీ సొంత పిల్లలు చెబుతున్న విషయాలను మీరు వినాల్సింది. ఇక మరో అద్భుతమైన మాట: భారత్ కంటే శ్రీలంక గొప్పదట!. లంకను చూసి భారత్ కంటే గొప్పదని చెప్పేది రావణాసురుడే. రామభక్తులు ఎప్పటికీ తమ మాతృభూమి గురించి ఇంత అవమానకరంగా మాట్లాడరు' అని బండి సంజయ్ అన్నారు.నాకు ఎల్లప్పుడూ నేషనే ఫస్ట్..'భారత్‌లో అధికారాన్ని కోరుకుంటారని, ఇక్కడి ప్రజాధనంపై నియంత్రణ కావాలని కోరుకుంటారు. కానీ దేశాన్ని ప్రశంసించే విషయానికి వచ్చేసరికి, ఇతర దేశాలన్నీ గొప్పగా కనిపిస్తాయి. ఒకవైపు కాంగ్రెస్ వందేమాతరం పాడటం ఆపాలని కోరుతోంది. మన ఇంజినీర్లను 'క్రిమినల్ వేస్ట్' అంటూ అవమానిస్తోంది. మరోవైపు బీఆర్ఎస్ భారత్‌లో మంచి కాలేజీలు లేవని, ఇతర దేశాలు భారత్ కంటే మెరుగ్గా ఉన్నాయని చెబుతోంది. అలాంటి వాళ్లు నేను నా చెమటను త్రివర్ణ కండువాతో తుడుచుకున్నానని నా దేశభక్తిని ప్రశ్నిస్తున్నారు!. నా చివరి శ్వాస వరకు కాషాయ జెండాను, త్రివర్ణ పతాకాన్ని గర్వంగా ధరిస్తాను. ఈ దేశం నా చెమటను చూసింది. భారత్‌కు ఎప్పుడైనా అవసరమైతే నా రక్తాన్ని కూడా ఇస్తాను. మీరు నన్ను వెయ్యిసార్లు ప్రశ్నించినా, 'భారత్ మాతా కీ జై' అంటా. మీరు ఎప్పటికీ నన్ను అర్థం చేసుకోలేరు. మీకు దేశభక్తి ఒక చర్చ కావచ్చు. నాకు మాత్రం అది జీవితాంతం నమ్మిన సిద్ధాంతం. నాకు ఎల్లప్పుడూ నేషనే ఫస్ట్' అని బండి సంజయ్ పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రా? మంత్రగాడా?
## చంటి క్రాంతి కిరణ్ తీవ్ర ఆగ్రహం



హైదరాబాద్, ఆగస్టు 16 :సంగారెడ్డి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలు, కరవు, సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడకుండా ప్రతిపక్ష నేతలపై వ్యక్తిగత విమర్శలు చేయడమేంటని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రా? మంత్రగాడా అని నిలదీశారు.కేసీఆర్‌ను పశుపతిలా ఫామ్‌హౌస్‌లో బంధించానని గతంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను చంటి క్రాంతికిరణ్ గుర్తుచేశారు. ఏ క్షుద్ర విద్య నేర్చుకుని ఆయన్ను బంధించారో చెప్పాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. హరీశ్‌రావు తిరిగిన ఆలయాలనే పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డి తిరిగారని అన్నారు. అలా అని రేవంత్ రెడ్డి క్షుద్రపూజలు చేసి ముఖ్యమంత్రి అయ్యారని ఎప్పుడైనా అన్నామా అని నిలదీశారు. రేవంత్‌రెడ్డి కామాఖ్య ఆలయానికి ఎందుకు వెళ్లారో అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో కరువును ఎలా ఎదుర్కోవాలో ఆలోచించకుండా క్షుద్ర పూజలంటూ కల్లిబొల్లి మాటలు చెబుతున్నారని విమర్శించారు. సంగమేశ్వర-బసవేశ్వర ప్రాజెక్టుపై సంగారెడ్డిలో సీఎం ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. నిత్యం ప్రజల్లో ఉండే హరీశ్‌రావును పిచ్చి ఆరోపణలతో దెబ్బతీయాలని చూస్తున్నా అది సాధ్యం కాదన్నారు

# బీసీ కులగణనపై మాట మార్చిన మోదీ.



హైదరాబాద్ :బీసీ కులగణన విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట మార్చి బీసీలను మోసం చేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. బీసీ కులాల లెక్కలను శాస్త్రీయంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌ను వెంటనే సవరించి బీసీ కులగణనకు స్పష్టమైన విధానం ప్రకటించాలని కోరారు.ఏప్రిల్ 1, 2025న ఢిల్లీలో జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో తదుపరి జనగణనలో బీసీ కులగణన చేపడతామని నిర్ణయించి, ప్రధాని మోదీ స్వయంగా ప్రకటించారని శ్రీనివాస్‌గౌడ్ గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం జరుగుతున్న జనగణనలో బీసీల కులాల వివరాలను సేకరించడంపై కేంద్రం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని విమర్శించారు.ఏప్రిల్ 2026 నుంచి మొదటి దశ జనగణనలో కుటుంబాల లెక్కింపు చేపట్టిన సమయంలో ఓబీసీ కుటుంబాలను కూడా లెక్కించాలని బీసీ సంఘాలు డిమాండ్ చేసినా కేంద్రం పట్టించుకోలేదని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలతోపాటు ఓబీసీ కుటుంబాల వివరాలను కూడా సేకరించాలని ప్రతిపక్షాలు పార్లమెంటులో డిమాండ్ చేసినప్పుడు రెండో దశలో బీసీ కులగణన చేపడతామని కేంద్రం హామీ ఇచ్చిందని తెలిపారు. అయితే ఆగస్టు 14న కేంద్రం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో 40 ప్రశ్నలు పొందుపరిచినా.. ఎస్సీ, ఎస్టీలకు చెందిన కులం వివరాలు అడిగే విధానం ఉన్నప్పటికీ ఓబీసీలకు సంబంధించి 'మీరు ఓబీసీనా? అయితే ఏ కులం?' అనే ప్రశ్నను చేర్చలేదని ఆయన పేర్కొన్నారు.బీసీ జాబితాను ప్రకటించకుండా, ప్రతి కులానికి ప్రత్యేకమైన యూనిక్ నంబర్ కేటాయించకుండా బీసీ కులాల లెక్కలను ఏ విధంగా సేకరిస్తారో కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ, బిహార్‌లో జరిగిన కులగణన విధానాలను కేంద్రం నమూనాగా తీసుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఇతర అగ్రకులాల జాబితాలను విడుదల చేసి.. ప్రతి కులానికి ప్రత్యేక కోడ్ కేటాయించి శాస్త్రీయ పద్ధతిలో కులగణన నిర్వహించాలని సూచించారు.

# కల్తీకి చెక్ పెట్టేలా కొత్తగా టీజీ సేఫ్ - ఫుడ్‌సేఫ్టీ, డ్రగ్స్ కంట్రోల్ శాఖల విలీనం



హైదరాబాద్ : తెలంగాణలో ఫుడ్ సేఫ్టీ, డ్రగ్స్ కంట్రోల్ వ్యవ స్థలో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఆహా ర కల్తీ, డ్రగ్స్ వ్యాపారంపై ఉక్కుపాదం మోపు తామని స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన మేరకు తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ - టీజీ సేఫ్‌ను ఏర్పా టు చేసింది.టీజీ-సేఫ్ కమిషనర్‌గా అవినాష్ మొహంతి : ఫుడ్ సేఫ్టీ, డ్రగ్ కంట్రోల్ అడ్మిని స్ట్రేషన్‌ను విలీనం చేసి టీజీ-సేఫ్‌ను ఏర్పాటు చేసిన ప్రభుత్వం, ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం డైరెక్టర్ జనరల్, డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌గా బాధ్యతలు నిర్వహిసు _న్న అవినాష్ మొహంతిని టీజీ-సేఫ్ కమిషన ర్‌గా నియమించింది. ఫుడ్ సేఫ్టీ స్టాండ్ యాక్ట్-2026 ప్రకారం టీజీ-సేఫ్ కమిషనర్ అధికారాలు, విధులు నిర్వహించనున్నారు. ఫుడ్ సేఫ్టీ ఉల్లంఘనలపై మరింత సమన్వయంతో చర్యలు తీసుకునే దిశలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం తెలిపింది.ఆహార కల్తీలకు అడ్డుకట్ట : తెలంగాణ రాష్ట్రంలో నకిలీ, నాణ్యత లేని మందుల అక్రమ రవాణా, విక్రయాలు, హోటళ్లు, దుకాణాల్లో జరిగే ఆహార కల్తీలకు టీజీ సేఫ్ అడ్డుకుంటోంది. టీజీ సేఫ్ పరిధిలో డ్రగ్ అడ్మినిస్ట్రేషన్, ఫుడ్ సేఫ్టీతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్, లీగల్ విభాగాలు సమన్వయంతో పనిచేస్తాయి.హెచ్? ఫాస్ట్?తో పాటు టీజీ సేఫ్! : అధికార యంత్రాంగం ఎన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నా ఆహార కల్తీ ఆగడం లేదు. ఇంట్లో వండే ఆహార పదార్థాలే కాదు హోటళ్లలో కూడా కల్తీ బయట పడుతోంది. ఇటీవల కొన్ని హోటళ్లలో నాలుగైదు రోజులుగా నిల్వ చేసిన మటన్, చికెన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీటన్నింటికీ ప్రజల నిర్లక్ష్యం కూడా కొంత కారణం అవుతోంది. ఇటీవల హైదరాబాద్ కాటేదాన్ కేంద్రంగా సాగుతున్న మసాలాల కల్తీ రాకెట్‌ను హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైలెన్స్ టీం బయటపెట్టింది. హైదరాబాద్‌కు చెందిన ముగ్గురు ప్రధాన నిందితులను అరెస్టు చేసి, ఏకంగా 25,300 కిలోల కల్తీ మసాలా దినుసులను స్వాధీనం చేసుకుంది. హైదరాబాద్ నగరంలో పుట్టగొడుగుల్లా కల్తీ ఆహారం పదార్థాల తయారీ కేంద్రాలు వెలిశాయని వీటిపై ఉక్కుపాదం మోపేందుకే సీపీ సజ్జనార్ సూచనతో 'హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైలెన్స్ టీమ్' (ఎ-ఖీూూ) ఏర్పాటు చేశారు. దానితో పాటు టీజీ సేఫ్?ను సైతం ఏర్పాటు చేశారు.ఆహార భద్రతా ప్రమాణాల చట్టం-2006 : స్వాతంత్ర్యం తర్వాత దేశవ్యాప్తంగా ఏకీకృత ఆహార ప్రమాణాలను నిర్దేశించేందుకు ప్రవేశపెట్టిన ఆహార కల్తీ నిరోధక చట్టం-1954 స్థానంలో ప్రవేశపెట్టిన ఆహార కల్తీ నిరోధక చట్టం-2006 ఎఫ్?ఎస్?ఎస్?ఏఐ వంటి సంస్థల ఏర్పాటుకు తోడ్పాటును అందించింది. అధికారులకు తనిఖీలు, నమూనాల సేకరణకు చట్టపరమైన అధికారాల ను ఇచ్చింది. అయితే ప్రస్తుతం ఉన్న సవాళ్లను తట్టుకునేందుకు ఈ చట్ట పరిధి సరిపోవడం లేదు. అందువల్ల ఆహార భద్రతా ప్రమాణాల చట్టం-2006ను యథాతథంగా కొనసాగిస్తూనే సంఘటిత రూపం దాల్చిన తీవ్రమైన కేసుల్లో నేర న్యాయవ్యవస్థను మరింత బలంగా అనుసంధానం చేయాలి. డబ్బులకు ఆశపడి విషపూరిత పదార్థాలను ఆహారంలో కలిపి ప్రజల ప్రాణాలను పణంగా పెట్టే కల్తీదారులను కేవలం నాణ్యతా ప్రమాణాల్లో స్వల్ప లోపాలకు బాధ్యులైన సాధారణ విక్రేతలతో చూడరాదు. అందుకు చట్టాలను పటిష్ఠం చేసి కల్తీదారులకు కఠిన శిక్షలు పడేలా చేయాలి.

# వెల్సన్ కంపెనీ ఆధ్వర్యంలో పోతుగల్ గ్రామంలో మొక్కల పంపిణీ...





**పోతుగల్, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ప్రజావాణి 16,** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత కాలుష్య నివారణ లో భాగంగా గ్రామంలో ఆదివారం గ్రామంలోని ప్రజలకు ఆయా తాండాల ప్రజలకు జిల్లా పరిషత్ ఆవరణలో మొక్కలు పెంచడానికి మొక్కలను పంపిణీ చేశారు, ఈ మొక్కలు జామ, మామిడి, ఉసిరి, నిమ్మ,, నేరేడు కరివేపాకు, వంటి మొక్కలను,గ్రామ ప్రజలకు పంపిణీ చేశారని గ్రామ సర్పంచ్ పామేనా నర్సింలు ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు గ్రామపంచాయతీ నర్సరీ వద్ద మొక్కలు అందుబాటులో ఉంటాయని తెలిపారు ఈ మొక్కలు కొనేవారు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని పోతుగల్ దాని అనుబంధ తాండా ప్రజలకు ఆయన సూచించారు, ఈ మొక్కలను వెల్సన్ కంపెనీ వారు బయటి నర్సరీల నుండి కొనుగోలు చేసి ఒక్కొక్క మొక్క సుమారు 400 రూపాయల నుండి, 500 రూపాయల వరకు ఖర్చు చేసి గ్రామ ప్రజలకు పంపిణీ చేయడం పట్ల గ్రామ సర్పంచ్ పామేనా నర్సింలు వెల్సన్ కంపెనీ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు, ఈ మొక్కలు పంపిణీ చేసిన వెల్సన్ కంపెనీ వారు ప్రతినెల గ్రామాన్ని సంబంధించి వారు అందజేసిన మొక్కలను లబ్ధిదారులు సక్రమంగా పెంచుతున్నారా లేదా అనే విషయాన్ని పరిశీలిస్తారని పేర్కొన్నారు,

# అవ్వ నవ్విపోదురు గాక...!

- 15 రోజుల క్రితం పెద్ద ఎత్తున ఫిర్యాదులు...?
- అంతలోనే ఉత్తమ సేవా పురస్కారంతో సత్కారం పొందిన ఆ డి ఎం హెచ్ ఓ....!
- నిబంధనలకు పాతర.. దర్జాగా సేవ పురస్కారం...?
- ఎంపికలోను ప్రభుత్వ నిబంధనలు దర్జాగా ఉల్లంఘనలు
- సూర్యాపేట డిఎంహెచ్ఓ కు సేవాపురస్కారం పై వెల్లువెత్తుతున్న నిరసనలు...?
- మన సమగ్ర ప్రజావాణి కథనం...3

**మన ప్రజావాణి నెట్వర్కింగ్ విభాగం (హైదరాబాద్)** తెలంగాణలోని వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు అధికారులకు ప్రతి సంవత్సరం జనవరి 26 ఆగస్టు 15 సందర్భంగా వివిధ శాఖల్లో ప్రభుత్వ లక్ష్యాలు నెరవేర్చి ఉద్యోగులను సమన్వయం చేసుకుంటూ ఫిర్యాదులు లేకుండా ప్రభుత్వ సేవ చేస్తున్న ఉద్యోగులకు సిబ్బందికి అధికారులకు ఉత్తమ సేవ పుష్కారాలు అందించి ఆయా జిల్లాలోని కలెక్టర్ లేదా మంత్రులు ఎమ్మెల్యేలతో సత్కారం చేసి గుర్తింపునిస్తారు. కానీ సూర్యాపేట జిల్లాలో జూలై 31 వ తారీఖున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్వో) ఉద్యోగులు సిబ్బందిపై ప్రధానంగా మహిళ ఉద్యోగులపై ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ వెకిలి మాటలు ద్వంద పదాలతో వేధిస్తున్నట్లు సాక్షాత్తు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో స్పందించిన కలెక్టర్ షీల్డ్ కవర్లో తమ ఫిర్యాదులను అందించాలని కోరడంతో సుమారు 17 మంది జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు చెందిన అది కూడా జిల్లా కేంద్రానికి చెందిన ఉద్యోగులు ఫీల్డ్ కవర్లో ఫిర్యాదులు చేసి పట్టుమని 15 రోజులు కూడా గడవకముందే సదరు జిల్లా స్థాయి అధికారికి ఉత్తమ సేవ పురస్కారం స్వాతంత్ర దినోత్సవం నాడు అందించడం ఉమ్మడి నల్గొండ జిల్లాలో సంచలనంగా మారింది. సదరు వైద్యాధికారి సూర్యాపేట జిల్లా మొదలు ఉమ్మడి నల్గొండ జిల్లాలో విధులు నిర్వహించిన సందర్భంలో మహబూబాద్ ఖమ్మం లోను విమర్శలు ఆరోపణలు ఎదుర్కొన్నట్లు సమాచారం.




అయినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో ఎటువంటి చర్యలు తీసుకోకపోగా నేటి ప్రజా ప్రభుత్వ హయాంలో కూడా సదరు అధికారి ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతుందని పలువురు జిల్లా ప్రజలు ఉద్యోగులు బహిరంగంగా మండిపడుతున్నారు. ప్రధానంగా ఆయా జిల్లాలోని శాఖల అధికారులు ఉద్యోగులు సిబ్బంది సేవలను గుర్తించేందుకుగాను అందిన పేర్ల మేరకు జిల్లా కలెక్టర్ అధ్యక్షుడిగా వివిధ శాఖల అధికారులు సిబ్బంది గతంలో అత్యుత్తమ ప్రతిభాపాటవాలు సేవలు అందించిన వారు సెలక్షన్ కమిటీలో ఉంటారని పలువురు జిల్లా స్థాయి అధికారులే అంగీకరిస్తున్న వేళ వేధింపులు లాంటి ఫిర్యాదులు పెద్ద ఎత్తున అందినప్పటికీ అవేమీ పట్టించుకోకుండా ఉత్తమ సేవా పురస్కారం అందించడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం అంటూ మరికొందరు ఉద్యోగులు జిల్లా ప్రజలు హక్కుల సంఘాల కార్యకర్తలు సామాజిక కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా వైద్య ఆరోగ్యశాఖలో సేవా పురస్కారాలకు ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చటం టీకాలు సమర్థవంతంగా పూర్తి చేయటం ఉద్యోగుల మధ్య సమన్వయంతో చక్కని పరిపాలన రికార్డులు కలిగిన అధికారులను ఉద్యోగులను సేవా పురస్కారాలకు ఎంపిక చేస్తారని కానీ అనేక ఫిర్యాదులు ఉన్నప్పటికీ పెద్దగా పట్టించుకోకుండా జిల్లా కలెక్టర్ సమక్షంలో సేవా పురస్కారం పొందటం విశేషం. సేవా పురస్కారాలను అందించే క్రమంలో ప్రభుత్వ నిబంధనలను నామ్స్ ను పక్కన పెట్టినట్లు బహిరంగంగా విమర్శలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ ప్రభుత్వం స్పందించి అందిన ఫిర్యాదుల మేరకు నిష్పక్షపాతంగా విచారణ చేసి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న సూర్యాపేట జిల్లా వైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలని పలువురు బాధితులు ఉద్యోగులు జిల్లా ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## నవ్విపోదురుగాక...



## ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రజావాణి ప్రకంపనలు...!




**మరికొన్ని "సమగ్ర" వివరాలతో... రేపటి కథనం..4లో వేచి చూడండి...!**

## మాజీ సర్పంచ్ మృతదేహానికి నివాళులర్పించిన కంఠారెడ్డి . తిరుపతి రెడ్డి





**మెదక్ జిల్లా బ్యూరో ప్రజావాణి ఆగస్టు 16** నిజాంపేట మండలంలోని చల్మెడ గ్రామ మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి మృతదేహానికి బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పూల మాలలేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుతున్నాను అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పీపుల్ సార్ ఉద్యమంలో పనిచేసిన కాలంలో పేద ప్రజల కోసం న్యాయం జరిగే వరకు పోరాటం చేసిన వ్యక్తి అని ఆయన చేసిన ఎన్నో పనులు నేడు కంటికి కనిపిస్తున్నాయన్నారు. చల్మెడ సర్పంచ్ గా గెలిచిన తర్వాత గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాడని ఆయన మృతి తీరని లోటు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట గ్రామ అధ్యక్షులు సిహెచ్ నాగరాజు, మండల యూత్ అధ్యక్షులు మావురం రాజు,మెదక్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కసిరెడ్డి. మాణిక్ రెడ్డి , సతీష్ రావు గంజి. నవీన్ చల్మెడ కిష్టా గౌడ్, రెడ్డి శెట్టి రవీందర్, పంపరి నగేష్, బన్నీ గౌడు, వినయ్, ప్రశాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అటల్ బిహారీ వాజపేయికి బీజేపీ నేతల ఘన నివాళి



**భిక్కనూర్,ఆగస్టు16 ( ప్రజావాణి ):** భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక సభ్యులు, మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా భిక్కనూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు అటల్ బిహారీ వాజపేయి దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. దేశాభివృద్ధికి, సుపరిపాలనకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు అత్తెల్లి తిరుమలేశ్, పొన్నాల రంజిత్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, లక్ష్మీదేవిపల్లి సర్పంచ్ లింగారెడ్డి, మహేందర్ రెడ్డి, పుట్నాల పవన్, సందీప్, హరీష్, దప్పు శ్రీను, సాయిరెడ్డి, రాజిరెడ్డి, సాము మహేందర్ రెడ్డి తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.ం

## చెన్నారావుపేటలో 'బోనాల' పండుగ: ఆచారాల మెరుపు.. ఐక్యతకు గెలుపు!

**చెన్నారావుపేట ఆగస్టు 16 ప్రజావాణి**చెన్నారావుపేట మండల కేంద్రంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల జాతర అత్యంత వైభవంగా, కన్నులపండువగా జరిగింది. ఉదయం నుంచే ఊరంతా మంగళవాయిద్యాల శబ్దాలు, వేపమండల పరిమళాలు, భక్తుల సందడితో పండుగ శోభ సంతరించుకుంది. ఊరేగింపుగా బయల్దేరిన మంగళహారతులు గ్రామ ఆడపడుచులు సాంప్రదాయ బద్ధంగా పట్టువస్త్రాలు ధరించి, నైవేద్యాలతో కూడిన బోనాలను తలపై ఎత్తుకొని పోచమ్మ ఆలయానికి తరలివెళ్లారు. ఊరేగింపులో డప్పు చప్పుళ్లు, పోతురాజుల వీరంగాలు, శివసత్తుల సిగాలు భక్తులను మైమరిపించాయి. ఆలయానికి చేరుకున్న మహిళలు అమ్మవారికి బోనం నైవేద్యం సమర్పించి, పట్టుచీరలు, ఒడిబియ్యం పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామాన్ని ఆయురారోగ్యాలతో కాపాడాలని వేడుకున్నారు. ఈ బోనాల జాతరలో గ్రామ శతాబ్దాల ఆచారం, వినూత్న శైలి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ?మట్టి పవిత్రత, వేపమండల శోభ ప్లాస్టిక్, స్టీలు పాత్రలను పక్కనపెట్టి, గ్రామంలోని ప్రతీ ఇంట్లో మట్టి కుండలనే బోనాలుగా అలంకరించారు. కుండలపై పసుపు, కుంకుమల దిద్దులు, ఉపరితలాన వెలిగే దిపాలు విశ్వాసానికి ప్రతీకగా నిలిచాయి. పూర్వీకుల కాలం నాటి పద్ధతిలోనే బెల్లం పరమాన్నం, వంటకాలను అత్యంత నియమనిష్ఠలతో తయారుచేసి అమ్మవారికి సమర్పించారు .కులమతాలకు అతీతంగా ఊరంతా ఒక్కటై ఈ పండుగను జరుపుకోవడం చెన్నారావుపేట ప్రత్యేకత.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

- ప్రతి సోమవారం బూర్గంపాడు ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి నిర్వహణ.
- సర్పంచ్ వరస. మంగమ్మ



**బూర్గంపాడు మండలం, ఆగస్టు 17,. (ప్రజావాణి): న్యూస్** ప్రజల సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందేందుకు ప్రతి సోమవారం బూర్గంపాడు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉప్పుసాక గ్రామ సర్పంచ్ వరస. మంగమ్మ కోరారు. భూ సమస్యలు, పట్టాదారు పాస్‌బుక్‌లు, భూ రికార్డుల సమస్యలు, గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, ఇండ్ల సమస్య, డ్రైనేజీ, వీధి దీపాలు, విద్యుత్, పింఛన్లు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలను కూడా ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రాల రూపంలో అందజేయవచ్చని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రజావాణి వేదికను ఉపయోగించుకోవాలని, సంబంధిత శాఖల అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారం పొందాలని సర్పంచ్ సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రజావాణి ఒక చక్కటి అవకాశమని, ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కూడా తగిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో పేదింటికల నిజమైన వేళ...



**పోతుగల్, ప్రజావాణి ఆగస్టు 16,**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ పెద్ద తండాలో కేతావత్ మంగమ్మ, కేత వత్తు నరేందర్ గారి ఇందిరమ్మ, నూతన ఇంటి గృహప్రవేశానికి గ్రామ సర్పంచ్ పామెన నర్సింలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు, గ్రామ సర్పంచ్ పామేనా నర్సింలు, కేతావత్ మంగమ్మకు నా నరేందర్ కు,గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కావలి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కేతావత్ రవీందర్ నాయక్, పీరంపల్లి యాదయ్య, గ్రామ ఉపసర్పంచ్ నేరెట్ల రాజు, జమల్పూరి సురేష్, నాగర్ కుంట,మహేందర్, కేతావత్ బాల్య నాయక్, కేతావత్ కిషన్ నాయక్,, కేతావత్ కిరణ్ నాయక్, గ్రామ ఇంటి ఇందిరమ్మ సభ్యులు ఒగ్గు నరేష్, షాబాద్ మల్లేష్, వార్డు సభ్యులు కుమ్మరి చంద్రశేఖర్, మూడవత్ గోపాల్ ఇస్లావత్ తారా సింగ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పట్టణాభివృద్ధికి ప్రభుత్వం భారీ ప్రణాళికలు
## రూ.5,940 కోట్ల విలువైన ప్రాజెక్టులు కేంద్రానికి ప్రతిపాదన

ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూడీఎఫ్?) రెండో విడత కింద ఏకంగా రూ.5,940 కోట్ల విలువైన ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించింది. నాలుగు ప్రధాన నగరాలతో పాటు 59 పురపాలక సంఘాల్లో తాగునీరు, డ్రైనేజీ, మురుగునీటి వ్యవస్థలు, పార్కింగ్ తదితర మౌలిక వసతులను మెరుగుపరిచేలా ప్రాజెక్టులు రూపొందించారు.పట్టణాల అభివృద్ధి కి కేంద్రం ప్రకటించిన అర్బన్ ఛాలెంజ్ ఫండ్ పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. రెండో విడతలో భాగంగా రూ.5,940 కోట్లతో చేపట్టనున్న ప్రాజెక్టుల ప్రతిపాదనలను కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖకు పంపింది. ఇప్పటికే దిల్లీలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ ప్రతిపాదనలపై చర్చ జరిగింది. డీపీఆర్‌లు సిద్ధం చేసిన తర్వాత మరోసారి కేంద్రంతో సమావేశం నిర్వహించ నున్నారు.వాటా నిధుల కోసం హడ్కో రుణం:



విజయవాడ, నెల్లూరు, గుంటూరు, రాజమహేంద్రవరంతోపాటు మరో 59 పురపాలక సంఘాల్లో రెండో విడతలో ప్రతిపాదించిన ప్రాజెక్టులకు సమకూర్చాల్సిన వాటా నిధుల కోసం ప్రభుత్వం హడ్కో నుంచి రుణం తీసుకోనుంది. నగరపాలక సంస్థల్లో మున్సిపల్ బాండ్ల ద్వారా నిధులు సమీకరించే అవకాశం ఉంది. హడ్కో రుణం ప్రతిపాదనలు ఆర్థికశాఖ పరిశీలనలో ఉన్నాయి. అనుమతి రాగానే ప్రక్రియ మొదలు కానుంది.4 నగరాల్లో ప్రతిపాదిత ప్రాజెక్టులు: ఈ పథకం కింద ప్రాజెక్టు అంచనా వ్యయంలో 25 శాతం నిధులను కేంద్రం గ్రాంట్‌గా అందించనుంది. మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం, పురపాలక సంస్థలు సమకూర్చాల్సి ఉంటుంది. రెండో విడతలో విజయవాడకు భారీగా నిధులు ప్రతిపాదించారు. కీలక ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు రూ.600 కోట్లు, తాగునీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేసేందుకు స్కాడా విధానం అమలుకు మరో రూ.300 కోట్లు ప్రతిపాదించారు.నెల్లూరులో మురుగు నీటిని శుద్ధి చేసి పరిశ్రమలకు వినియోగించేలా రూ.120 కోట్ల ప్రాజెక్టును ప్రతిపాదించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో మురుగునీటి కాలువల నిర్మాణానికి రెండు దశల్లో 130 కోట్ల పనులు చేపట్టాలని నిర్ణయించారు. రాజమహేంద్రవరానికి కూడా పలు కీలక ప్రాజెక్టులు ప్రతిపాదించారు. 20 కోట్లతో పీపీపీ విధానం లో మల్టీలెవెల్ కారు పార్కింగ్, 120 కోట్లతో గోదావరి రివర్‌ఫ్రంట్ అభివృద్ధి చేయనున్నారు. మరో 100 కోట్లతో పీపీపీ విధానంలో కమర్షియల్ హబ్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.గుంటూరులో 300 కోట్లతో భూగర్భ మురుగునీటి వ్యవస్థ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. పీవీకే నాయుడు కూరగాయల మార్కెట్ అభివృద్ధికి 100 కోట్లు, తాగునీటి సరఫరా విభాగంలో స్కాడా వ్యవస్థ ఏర్పాటుకు మరో 100 కోట్లు ప్రతిపాదించారు. అయితే ఈ ప్రాజెక్టులకు రాష్ట్ర వాటా నిధులను సమకూర్చడం కీలకంగా మారింది. ఇందుకోసం హడ్కో నుంచి రుణం తీసుకునే ప్రతిపాదనలను ప్రభుత్వం సిద్ధం చేసింది. నగరపాలక సంస్థల పరిధిలో మున్సిపల్ బాండ్ల సమీకరించే అవకాశాన్ని కూడా పరిశీలిస్తోంది.

# మమ్మల్ని అవమానించొద్దు.. వైసీపీ నేతలపై 2025 డీఎస్సీ ఉపాధ్యాయుల ధ్వజం

**విజయవాడ, ఆగస్టు 16 :** 2025 డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు బం దరు రోడ్డులోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడి యం దగ్గర ఈరోజు (ఆదివారం) ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. ఇందిరా గాంధీ స్టేడియం నుంచి స్వరాజ్ మైదాన్‌లోని అంబేడ్కర్ విగ్ర హం వరకూ టీచర్లు ఈ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో భారీగా ఉపాధ్యాయులు పాలుప ంచుకున్నారు. ఉమ్మడి ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లా నుంచి ఉపాధ్యా యులు భారీగా తరలివచ్చి ఈ ర్యాలీలో పాలొ ్నారు. వైసీపీ నేతల దుష్ప్రచారానికి వ్యతిరే కంగా డీఎస్సీ 2025 టీచర్లు ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. వైసీపీ నేతలు తమను అవమానిస్తున్నారంటూ ఉపాధ్యాయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జగన్ అండ్ కో తమను అవమానించవద్దంటూ ఉపాధ్యాయులు కోరుతున్నారు. తండ్రి చనిపోతే ఆ సానుభూ తితో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సీఎం కాగలిగారని, ఆయనది కారుణ్య నియా మకం కాదా..? అని టీచర్లు ప్రశ్నించారు.



తమవి కారుణ్య నియామకాలు కాదని, తాము కష్టపడి చదువుకుని డీఎస్సీ పరీక్ష రాసి ఉద్యోగం సంపాదించామని ఉపాధ్యాయులు చెబుతున్నారు.'మాది మెగా డీఎస్సీ - దగా ఎస్సీ' కాదని ఉపాధ్యాయులు స్పష్టం చేశారు. వైసీపీ నేతలు తమపై నిందలు వేయడం మానుకోవాలని.. నిజం తెలుసుకోవాలటూ టీచర్లు నినాదాలు చేశారు. పాఠాలతో పాటు గుణపాఠాలు కూడా చెబుతామంటూ ఉపాధ్యాయులు నినాదించారు. 2025 డీఎస్సీ ప్రతిభగల డీఎస్సీ అని టీచర్లు వ్యాఖ్యానించారు.

# బలహీన వర్గాల, రైతుల అభ్యున్నతి కోసం గౌతు లచ్చన్న కృషి చేశారు



**అమరావతి, ఆగస్టు 16 :** సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా, ఆ మహనీయుని స్మృతికి నివాళులు అర్పిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా వారు పోస్టు పెట్టారు.గౌతు లచ్చన్న తెలుగు నేల రాజకీయాలను ప్రభావితం చేశారు: సీఎం చంద్రబాబుదేశానికి స్వాతంత్ర్యం రాకముందు, వచ్చిన తర్వాత కూడా తెలుగు నేల రాజకీయాలను సర్దార్ గౌతు లచ్చన్న ప్రభావితం చేశారని సీఎం చంద్రబాబు కొనియాడారు. పార్టీలకు అతీతంగా, బలహీన వర్గాల, రైతుల అభ్యున్నతి కోసం ఆయన తన జీవితమంతా అంకితం చేశారని సీఎం చంద్రబాబు ప్రశంసించారుసర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా, ఆ మహనీయుని స్మృతికి నివాళులు అర్పిస్తున్నానని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. అణగారిన వర్గాలు, బలహీన వర్గాల సంక్షేమానికి గౌతు లచ్చన్న విశేష కృషి చేశారని కొనియాడారు. ఆయన తన జీవితాన్ని రైతులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి అంకితం చేశారని ప్రశంసించారు. గౌతు లచ్చన్న తెలుగు ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని లోకేశ్ పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు - 2025 నాటి ఓటర్ల జాబితాతోనే ఎలక్షన్స్

**:అమరావతి, ఆగస్టు 16 :** స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ముగిసే సమయానికి రాష్ట్రంలో మొత్తం 4,16,27,694 మంది ఓటర్లు నమోదయ్యారు. రాష్ట్ర ఎన్నికల సంఘం (రాజుజ) ఆదేశాల ప్రకారం, రాబోయే మున్సిపల్, పంచాయతీ ఎన్నికల కోసం అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో వార్డుల వారీగా ఫొటోలతో కూడిన తుది ఓటర్ల జాబితాల రూపకల్పన ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. అర్హులైన కొత్త ఓటర్ల నమోదు, మార్పుల చేర్పుల అనంతరం ఈ జాబితాలను అధికారికంగా ప్రచురిస్తున్నారు. 2025 నాటి ఓటర్ల జాబితాతోనే స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు ముమ్మరం చేసింది.అక్టోబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు : స్థానిక సంస్థల ఎన్నికలు ప్రత్యేక సమగ్ర సవరణ () తుది ఓటర్ల జాబితాలకు బదులుగా, 2025 ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఓటర్ల జాబితాల ఆధారంగా నిర్వహించారు. 'తుది జాబితాలు అక్టోబర్ 3న విడుదల కావాల్సి ఉన్నప్పటికీ, వాటిని స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రాతిపదికగా తీసుకోవడం వల్ల ఎన్నికల ప్రక్రియ ఆలస్యం అవుతుందని భావిస్తున్నారు. దీనివల్ల, 2025 నాటి జాబితాలను ఉపయోగించడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆమోదం తెలిపింది. తదనుగుణంగా మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు, నగర పంచాయతీలకు ఫొటోతో కూడిన ఓటర్ల జాబితాలను ప్రచురించేందుకు ఏర్పాట్లు



జరుగుతున్నాయి. అక్టోబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్న ప్రభుత్వ ప్రణాళికకు అనుగుణంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది.21 నుంచి 31వ తేదీ మధ్య పూర్తి : బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన ప్రత్యేక కమిషన్ తన నివేదికను ఈ శుక్రవారమే సమర్పించింది, దీనిపై ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కీలకమైన రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తవడం ఎన్నికలు త్వరలోనే జరగనున్నాయన దానికి సంకేతమని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో, మున్సిపాలిటీల ఓటర్ల జాబితాల ప్రచురణను వచ్చే నెల 3వ తేదీలోపు పూర్తి చేయాలని, అలాగే ఇంకా జాబితాలు సిద్ధం కాని సుమారు యాభై పంచాయతీలకు సంబంధించి ఈ నెల 17వ తేదీలోపు పూర్తి చేయాలని ఎన్నికల సంఘం మున్సిపల్ పరిపాలన డ పట్టణాభివృద్ధి పంచాయతీ రాజ్ శాఖలను ఆదేశించింది. అలాగే, పంచాయతీలలో పోలింగ్ కేంద్రాల ఎంపిక, దానికి సంబంధించిన ప్రక్రియను ఈ నెల 21 నుంచి 31వ తేదీ మధ్య పూర్తి చేయాలని కూడా సూచించింది. అదనపు బ్యాలెట్ బాక్సుల కోసం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఇప్పటికే ఇతర రాష్ట్రాలకు లేఖ రాశారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ, ఇతర సంబంధిత ఏర్పాట్లను 30 నుంచి 45 రోజుల్లో పూర్తి చేయాలని ఎన్నికల సంఘం ప్రణాళిక చేస్తోంది.స్థానిక సంస్థలలో బీసీ (దీజ) రిజర్వేషన్లకు సంబంధించి ప్రత్యేక కమిషన్ సమర్పించిన నివేదికపై ఈ నెల 18న శాసనసభలో చర్చ జరగనుంది. అదే రోజు ఉదయం మంత్రివర్గం ఈ నివేదికకు ఆమోదం తెలపనుంది, ఆ తర్వాత సభలో దీనిపై చర్చ జరుగుతుంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి అసెంబ్లీలో ఒక తీర్మానాన్ని లేదా బిల్లును ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. అలాగే, సోమవారం ప్రారంభం కానున్న నాలుగు రోజుల అసెంబ్లీ సమావేశాల అజెండాపై చర్చించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, అనిత, నాదెండ్ల మనోహర్ మరియు సత్య కుమార్ యాదవ్‌లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.బీసీలకు రిజర్వేష న్‌పై 18న అసెంబ్లీలో చర్చ : సమావేశాల మొదటి రోజైన 17నడీఎస్సీ (ఱూజ) నియామక ప్రక్రియ, ఎల్?నినో ప్రభావం, వ్యవసాయ రంగంపై చర్చలు జరగనున్నాయి. రాష్ట్రంపై ఎల్?నినో వల్ల కలిగే దుష్ప్రభావాలు, వర్షపాత లోపం, తాగునీటి కొరత మరియు ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వంటి అంశాలు ఇందులో ఉంటాయి. రెండవ రోజు బీసీ రిజర్వేషన్లపై దృష్టి సారిస్తారు. మూడవ రోజు ప్రధానంగా వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 నియామక ప్రక్రియలోని అక్రమాలు, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిసమర్పించిన నివేదికపై ఈ నెల 18న రక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై చర్చిస్తారు. నాలుగవ రోజు 'సూపర్-6' పథకాల అమలు, రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం వంటి అంశాలపై చర్చలు జరిగే అవకాశం ఉంది. గవర్నర్ కోటాలోని రెండు ఖాళీ ఎమ్మెల్సీ (మీజ) స్థానాల భర్తీపై కూడా మంత్రివర్గ సమావేశంలో చర్చ జరగవచ్చు. సీనియర్ టీడీపీ నేత వర్ల రామయ్య, రాయలసీమ ప్రాంతానికి చెందిన ఒక బీసీ నేతను ఈ పదవులకు నియమించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు యోచిస్తున్నట్లు సమాచారం.

# వైసీపీ తీరుపై బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ధ్వజం

విశాఖపట్నం, ఆగస్టు 16: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యవహార శైలిపై, అసెంబ్లీని బహిష్కరిస్తున్న ఆ పార్టీ ఎమ్మెల్యే తీరుపై బీజేపీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్‌ను ఎవరో పక్కత్రోవ పట్టిస్తున్నారని, అసెంబ్లీకి రాకుండా ఇంట్లో కూర్చొని కలలు కనవద్దని హితవు పలికారు.విశాఖలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శాసనసభకు హాజరుకాని వైసీపీ ఎమ్మెల్యేలకు రానున్న 2029 ఎన్నికలలో ప్రజలు ఎలా ఓటు వేస్తారని ప్రశ్నించారు. 11 మంది ఎమ్మెల్యేలను గెలిపించిన ప్రజలను వైసీపీ అవమానపరుస్తోందని, అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు ప్రజలు వేసిన ఓటు వృధా అవుతోందని విష్ణు కుమార్ రాజు వ్యాఖ్యానించారు. శాసనసభలో తమకు సమయం ఇవ్వరంటూ జగన్ చేస్తున్న ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని కోరారు

'వైసీపీ ఎమ్మెల్యేలు సభకు వస్తే మాట్లాడేందుకు మా సమయాన్ని కూడా ఇస్తాము. వారు వెంటనే అసెంబ్లీకి వచ్చి 22ఏ భూ సమస్యలు, మెగా డీఎస్సీ అక్రమాలపై చర్చించాలి' అని డిమాండ్ చేశారు. వైసీపీ ఎమ్మెల్యేలు సభకు వెళ్లేలా ఆ పార్టీ శ్రేణులే ధర్నాలు చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో వైసీపీకి



ఓటేసే ముందు ప్రజలు ఆలోచించాలని సూచించారు.విశాఖ ఎయిర్‌పోర్ట్‌పై సర్కార్ దృష్టి సారించాలి:మరోవైపు విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో సేవలు నిలిచిపోవడంపై విష్ణుకుమార్ రాజు భావోద్వేగానికి గురయ్యారు. గత 40 ఏళ్లుగా ఈ విమానాశ్రయ సేవలను పొందుతున్నానని, ఒక శకం ముగిసిపోవడం బాధాకర మన్నారు. చిట్టచివరి విమానంలో తాను విజ యవాడ వెళ్తున్నట్లు తెలిపారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి కోస్టల్ కారిడార్ రోడ్డు, రవాణా సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చేంతవర కు విశాఖ నుంచే విజయవాడ, హైదరాబాద్, తిరుపతి వంటి ప్రాంతాలకు డొమెస్టిక్ విమాన సర్వీసులు కొనసాగించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# ఏనుగుల సంచారం.. ప్రజలను అప్రమత్తం చేయండి:

**చిత్తూరు జిల్లా, ఆగస్టు 16 :** చిత్తూరు జిల్లాల్లోని చంద్రగిరి సమీప ప్రాంతాల్లో ఏనుగుల సం చారం నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయా లని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంబంధిత అధికారులను ఆదేశించా రు. అటవీ ప్రాంతాలకు సమీపంలోని గ్రామా ల్లో ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఏనుగుల కదలికలను నిరంతరం పర్యవేక్షిం చేందుకు డ్రోన్లను వినియోగించాలని, అటవీ సమీప గ్రామాల్లో రాత్రివేళ గస్తీని మరింత పెంచాలని అధికారులకు స్పష్టం చేశారు. ఏను గులను రెచ్చగొట్టకుండా, వాటికి ఆటంకం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. అదే సమయంలో ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.



చంద్రగిరి పరిసర గ్రామాల్లో ఏనుగుల సంచా రంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో అధికారులు తక్షణమే స్పందించేలా చర్యలు చేపట్టాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. అటవీ సమీప ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని తెలిపారు. ఏనుగులు కనిపిస్తే వాటికి దూరంగా ఉండి అధికారులకు సమా చారం పవన్ కల్యాణ్ మార్గనిర్దేశం చేశారు.

# జాతీయజెండాను ఎగురవేసేందుకు కూడా జగన్‌కు తీరిక లేదా

**అమరావతి :** వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు జాతీయ జెండాను ఎగురవేసే ందుకు కూడా తీరిక లేదని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు విమర్శిం చారు. ఆదివారం ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధతో కలిసి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశమంతా 80వ స్వాంత్ర్య వేడుకలను ఘనంగా జరుపుకుంటే జగన్ మాత్రం జెండాను ఎగురవేయడానికి బద్ధకించారని ఆరోపించారు. ఆస్పత్రి బెడ్‌పై ఉన్న సీతారావమ్మ అనే వృద్ధురాలు జెండా పట్టుకుని దేశభక్తిని చాటారు. ఆమెను చూసి జగన్ సిగ్గుపడాలి. దేశంపై జగన్‌కు ఉన్న చిత్తశుద్ధికి జెండా ఎగురవేయక పోవడమే నిదర్శనమని దుయ్యబట్టారు.జగన్‌కు జెండా అంటే ఎంత గౌరవమో ఈ సంఘటన చూస్తే తెలుస్తోందని ఆరోపించారు. ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ



మాట్లాడుతూ జెండాను ఎగురవేయడం కంటే తప్పులు చేసి జైల్లో ఉన్న రౌడీలు, గంజాయి బ్యాచ్‌ను పరామర్శించేందుకు జగన్‌కు తీరిక ఉంటుందని విమర్శించారు. జగన్ రాజకీయాలకు అనర్హుడని పేర్కొన్నారు.

# జగన్ అండ్ కో అసెంబ్లీలో మాట్లాడాలి. పారిపోకూడదు. మాధవ్ సెటైర్లు

**విశాఖపట్నం, ఆగస్టు 16 :**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ ఆంధ్రప్ర దేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెగా డీఎస్సీపై వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. (ఆదివారం) విశాఖపట్నంలో మాధవ్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వైసీపీ నేతలు కావాలనే తమ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని ఆగ్రహి ంచారు. వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకపో వడాన్ని తాము ఖండిస్తున్నామని అన్నారు. అసెంబ్లీకి జగన్ రెడ్డి రావాలని ఆహ్వానించారు. ప్రజా సమస్యలపై జగన్ అండ్ కో అసెంబ్లీలో మాట్లాడాలని. పారిపోకూడదని పేర్కొన్నా రు.18న విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం. .బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ విశాఖ పట్నం పర్యటనకు వస్తున్నారని మాధవ్



తెలిపారు. రేపు (సోమవారం) భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఆయన చేరుకుంటారని అన్నారు. విమానాశ్రయం ప్రారంభమైన తరుణంలో తమ జాతీయ అధ్యక్షుడు ఇక్కడకు రావడం సంతోషంగా ఉందని చెప్పుకొచ్చారు. జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన మొదటిసారి విశాఖకు వస్తున్నారని తెలిపారు.నితిన్ నబీన్‌కి ఘనంగా స్వాగత ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. 18వ తేదీన విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీజేపీ నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. ఏపీలో పార్టీ సంస్థాగత నిర్మాణ, రాష్ట్ర ప్రగతిపై ఈ సమావేశంలో చర్చిస్తామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో మోదీ చొరవతో పాటు ఏపీలో అభివృద్ధి, నీటి పారుదల ప్రాజెక్ట్‌లపై తీర్మానాలు ఉంటాయని చెప్పారు.విశాఖపట్నం వేదికగా ఆర్ఎస్ఎస్ సమావేశాలు.. విశాఖపట్న ం వేదికగా ఆర్ఎస్ఎస్ సమావేశాలు జరుగుతా యని మాధవ్ వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మోదీ మనస్సులో ఏపీ ఉందని, ఏపీ ప్రజల్లో మోదీ ఉన్నారని ప్రస్తావిం చారు. మరి కొద్ది రోజుల్లో విశాఖకు గోదావరి జలాలు వస్తాయని వెల్లడించారు. గూగుల్ డేటా సెంటర్ వైజాగ్‌కు వచ్చిందని తెలిపారు. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వేజోన్ ప్రారంభమైం దని చెప్పుకొచ్చారు. త్వరలో కొత్త రైల్వేస్టేషన్, కొత్త రైళ్లు వస్తున్నాయని వెల్లడించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభించామని అన్నారు. స్థానిక సంస్థలకు కూటమి పార్టీలు కలిసికట్టుగా ముందుకు వెళ్తాయన్నారు. విశాఖ ఎయిర్‌పోర్టు శకం ముగిసిపోవడంతో కొంత బాధగా ఉందని చెప్పారు. విశాఖపట్నం ప్రజలకు ఈ విమానాశ్ర యానికి ప్రత్యేక అనుబంధం ఉందని తెలిపారు.. సీఎం చంద్రబాబు ఏపీ అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తున్నారని చెప్పుకొచ్చారు. డేటా సెంటర్లతో తలెత్తే సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాయని అన్నారు. వివరించారు.విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రివైవల్ ప్యాకేజీ ఇచ్చామని మాధవ్ పేర్కొన్నారు.

# మమతా బెనర్జీ సన్నిహితుడి అనుమానాస్పద మృతి



**బెంగాల్ :** బెంగాల్ అసెంబ్లీ మాజీ డిప్యూటీ స్పీకర్, ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఎవీజ నేత ఆశిష్ బెనర్జీ ఆత్మహత్య చేసుకున్నారు. మమతాబెనర్జీకి అత్యంత నమ్మకస్తుడిగా పేరున్న ఆశిష్ బెనర్జీ, బీర్‌భూమ్ జిల్లాలోని రాంపూర్హాత్ పార్టీ కార్యాలయంలో ఉరికి వేలాడుతూ విగతజీవిగా కనిపించారు. తన నివాసానికి చేరువలోనే ఉన్న ఆ టీఎంసీ పార్టీ కార్యాలయంలో ఆశిష్‌బెనర్జీ రాసిన ఆత్మహత్య లేఖ కూడా లభించింది. ఈ ఆత్మహత్య లేఖలో పదవిలో ఉన్నప్పుడు తనపై వచ్చిన అవినీతి ఆరోపణలను ప్రస్తావించినట్లు తెలుస్తోంది. తన మరణానికి ఎవరూ బాధ్యులు కారని బెనర్జీ పేర్కొన్నట్లు, అలాగే రాజకీయా ల్లోకి రావడం పట్ల విచారం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ విషయాన్ని బీర్‌భూవ్ పోలీసులు ధ్రువీకరించారు. అర్ధరాత్రి వరకు ఆయన బాగానే ఉన్నారన్న కుటుంబసభ్యులు ఉదయం స్థానికంగా జాతీయజెండా కూడా ఎగరవేశారని బెనర్జీ కుటుంబసభ్యులు తెలిపా రు. అర్ధరాత్రి వరకు ఆయన బాగానే ఉన్నారని, అప్పటిదాకా అందరితో మాట్లాడారని బెనర్జీ కుటుంబస భ్యులు చెప్పారు. ఉదయం నిద్రలేచిన తర్వాత ఆయన గదిలో లేరని, పార్టీ కార్యాలయానికి వెళ్లి చూడగా సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని కనిపించినట్లు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న రాంపూర్హాత్ పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టానికి తరలించారు. తృణమూల్ నేత మృతి విషయం తెలుసుకున్న పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పార్టీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. డిప్యూటీ స్పీకర్‌గా విధులుకాగా, ఆశిష్ బెనర్జీ రాంపూర్హాట్ నియోజ కవర్గం నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యా రు. 2001 నుంచి 2026 వరకు 25 ఏళ్లపాటు ఆ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. బంగాల్ విద్యా, వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేశారు. 2021లో రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా విధులు నిర్వర్తించారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేత ధ్రువ్ సాహా చేతిలో 24,000కు పైగా ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. బెనర్జీ మృతిపై అనేక అనుమానాలు!అయితే ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత బెనర్జీ క్రియాశీల రాజకీయాల్లో పెద్దగా చురుకుగా కనిపించలేదని పార్టీ వర్గాలు తెలిపాయి. జిల్లా అధ్యక్షుడిగా పార్టీ బలమైన నాయకుడు అనుబ్రత మండల్ ఉన్న సమయంలో బీర్భూమ్‌లో బెనర్జీ ప్రముఖ టీఎంసీ నాయకుడిగా ఉండేవారు. ఈ ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ ఓడిపోయి 15 ఏళ్ల పాలన ముగిసిన తర్వాత బంగాల్ రాజకీయ ముఖచిత్రం గణనీయంగా మారిన తరుణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇప్పటికే అనేక మంది మాజీ టీఎంసీ శాసనస భ్యులు, నాయకులు అవినీతికి సంబంధించిన విచారణలు, అరెస్టులను ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలోనే బెనర్జీ మరణించడం పలు అనుమానాలకు దారి తీస్తోంది. బెనర్జీ ఆత్మహత్య చేసుకున్నారా? ఒకవేళ చేసుకుంటే ఆ తీవ్ర నిర్ణయం తీసుకోవడానికి గల కారణాలు ఏమిటనే దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆయన మరణానికి దారితీసిన కచ్చితమైన పరిస్థితులు ఇంకా తెలియరాలేదని తెలిపారు. పోస్ట్‌మార్టం నివేదిక, లభించిన లేఖలోని వివరాలు ఆయన మరణానికి సంబంధించిన పరిస్థితులపై మరింత స్పష్టతనిస్తాయని భావిస్తున్నారు.

# పాల ఉత్పత్తుల కల్తీపై యూపీ సర్కార్ కఠిన చర్యలు



**ఉత్తర ప్రదేశ్:** ప్రజారోగ్యాన్ని కాపాడే దిశగా యూపీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. పాలు, పాల ఉత్పత్తుల కల్తీకి పాల్పడే సంస్థలను మూసేసి, వాటి లైసెన్స్ రద్దు చేసేందుకు నిర్ణయించింది. ఆహార నాణ్యత నిబంధనలపై ఇటీవల ఎఫ్ఎస్‌డీఏ ఆదేశాలకు అదనంగా మరిన్ని కఠిన చర్యలు తీసుకునేందుకు యోగి సర్కారు నిర్ణయించింది. గతంలో కల్తీ ఉదంతాలు బయటపడిన సందర్భాల్లో ఆయా సంస్థల్లోని శాంపిల్స్ సేకరించి పరీక్షలకు పంపించేవారు. కేసులు నమోదు చేసేవారు. ఇందుకు అదనంగా ఇకపై పాలు, పాల ఉత్పత్తుల్లో హానికారక పదార్థాలు, నిషేధిత కొవ్వు పదార్థాలు ఉన్నట్టు ఆరోపణలు వస్తే ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్-2006 సెక్షన్ 34 ప్రకారం సంబంధిత తయారీ యూనిట్‌లో తక్షణం కార్యకలాపాలను నిలిపివేస్తారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకూ ఆరోపణలు ఎదుర్కొంటున్న సంస్థలు ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకూడదు. ఆయా కేంద్రాల్లోని డెయిరీ ఉత్పత్తులు అన్నిటినీ సీజ్ చేస్తారు. ఇక కల్తీ జరిగినట్టు, హానికారక పదార్థాలు ఉన్నట్టు నిర్ధారణ అయితే నిబంధనల ఉల్లంఘించిన సంస్థల లైసెన్స్‌ను రద్దు చేయడంతో పాటు ఆ బ్రాండ్ ఉత్పత్తుల విక్రయాలపై రాష్ట్రవ్యాప్త నిషేధం విధిస్తారు. పాల విక్రయాలు, పాల ఉత్పత్తుల నాణ్యత కచ్చితంగా నిబంధనలకు అనుగుణంగా ఉండాలని ఫుడ్ సేఫ్టీ కమిషనర్ డా. రోషన్ జేకబ్ స్పష్టం చేశారు.

# ఎల్పీజీ ఉత్పత్తి పెంచండి.. చమురు కంపెనీలకు టార్గెట్ విధించిన కేంద్రం



**న్యూ ఢిల్లీ :** ఇరాన్ యుద్ధం కారణంగా దేశంలో ఎల్పీజీ గ్యాస్ కొరత ఏర్పడిన సంగతి తెలిసిందే. గృహ, ఎల్పీజీ వాణిజ్య సిలిండర్లు లభించడం కష్టమైపోయింది. బ్లాక్ మార్కెట్‌లో డబుల్, ట్రిపుల్ రేట్లు పెట్టి కొనాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ఎల్పీజీ ఉత్పత్తి పెంచాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు దేశంలోని చమురు ఉత్పత్తి, రిఫైనరీ సంస్థలకు ఈ నెల 13న కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎల్పీజీ ఉత్పత్తి పెంచాలని ఆదేశించింది. రోజుకు 63,810 టన్నుల ఎల్పీజీ ఉత్పత్తి చేయాలని దేశంలోని 21 రిఫైనరీలను ఆదేశించింది. ఈ టార్గెట్ చాలా పెద్దది.గత మార్చితో ముగిసిన 2026 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఎల్పీజీ ఉత్పత్తికి ఇది రెట్టింపుకంటే ఎక్కువ. అలాగే, ప్రస్తుతం దేశంలో ఒక రోజు వినియోగమవుతున్న గ్యాస్‌లో 70 శాతం. అయితే, ఇది ఇప్పటికిప్పుడే సాధ్యమయ్యే పరిస్థితి లేదు. ప్రస్తుతం విదేశాల నుంచి చమురు సరఫరా తగినంతగా లేకపోవడే ఇందుకు కారణం. కొద్ది రోజులుగా హార్ముజ్ జలసంధి మూసి ఉండటంతో గల్ఫ్ దేశాల నుంచి వచ్చే ముడి చమురు భారీగా తగ్గింది. ఈ నేపథ్యంలో తగినంత చమురు దిగుమతి జరిగితే, రిఫైనరీ కంపెనీలు ఈ టార్గెట్‌ను అందుకుంటాయి. దేశంలో ఉన్న రిఫైనరీ కంపెనీలలో 18 రిఫైనరీలు ప్రభుత్వం రంగ సంస్థలే.

# 'సీఎం హత్యకు రెడీ' అంటూ ప్రకటించిన వ్యక్తి అరెస్ట్

**గౌహతి, ఆగస్టు16:** తనకు కోటి రూపాయిలు ఇస్తే.. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మను హత్య చేస్తానని.. అందుకు తన సెల్ నంబర్‌ను సంప్రదించాలంటూ ప్రకటన చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి తండ్రి, సోదరుడితోపాటు మరో వ్యక్తిని అరెస్ట్ చేశామని అస్సాం పోలీసులు వెల్లడించారు. మోరిగావ్ జిల్లాలో శనివారం రాత్రి ఈ ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. సీఎం శర్మ హత్యకు సోషల్ మీడియాలో ప్రకటించిన సెల్ నంబర్ ఆధారంగా ఈ కేసు దర్యాప్తు చేపట్టినట్లు వారు వివరించారు. దీనిపై విచారణ చేపట్టగా.. ఆ నంబర్ అబ్దుల్ ముతాలేబ్ పేరు మీద ఉందని అన్నారు. అతడు వృత్తిరీత్యా టైలర్‌గా జీవనంగా సాగిస్తున్నారని పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని గౌహాటిలోని ఖానాపారాలో శుక్రవారం సీఎం హిమంత బిశ్వ శర్మ రాష్ట్ర





ప్రజలను ఉద్దేశించి మీడియాలో లైవ్‌లో ప్రసంగించారు. ఈ సందర్భంగా అస్సాం సీఎంను తాను హత్య చేస్తానని ప్రకటించాడు. అందుకు కోటి రూపాయిలు ఇస్తే ఆ పని చేస్తానని వెల్లడించారు. అందుకు తన సెల్ నంబర్ సంప్రదించాలని సోషల్ మీడియాలో ప్రకటించాడు. అదే సమయంలో పాకిస్థాన్‌ను అనుకూలంగా.. భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశాడు. దీంతో ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. దాంతో భూరగావ్ పోలీసులు రంగంలోకి దిగి.. విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో సెల్ నంబర్ ఆధారంగా దర్యాప్తు చేపట్టి.. అబ్దుల్ ముతాలేబ్‌ను అరెస్ట్ చేశారు. అనంతరం అతడి తండ్రి, సోదరుడితోపాటు మరో వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారందరిని పోలీసులు విచారిస్తున్నారు. ఈ ప్రకటన అబ్దుల్ ముతాలేబ్ ఒక్కరే చేశారా? లేకుంటే.. దీని వెనుక ఎవరైనా ఉన్నారా? అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. సోషల్ మీడియాలో వచ్చిన బెదిరింపు ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతోంలేకుంటే.. దీని వెనుక ఎవరైనా ఉన్నారా? అనే దని పోలీసులు చెప్పారు. ఆ కేసుకు సంబంధించి అందుబాటులో ఉన్న డిజిటల్ ఆధారాలను కూడా పోలీస్ ఉన్నతాధికారులు వివరించారు.

# మాజీ ప్రధాని వాజ్ పేయీకి నివాళులు అర్పించిన ముర్ము, మోదీ



**న్యూ ఢిల్లీ :** భారత మాజీ ప్రధానమంత్రి దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయీ వర్ధంతి సందర్భంగా ఢిల్లీలో ని 'సదైవ్ అటల్' (వాజ్‌పేయీ స్మారక చిహ్నం) వద్ద ఆదివారం ఉదయం పలువురు రాజకీయ ప్రముఖులు నివాళులు అర్పించారు. ఆ కార్య క్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమం త్రి నరేంద్రమోదీ, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృ ష్ణన్‌తో సహా పలువురు ప్రముఖులు పాల్గొని మాజీ ప్రధానికి అంజలి ఘటించారు. 'జీవితం మొత్తం దేశ సేవకై అంకితం చేసిన గొప్పనేత'2018లో ఇదే రోజున తుదిశ్వాస విడిచిన వాజ్‌పేయీని ఈ సందర్భంగా మోదీ స్మరించుకున్నారు. వాజ్‌పేయీ ఒక అసాధారణ రాజనీతిజ్ఞుడు అని అభివర్ణించారు. ఆయన దార్శనికత, నాయకత్వం, సుపరిపాలన, ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధత తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని పేర్కొన్నారు. "అటల్ బిహారీ తన జీవితాన్ని దేశ సేవకు అంకితం చేశారు. ఆయన మాటలు, కృషి తరతరాలకు స్ఫూర్తినిచ్చాయి. ఆయన నాయకత్వం మన దేశాన్ని బలోపేతం చేసింది. సుపరిపాలన, ప్రజా సంక్షేమంపై ఆయనకున్న శ్రద్ధ మనకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా ఉంటుంది" అని మోదీ ఎక్స్?పోస్టులో పేర్కొన్నారు.కార్గిల్ యుద్ధంతో దేశ శక్తిని యావత్ ప్రపంచానికి చాటిచెప్పిన నేతమరోవైపు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా వాజ్‌పేయికి ఘన నివాళు లర్పించారు. దేశ సేవకోసం తన జీవితాన్ని అంకితం చేసిన దేశభక్తుడిగా, రాజకీయవేత్తగా వాజ్?పేయీని గుర్తుచేసుకున్నారు. "మాజీ ప్రధానమంత్రి, బీజేపీ వ్యవస్థాపకుడు, భారతరత్న, పూజ్య అటల్ బిహారీ వాజ్‌పేయి గారి వర్ధంతి సందర్భంగా, ఆయనకు నివాళులు అర్పిస్తున్నాను. వాజ్?పేయీ తన జీవితంలోని ప్రతి క్షణాన్ని దేశ సేవకు అంకితం చేసిన అత్యద్భుతమైన దేశభక్త రాజకీయవేత్త. అణు పరీక్షలు, కార్గిల్ యుద్ధం ద్వారా భారతదేశ శక్తిని యావత్ ప్రపంచానికి చాటిచెప్పారు. అలాగే, విలువలతో కూడిన రాజకీయాలు అంత్యోదయ, సుపరిపాలన అనే ఆశయాలను తొలిసారిగా క్షేత్రస్థాయికి తీసుకువచ్చారు. ఆయన మహోన్నత వ్యక్తిత్వం, నాయకత్వం ప్రతి బీజేపీ కార్యకర్తను దేశ నిర్మాణం వైపు ఎల్లకాలం ప్రేరేపిస్తూనే ఉంటాయి" అని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. కాగా, ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ఢిల్లీ ముఖ్యమ ంత్రి రేఖా గుప్తా వాజ్‌పేయీకి నివాళులర్పిం చేందుకు 'సదైవ్ అటల్' వద్ద హాజర య్యారు. మూడుసార్లు ప్రధానమంత్రిగా సేవలువాక్చాతుర్యం, పార్లమెంటరీ సేవ, రాజనీతిజ్ఞతకు ప్రసిద్ధి చెందిన వాజ్‌పేయి, భారతీయ జనతా పార్టీ(బీజేపీ) వ్యవస్థాపక నాయకుల్లో ఒకరు. పార్టీ రాజకీయ ప్రస్థానాన్ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన ప్రధాన మంత్రిగా ఉన్న కాలంలో, మౌలిక సదుపాయాలు, దౌత్యం, ఆర్థిక విధానం, జాతీయ భద్రత వంటి రంగాల్లో భారతదేశం అనేక రంగాల్లో పరిణామం చెందింది. వాజ్‌పేయీ మూడుసార్లు భారత ప్రధానమంత్రిగా పనిచేశారు. 1996లో ఆయన తొలిసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టగా, అది కేవలం 13 రోజులు మాత్రమే కొనసాగింది. ఆయన 1998 నుంచి 1999 వరకు 11 నెలల పాటు, ఆ తర్వాత 1999 నుంచి 2004 వరకు పూర్తి ఐదేళ్ల పాటు ప్రధానమంత్రిగా పనిచేశారు. వాజ్‌పేయీ ఒక ప్రముఖ హిందీ కవి కూడా. ఆయన తన పార్లమెంటరీ జీవితం, ప్రజా జీవితం కారణంగా రాజకీయ వర్గాలకు అతీతంగా విస్తృతంగా గౌరవం పొందారు. ప్రసిద్ధి చెందిన వాజ్‌పేయి, భారతీయ జనతా దేశానికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా, 2015లో భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నను ఆయనకు ప్రదానం చేశారు. కాగా, వాజ్‌పేయి 93 ఏళ్ల వయసులో 2018 ఆగస్టు 16న కన్నుమూశారు. ఆయన జీవితం, రాజకీయ సేవ, వారసత్వాన్ని స్మరించుకునే సందర్భంగా ఏటా ఆయన వర్ధంతిని పాటిస్తారు.

## వందేమాతరం ఆలాపనపై వివాదం.. సోనియా గాంధీపై పోలీసులకు ఫిర్యాదు




**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో వందేమాతరం ఆలాపనను ఎంపీ సోనియా గాంధీ అడ్డుకున్నారని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ క్రమంలో ఆదివారం కర్ణాటకలోని బీజేపీ నేతలు సీనియర్ నేత సోనియా గాంధీపై ఫిర్యాదు చేశారు. ఉర్వా పోలీస్ స్టేషన్‌లో కంప్లెయింట్ ఇచ్చారు.పంద్రాగస్టు వేడుకల సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేతల తీరు జాతీయ గేయాన్ని అవమానించినట్టుగా ఉందని బీజేపీ ఆరోపిస్తోంది. ఇందుకు సంబంధించిన వీడియో కూడా వైరల్‌గా మారింది. జాతీయ గేయం ఆలాపన సందర్భంగా ఖర్గే, సోనియా గాంధీలు అసౌకర్యంగా ఉన్నట్టు వీడియోలో స్పష్టంగా కనిపిస్తోందని బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ విమర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుల తీరు దురదృష్టకరమని బీజేపీ నేత షహనవాజ్ హుస్సేన్ అన్నారు. గేయ ఆలాపనకు అడ్డుపడే ప్రయత్నం జరిగినట్టు కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ నాయకత్వం కావాలనే జాతీయ గేయాన్ని అవమానించిందని ఢిల్లీ మంత్రి కపిల్ మిశ్రా ఆగ్రహం వ్యక్తం చేశారు.బీజేపీ ఆరోపణలను కాంగ్రెస్ తోసిపుచ్చింది. ఆలాపన సజావుగా సాగుతోందా? లేదా? అనే విషయాన్ని సోనియా గాంధీ చెక్ చేశారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. బీజేపీ ఫిర్యాదు నేపథ్యంలో ఇరు పార్టీల మధ్య వివాదం మరింత ముదిరింది.

# ఒమన్ చర్చలు వేరు.. హోర్ముజ్ తెరవడం వేరు




**టెహ్రాన్, ఆగస్టు 16:** ఒమన్‌తో ఇరాన్ జరుపుతున్న చర్చలు కేవలం సాంకేతికపరమైన నావిగేషన్ మార్గాల ఖరారు కోసమేనని, హోర్ముజ్ జలసంధిని తెరవడానికి దీనికి సంబంధం లేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పష్టం చేశారు. గతంలో ఉపయోగించిన సముద్ర రవాణా మార్గాలు ప్రస్తుతం పనిచేయడం లేదని, అందువల్ల నౌకల రాకపోకల కోసం తాత్కాలికంగా కొత్త రూట్‌ను డిజైన్ చేస్తున్నామని అరాగ్చీ తెలిపారు. ఒమన్‌తో జరుగుతున్న సంప్రదింపులు కేవలం నౌకల రాకపోకల కోసం మార్గాన్ని కేటాయించే సాంకేతిక చర్చలు మాత్రమే.. కొత్త సముద్ర మార్గాన్ని ఏర్పాటు చేసినంత మాత్రాన హోర్ముజ్ జలసంధిని వెంటనే తెరిచినట్లు కాదు. అమెరికా తనపై ఉన్న నిర్దిష్ట నిబంధనలు/షరతులను నెరవేర్చినప్పుడు మాత్రమే ఈ కీలక జలసంధి ద్వారా నౌకల రాకపోకలను పునఃప్రారంభించే అంశాన్ని పరిశీలిస్తామని అరాగ్చీ స్పష్టం చేశారు.

# ప్రసిద్ధి చెందిన వాజ్‌పేయి, భారతీయ జనతా



**న్యూ ఢిల్లీ :** మహిళా రిజర్వేషన్ల అమలుకు సంబంధించిన డీలిమిటేషన్ అనుబంధ బిల్లుకు మద్దతు ఇవ్వాలని ప్రతిపక్షాలకు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన విజ్ఞప్తిపై కాంగ్రెస్ స్పందించింది. ఈ విజ్ఞప్తిని ఒక నాటకంగా అభివర్ణించింది. మోదీ ఏకైక అజెండా మహిళా రిజర్వేషన్ కాదని, తనను తాను కాపాడుకోవడమేనని ఎద్దేవా చేసింది. ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి నీతులు చెప్పడం మానేసి 2029 ఎన్నికల్లో ప్రస్తుత లోక్‌సభ సభ్యుల సంఖ్య ఆధారంగానే మహిళా రిజర్వేషన్ కోటాను అమలు చేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు మీడియా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్) జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు."1993లో 73, 74వ రాజ్యాంగ సవరణ బిల్లులు ఆమోదం పొందాయి. తద్వారా పంచాయతీలు, జిల్లా పరిషత్‌లు, బ్లాక్ పంచాయతీలు, మున్సిపాలిటీలలో మహిళలకు మూడింట ఒక వంతు రిజర్వేషన్లు దక్కాయి. రాజీవ్ గాంధీ మహిళా రిజర్వేషన్ల కోసం కృషి చేశారు. రాజ్యాంగంలో ఈ నిబంధనలను తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. 2023 సెప్టెంబర్‌లో పార్లమెంట్‌లో 'నారీ శక్తి వందన్ అధినియం-2023' బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే గట్టిగా డిమాండ్ చేశారు. లోక్‌సభలోని 543 మంది సభ్యుల సంఖ్య ఆధారంగా మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు పదేపదే కోరుతున్నాయి. ఈ లెక్కన నారీమణులకు 182 సీట్లు కేటాయించాల్సి ఉంటుంది. ఎర్రకోట నుంచి పదేపదే నీతులు బోధించడం, నాటకాలు ఆడడం ప్రధాని మోదీ మానుకోవాలి. 2029లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రస్తుత లోక్‌సభ ఎంపీల సంఖ్య ఆధారంగా మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలి."-- జైరాం రమేశ్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిమహిళా రిజర్వేషన్‌ను డీలిమిటేషన్‌తో ముడిపెట్టడానికే మోదీ ప్రభుత్వం ఆసక్తి చూపిస్తోందని జైరాం రమేశ్ ఆరోపించారు. వర్షాకాల సమావేశాల్లో కూడా డీలిమిటేషన్‌తో కూడిన రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టలేకపోయిందని విమర్శించారు. మోదీ ప్రభుత్వానికి మూడింట రెండొంతుల మెజారిటీ లేదని, భవిష్యత్తులో కూడా అది రాదని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.
నరేంద్ర మోదీ దౌత్యంపై లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ చేసిన విమర్శలను జైరాం రమేశ్ సమర్థించారు. "నేను దీనిని అవమానంగా చూడను. ఇప్పుడు దౌత్యం ఎక్కడ ఉంది? ఇప్పుడు హగ్లోమసీ (అందరినీ కౌగిలించుకోవడం) ఉంది. విదేశీ నాయకులు మోదీకి మంచి స్నేహితులని చూపించడం, చిన్న దేశాలను అవార్డులు, పతకాలు ఇవ్వమని అడుగుతారు. ఇది మన విదేశాంగ విధానానికి మంచిది కాదు. ఇది దేశాన్ని బలహీనపర్చింది. ఇక వ్యక్తులను అప్రతిష్టపాల్జేసే విషయంలో ప్రధానికి ఎవరూ సాటి లేరు. ప్రధానిని ఎవరైనా ప్రశ్నించినా లేదా విమర్శించినా ఆయన బాధితుడిగా మారి రాజకీయాలు చేస్తారు. ఆయన ఇతరులను ప్రశ్నిస్తారు. జోకులు వేస్తారు. అవమానకరమైన మాటలు ఉపయోగిస్తారు. కానీ ఎవరైనా ఆయన్ని ప్రశ్నిస్తే మాత్రం ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తారు" అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.

# ఉదయాన్నే మొబైల్ చెక్ చేసుకునే అలవాటుందా? - నిద్ర లేవగానే తొలి 10 నిమిషాలు కీలకం!



ఉదయం నిద్ర లేవగానే తెలియకుండానే ఫోన్ వైపు చెయ్యి చాచడం ఈ రోజుల్లో అందరికీ ఒక అలవాటుగా మారిపోయింది. కేవలం అలారమ్ ఆపడం కోసమే ఫోన్ చేతిలోకి తీసుకున్నప్పటికీ! ఆ తర్వాత తెలియకుండానే సోషల్ మీడియా స్క్రోలింగ్‌లో మునిగిపోతున్నాం. దీనివల్ల అసలు రోజే ప్రారంభం కాకముందే, మనస్సు రకరకాల ఆలోచనలతో నిండిపోయి తీవ్రమైన ఒత్తిడికి గురవుతోందని నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే ఫోన్‌కే మొదటి ప్రాధాన్యత ఇవ్వడం వల్ల, మన రోజు ఒక నెగెటివ్ ఆలోచనలు, బలహీనమైన మానసిక స్థితితో ప్రారంభమవుతోందట.మంచం దిగకముందే ఫోన్ చూడటం వల్ల మన మానసిక శక్తి తగ్గిపోతుందట. అంతేకాదు, ఆ రోజంతా మనం ఏ పని సరిగ్గా చేయలేమని పేర్కొంది. మనం నిద్రలేవగానే ఒక్కసారిగా వచ్చే సందేశాలు, ఈ మెయిల్?లు, సోషల్ మీడియా అప్?డేట్?లను చూడటం వల్ల శరీరంలో 'కార్టిసాల్' స్థాయిలు పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. మరి, ఈ సమస్యకు పరిష్కారం ఏమిటి? ఈ అలవాటును మార్చుకోవడానికి కొన్ని మార్గాలను సూచిస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!సాధారణంగా నిద్రలేవగానే ఫోన్ చూస్తూ గడపడం వల్ల ఉదయాన్నే కంగారు, ఆందోళన, అనవసరమైన ఆలోచనలు వస్తాయంటున్నారు నిపుణులు. ఈ అలవాటుకు బదులుగా ఉదయపు దినచర్యను మార్చుకోవడం మంచిదట. ఫోన్? చూసే ముందు నీళ్లు తాగడం, బాడీ స్ట్రెచింగ్?, ఆ రోజు పనులను ప్రణాళిక బద్ధంగా చేసుకోవడం వంటి వాటి కోసం ప్రతిరోజూ ఉదయం కేవలం 20 నిమిషాలు కేటాయిస్తే సరిపోతుందని పేర్కొంటున్నారు. ఇలా చేయడం వల్ల కొన్ని వారాల్లోనే మానసికంగా ప్రశాంతత లభిస్తుందట. పనులు క్రమబద్ధంగా సాగుతాయట. అంతేకాదు, పదే పదే ఫోన్ చూడాలనే కోరిక క్రమంగా తగ్గిపోతుందని తెలియజేస్తున్నారు.

చర్మం మెరవాలంటే ఇలా చేస్తే మంచిదంటున్న నిపుణులు!మంచినీరు తాగడం : ఉదయాన్నే ఒక గ్లాసు నీరు తాగడం వల్ల రాత్రంతా శరీరంలో తగ్గిన నీటి శాతం మళ్లీ సమకూరుతుందంటున్నారు నిపుణులు. ఇది మీ రోజును ఒక ఆరోగ్యకరమైన అలవాటుతో ప్రారంభించేలా చేస్తుందట.సూర్యరశ్మి తగలడం : ఉదయం పూట 5 నుంచి 10 నిమిషాల పాపనులను తొందరపాటు లేకుండా ప్రణాళి కాబద్ధంగా చేసుకోవడానికి సహాయపడు తుందని పేర్కొంటున్నారు.డే ప్లాన్ : ప్రతిరోజూ ఉదయాన్నే కృతజ్ఞత కలిగి డటం వల్ల శరీర జీవ గడియారం (సిర్కాడియన్ రిథమ్) మెరుగుపడుతుందంటున్నారు నిపుణులు. ఇది ఎచురుకుదనాన్ని పెంచడమే కాకుండా, రాత్రి పూట మంచి నిద్ర పట్టేలా చేస్తుందట.

శారీరక శ్రమ : ఉదయాన్నే శరీరాన్ని సాగదీయడం, యోగా చేయడం లేదా కాసేపు నడవడం వల్ల రక్తప్రసరణ మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది ఉదయం పూట శరీరం పట్టివేసినట్లు ఉండే సమస్యను తగ్గించడమే కాకుండఫోన్ చూస్తూ గడపడం వల్ల ఉదయాన్నే~, మనస్సుకు ఆనందాన్ని ఇచ్చే 'న్యూరోట్రాన్స్మిటర్ల' ఉత్పత్తిని పెంచుతుందని అంటున్నారు.ధ్యానం లేదా లోతైన శ్వాస : రోజుకు కేవలం 5 నిమిషాల పాటు ప్రశాంతంగా ధ్యానం చేయడం లేదా లోతుగా శ్వాస తీసుకోవడం వల్ల ఒత్తిడి స్థాయిలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నా రు. ఇది రోజంతా కంగారు పడకుండా, పనులను తొందరపాటు లేకుండా ప్రణాళి కాబద్ధంగా చేసుకోవడానికి సహాయపడు తుందని పేర్కొంటున్నారు.డే ప్లాన్ : ప్రతిరోజూ ఉదయాన్నే కృతజ్ఞత కలిగి ఉన్న మూడు విషయాలను లేదా ఆ రోజు చేయాల్సిన మూడు ముఖ్యమైన పనులను డైరీలో రాసుకోవడం వల్ల ఏకాగ్రత పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఇది మిమ్మల్ని అనవసరంగా ఫోన్ స్క్రోలింగ్ చేయక ుండా ఆపడమే కాకుండా, నిర్దిష్టమైన లక్ష్యాలపై దృష్టి పెట్టేలా చేస్తుందని తెలియజేస్తున్నారు.టీ లేదా కాఫీని ఆస్వాదించడం : ఉదయాన్నే తాగే టీ లేదా కాఫీని ఎలాంటి హడావిడి లేకుండా పూర్తిగా ఆస్వాదిస్తూ తాగడం, పక్షుల కిలకిలరావాలను వినడం లేదా మీ అంతరంగాన్ని మీరు గమనించుకోవడం వంటివి ప్రస్తుత క్షణంలో ప్రశాంతంగా జీవించే స్పృహను పెంచుతాయట.ఉదయం లేవగానే ఫోన్ చూసే అలవాటును మార్చుకోవడానికి బెడ్‌రూమ్‌లో సాధారణ అలారం గడియారాన్ని ఉపయోగించడం లేదా ఫోన్‌ను అందుబాటులో లేని చోట ఉంచరోజంతా కంగారు పడకుండా, పనులను తొందరపాటు లేకుండా ప్రణాళి కాబద్ధంగా దం వంటి ఆచరణాత్మక చిట్కాలను నిపుణులు సూచిస్తున్నారు. ఈ అలవాటు ఉదయం నిద్ర లేచిన వెంటనే చేసే మొదటి పని ఫోన్ చూడటం కాకూడదని హెచ్చరిస్తోందట.

ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# రోజ్‌మేరీ వల్ల ఉపయోగాలెన్నో - బొద్దింకలు పారిపోతాయట!



కశ్యప మహర్షి వంశవృక్షం తెలిస్తే ఆశ్చర్యపోతారు- దేవతలు, దైత్యులు, నాగులు, పక్షులు, జంతువులు ఆయన వంశమేనా?

సప్తర్షుల్లో ఒకరైన కశ్యప మహర్షి హిందూ పురాణాల్లో అత్యంత విశిష్టమైన ప్రజాపతిగా ప్రసిద్ధి చెందారు. దేవతలు, దైత్యులు, నాగులు, గరుత్మంతుడు, పక్షులు, జంతువులు తదితర అనేక జీవజాతులు ఆయన వంశంతో ముడిపడి ఉన్నాయని పురాణాలు వివరిస్తాయి. శ్రావణ శుద్ధ చవితి, హస్త నక్షత్రం సందర్భంగా జరుపుకునే కశ్యప మహర్షి జయంతి నేపథ్యంలో ఆయన జననం, వివాహాలు, వంశవృక్షం, కాశ్మీర్‌తో ముడిపడిన కథనాలు, వైఖానస సంప్రదాయంలో ఆయన ప్రాధాన్యం వంటి ఆసక్తికర విశేషాలను ఈ కథనంలో తెలుసుకుందాం.కశ్యప మహర్షి జయంతి ఎప్పుడు?తెలుగు పంచాంగం ప్రకారం, ప్రాచీన ఆధ్యాత్మిక గ్రంథాల ప్రకారం శ్రావణ శుద్ధ చవితి, హస్త నక్షత్రం రోజు కశ్యప మహర్షి జయంతి జరుపుకుంటారు. ఈ ఏడాది ఆగస్టు 16, ఆదివారం శ్రావణ శుద్ధ చవితి, హస్త నక్షత్రం ఉన్నాయి కాబట్టి ఈ రోజునే కశ్యప మహర్షి జయంతి జరుపుకోవాలని పంచాంగకర్తలు సూచిస్తున్నారు. ఈ సందర్భంగా కశ్యప మహర్షి జననం మొదలుకొని ఆయన జీవితంలోని ముఖ్య విశేషాలు తెలుసుకుందాం.

కశ్యప మహర్షి జనన విశేషాలు

సృష్టికర్త బ్రహ్మ దేవుని కుమారుడైన మరీచి మహర్షికి, కర్దమ ప్రజాపతి కుమార్తె అయిన కళకూ జన్మించిన వారే కశ్యపుడు. సంస్కృతంలో 'కశ్యపం' అనగా తాబేలు, కూర్మం అని అర్థం. సృష్టి సమయంలో ఈయన కూర్మ రూపం ధరించడం వల్ల ఆయనకు ఈ పేరు వచ్చింది.వివాహంబ్రహ్మదేవుడు సృష్టిని ప్రారంభించడం కోసం తన మానస పుత్రునిగా మరీచి మహర్షిని సృష్టిస్తాడు. మరీచి మహర్షికి, కర్దమ ప్రజాపతి కుమార్తె అయిన కళకూ జన్మించిన వారే కశ్యపుడు. కశ్యప మహర్షి బ్రహ్మదేవుని ఆదేశం మేరకు సృష్టిని విస్తరించే ప్రయత్నంలో భాగంగా దక్ష ప్రజాపతి సంతానమైన 13 మంది కన్యలను వివాహం చేసుకుంటాడు. వారి పేర్లు దితి, అదితి, వినత, కద్రువ, సురస, అరిష్ట, ఇల, ధనువు, సురభి, చేల, తామ్ర, వశ, ముని మొదలైనవారు. వీరు కాకుండా మరి కొంతమంది భార్యలు కూడా ఉన్నట్లు పురాణాలు చెదుబుతున్నాయి.

కశ్యపుని వంశవృక్షం

సృష్టిని విస్తరించే క్రమంలో భాగంగా కశ్యప మహర్షికి దితి ద్వారా హిరణ్యకశిపుడు, హిరణ్యాక్షుడు మొదలైన దైత్యులు అంటే రాక్షసులు జన్మించగా, అదితి ద్వారా ఇంద్రుడు మొదలైన దేవతలు, ద్వాదశ ఆదిత్యులు జన్మిస్తారు. కశ్యప మహర్షికి అదితి ద్వారా సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు వామనావతారంలో జనించినట్లుగా భాగవతాది గ్రంథాలు తెలుపుతున్నాయి. వినత ద్వారా గరుత్మంతుడు, అరుణుడు జన్మించగా, కద్రువ ద్వారా నాగులు జన్మించాయి. కశ్యపుని ఇతర భార్యలైన దనువు, కాలా, ముని మొదలైన వారి ద్వారా దానవులు, అప్సరసలు, గంధర్వులు జన్మించారు. ఈ విధంగా కశ్యప మహర్షి సంతానాన్ని వృద్ధి చేసి కశ్యప ప్రజాపతిగా ప్రసిద్ధి చెందాడు.

సమస్త సృష్టికి కారణభూతుడు

సృష్టి అంటే కేవలం మానవులు మాత్రమే కాదు, పశుపక్ష్యాదులు, ఇతర ప్రాణులు కూడా సృష్టిలో భాగమే! కశ్యప మహర్షి మానవ సంబంధిత సంతానంతో పాటు అనేక ఇతర ప్రాణుల సృష్టికి కూడా కారణభూతుడయ్యాడు. ఈ క్రమంలో కశ్యప మహర్షికి తన భార్యలలో ఒకరైన 'తిమి' వలన జలచరాలు, సరమ వల్ల భయంకరమైన జంతువులు, సురభి వల్ల గోవులు, గేదెలు, తదితర గిట్టలు పగిలిన జంతువులు, తమ్ర వల్ల డేగలు, గద్దలు, తదితర పెద్ద పక్షులు, ముని వల్ల దేవతలు, అప్సరసలు, క్రోధా వసు వల్ల సర్పాలు, దోమలు, తదితర కీటకాలు, ఇళ వల్ల చెట్లు, పాకుడు తీగలు, సురస వల్ల చెడు ఆత్మలు, అరిష్ట వల్ల గుర్రాల వంటి గిట్టలు పగలని జంతువులు, విశ్వ వల్ల యక్షులు జన్మించారని మత్స్యపురాణంలో వివరించి ఉంది. అలాగే కిన్నెరలు, గంధర్వులు కూడా అరిష్ట వల్లనే జన్మించారని కొన్ని గ్రంథాలు చెబుతున్నాయి.

ఇవి కూడా కశ్యపుని సంతానమే!

వీరు కాకుండా అనసూయ వల్ల తీవ్రమైన వ్యాధులు, సింహిక వల్ల గ్రహాలు, క్రోధ వల్ల పిశాచాలు, రాక్షసులు జన్మించారనీ ఉంది. అలాగే, మత్స్య పురాణం ప్రకారమే, కశ్యపునికీ తమ్రకూ సుఖి, సేని, భాసి, గృధి, సుచి, సుగ్రీవి అనే ఆరుగురు కుమార్తెలు జన్మించారు. వీరు కూడా సృష్టిని వృద్ధి చేయడంలో సహకరించారు. సుఖి చిలుకలు, గుడ్లగూబలకు జన్మనివ్వగా, సేని గద్దలకు, గృధి రాబందులు, పావురాలకు, సుచి హంసలు, కొంగలు, బాతులకు, సుగ్రీవి గొర్రెలు, గుర్రాలు, మేకలు, ఒంటెల వంటి వాటికి జన్మను ఇచ్చాయి.

కశ్యప గోత్రంహిందూ బ్రాహ్మణ కుటుంబాల్లో కశ్యప గోత్రం ఈ మహర్షి వల్లనే వచ్చిందని అంటారు.భూమండలాన్ని దానంగా స్వీకరించిన మహర్షిపూర్వం పరశురాముడు క్షత్రియ వంశాన్ని నాశనం చేసినప్పుడు ఆ పాపపరిహారం కోసం అశ్వమేధ యాగాన్ని చేస్తాడు. యజ్ఞం పరిపూర్ణం కోసం పరశురాముడు కశ్యప మహర్షిని పిలిచి ఈ భూమండలాన్ని మొత్తం దానం చేస్తాడు. కశ్యపమహర్షి దానంగా పుచ్చుకున్న భూమండలాన్ని మొత్తం రాజులకు ఇచ్చి తపస్సు చేసుకోవడానికి హిమాలయాలకు వెళ్లిపోతాడు. ఆనాటి నుంచి భూదేవిని 'కాశ్యపి' అని పిలిచేవారు.తిరుమలలో కశ్యప జయంతి ఉత్సవాలుప్రతి సంవత్సరం శ్రావణ శుద్ధ చవితి హస్త నక్షత్రం కలిసి వచ్చిన రోజు జరుపుకునే కశ్యప జయంతిని తిరుమలలో ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా కశ్యప మహర్షికి భక్తి శ్రద్ధలతో నీరాజనాలు సమర్పిస్తారు. కాశ్యప జయంతి రోజు కశ్యప మహర్షి వంశవృక్షాన్ని చదివినా, స్మరించినా వంశాభివృద్ధి కలుగుతుందని, సంతాన యోగం కలుగుతుందని శాస్త్రం చెబుతోంది. ఈ కాశ్యప జయంతి రోజు మనం కూడా కాశ్యప మహర్షిని స్మరిద్దాం, సకల చరాచర సృష్టికి కారణభూతుడైన కాశ్యప మహర్షికి నివాళులు అర్పిద్దాం.శుభం భూయాత్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# తెలుగు రాష్ట్రాల్లో అరుదైన బగళాముఖీ ఆలయం- శివలింగాన్ని ధరించిన అమ్మవారి విశ్వరూపం!





శ్రీవిద్యా ఉపాసనలో అమ్మవారి దశమహావిద్యలలో ఒకటైన స్వరూపం బగళాముఖీ స్వరూపం. బగళాముఖీ ఆలయాలు తెలుగు రాష్ట్రాల్లో చాలా అరుదు. ఈ అమ్మవారి స్వరూపం కూడా విభిన్నంగా ఉంటుంది. కోరినంత మాత్రాన్నే వరాలు ప్రసాదించే బగళాముఖీ అమ్మవారికి తెలుగు రాష్ట్రంలో ఒకే ఒక చోట ఆలయం ఉంది. ఈ ఆలయం ఎక్కడుంది? ఆ విశేషాలేంటో ఈ కథనంలో తెలుసుకుందాం.

ఆలయాల ఆవాసంభారతదేశంలో చాలా గొప్ప దేవాలయాలున్నాయి. అతి ప్రాచీన ఆలయాల నిర్మాణం వెనుక అద్భుతమైన కథలు కూడా ఉన్నాయి. ఈ ఆలయాల నిర్మాణం ఒక ఎత్తైతే నిర్మాణానికి దారితీసిన సంఘటనలు మరింత అద్భుతంగా ఉంటాయి. అలాంటి వాటిల్లో బగళాముఖీ ఆలయం ఒకటి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్లకు 17 కిలోమీటర్ల దూరంలో బాపట్ల రేపల్లె రహదారిపై మార్గమధ్యంలో వెలసిన ఈ బగళాముఖీ దేవాలయం అత్యంత అరుదైన ఆలయం.

ఆలయ చరిత్రపూర్వం ఈ ప్రాంతానికి చెందిన చందవోలును పరిపాలించిన చోళరాజుల్లో ఒకరు శివాలయాన్ని నిర్మించడానికి బండ్ల నిండుగా రాళ్లను తెప్పించాడు. అయితే ఆ బండ్లు ఊరి లోపలకు రాకుండా ఊరి బయటనే నిలిచి పోయాయి. ఎవరు ఎంత ప్రయత్నించినా బండికి కట్టిన ఎడ్లు ముందుకు కదలలేదు. అప్పుడు రాజు ఊరిలోని పండితులను సంప్రదించగా కొందరు దైవజ్ఞులు రాజుతో గ్రామానికి రక్షగా ఉన్న ఓ అద్భుత శక్తి మహత్యం వల్ల బండ్లు ఊరి లోపలకు రాలేక పోతున్నాయని వివరించారు.

తవ్వకాల్లో బయటపడ్డ అమ్మవారి విగ్రహం

అప్పుడు రాజు అక్కడ తవ్వించగా జగన్మాత విగ్రహం బయట పడింది. ఆశ్చర్యపోయిన రాజు ముందుగా అమ్మవారికి ఆలయాన్ని నిర్మించి, ఆ ఆలయం పైనే శివాలయాన్ని నిర్మించాడు. అమ్మవారి విగ్రహాన్ని వెలికి తీసేందుకు తవ్విన కందకంలో నీరు సమృద్ధిగా ఊరగా, రాజు దానిని వెడల్పు చేసి అక్కడ ఒక బావిని నిర్మించి, కట్ట కట్టించాడు.

బండ్లమ్మగా పేరు!బండ్లు నిలిచిపోగా లభించిన అమ్మవారు కాబట్టి ఈ అమ్మవారిని 'బండ్లమ్మ' అని, అమ్మవారి విగ్రహం లభించిన బావిని 'బండ్ల బావి' అని పిలవసాగారు.బండ్లమ్మే బగళాముఖీ అమ్మవారు!ఈ విధంగా తవ్వకాల్లో బయటపడి పూజలందుకునే బండ్లమ్మ విగ్రహం దశమహావిద్యలలో ఒకటైన బగళాముఖీ అమ్మవారి స్వరూపం. ఈ విగ్రహం విశిష్టత ఏమిటంటే అమ్మవారు తన ఎడమ భుజంపై శివలింగాన్ని ధరించి ఉండడం. అమ్మవారి విగ్రహ సహితంగా ఉండే శివలింగం అత్యంత అరుదైన స్వరూపం. ఇలాంటి బగళాముఖీ ఆలయాలు చాలా అరుదుగా మాత్రమే ఉంటాయి.అమ్మవారి ఆలయ నిర్మాణం

ప్రముఖ శ్రీవిద్య ఉపాసకులైన రాఘవ నారాయణ శాస్త్రిగారికి బగళాముఖీ అమ్మవారు స్వప్నంలో సాక్షాత్కరించి తనకు ఆలయాన్ని, ప్రాకారాన్ని నిర్మించమని కోరిందంట! అప్పుడు శాస్త్రిగారు ఇతర గ్రామస్థులతో కలిసి విరాళాలు సేకరించి అమ్మవారికి అద్భుతమైన ఆలయాన్ని నిర్మించారు. శాస్త్రిగారు శివైక్యం చెందినప్పుడు ఆయన చితా ధూమంలో పంచరంగుల్లో స్వర్ణాభరణ భూషితురాలైన బగళాముఖీ అమ్మవారు సాక్షాత్కరించి అందరినీ ఆశ్చర్యపరచింది. అప్పట్లో ఈ విషయం సంచలనంగా మారింది. పత్రికలు ఈ ఫోటోను కూడా ప్రచురించాయి. ఈనాటికి పాత దినపత్రికల ప్రతులు దొరికితే ఈ అద్భుతాన్ని వీక్షించవచ్చు.భూమిలో దొరికిన అమూల్యమైన నగలుఅమ్మవారి ఆలయానికి ముఖ మండపం నిర్మాణం పునాదుల కోసం తవ్వుతుండగా ఏనాడో, ఏ రాజులో చేయించిన అమూల్యమైన ప్రాచీన సువర్ణ ఆభరణాలు దొరికాయి. ఈ ఆభరణాలను అమ్మవారి విగ్రహానికి అలంకరించగా అవి సరిగ్గా సరిపోవడం మరో అద్భుతం.దర్శనఫలంబగళాముఖీ అమ్మవారి దర్శనం వల్ల గ్రహ దోషాలు తొలగుతాయని, వివాహాది శుభకార్యాలకు ఆటంకాలు లేకుండా జరుగుతాయని విశ్వాసం.ఎలా చేరుకోవాలి? బాపట్ల రేపల్లె మార్గమధ్యంలో ఉన్న ఈ బగళాముఖీ అమ్మవారి ఆలయానికి చేరుకోవడానికి తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి జిల్లా కేంద్రం నుంచి బస్సులు అందుబాటులో ఉన్నాయి. మనం కూడా బగళాముఖీ అమ్మవారిని దర్శించి సకల శుభాలు ఎప్పంలో సాక్షాత్కరించి తనకు ఆలయాన్ని, ప్రాకారాన్ని నిర్మించమని కోరిందంట! అప్పుడు శాస్త్రిగారు ఇతర గ్రామస్థులతో కలిసి విరాళాలు సేకరించి అమ్మవారికి అద్భుతమైన ఆలయాన్ని నిర్మించారు. శాస్త్రిగారు శివైక్యం చెందినప్పుడు ఆయన చితా ధూమంలో పంచరంగుల్లో అమ్మవారు సాక్షాత్కరించి అందరినీ ఆశ్చర్యపరచింది. అప్పట్లో ఈ విషయం సంచలనంగా మారింది. పత్రికలు ఈ ఫోటోను కూడా ప్రచురించాయి. ఈనాటికి పాత దినపత్రికల ప్రతులు దొరికితే ఈ అద్భుతాన్ని వీక్షించవచ్చు.భూమిలో దొరికిన అమూల్యమైన నగలుఅమ్మవారి ఆలయానికి ముఖ మండపం నిర్మాణం పునాదుల కోసం తవ్వుతుండగా ~ందుదాం.ఓం శ్రీ మాత్రే నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపో వచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని

# ప్రెగ్నెన్సీలో స్వీట్స్ తినొచ్చా? - నిపుణుల సమాధానం ఇదే!

ప్రెగ్నెన్సీ టైంలో హార్మోన్లలో ఎన్నో రకాల మార్పులు వస్తుంటాయి. ఇవి శారీరకంగా, మానసికంగా పలు రకాల ప్రభావాలను చూపుతుంటాయి. అందుకే, కొన్ని ప్రత్యేకమైన ఆహార పదార్థాలను తినాలనే కోరిక విపరీతంగా పెరుగుతుంది. దీనినే సాధారణంగా "ప్రెగ్నెన్సీ క్రేవింగ్స్" అని పిలుస్తారు. ఈ క్రేవింగ్స్‌లో అన్నిటికంటే ముఖ్యంగా స్వీట్స్, ఐస్‌క్రీమ్‌లు, చాక్లెట్లు తినాలనే కోరిక ఎక్కువగా అనిపిస్తుందట. అయితే, కొందరు మహిళలకు గర్భధారణ మధుమేహం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందట. అది పుట్టబోయే బిడ్డకూ సంక్రమించే ప్రమాదం కూడా ఉండొచ్చట. మరి, ఇలాంటి పరిస్థితుల్లో ప్రెగ్నెన్సీ టైంలో స్వీట్స్ తినొచ్చా? లేదా? అనేది ఇప్పుడు తెలుసుకుందాం!చాలా మంది గర్భిణులలో చక్కెర స్థాయిలు ఐదో నెల నుంచి పెరుగుతాయట. కొంతమందికి మొదటి నెల నుంచే మొదలైతే.. ఇంకొందరికి ఏడు, ఎనిమిది నెలల్లో పెరుగుతాయంటున్నారు ప్రముఖ పోషకాహార నిపుణురాలు డాక్టర్ జానకీ శ్రీనాథ్. ఈ చక్కెర స్థాయిలు నిలకడగా ఉన్నప్పుడు గర్భస్థ శిశువు ఆరోగ్యంగా పెరుగుతుందని పలు అధ్యస్వీట్స్ ప్రమాదకరమా? : మనకు రోజుకి 20 గ్రా. చక్కెర అవసరమంటున్నారు డాక్టర్ జానకీ శ్రీనాథ్. అది కూడా చక్కెర స్థాయిలు నిలకడగా ఉన్నప్పుడు మాత్రమే తీసుకోవాలని చెబుతున్నారు. అయితే, కొంతమంది గర్భిణులు మాత్రం రోజూ స్వీట్స్ ఎక్కువగా తింటూ ఉంటారట. చాలా స్వీట్స్ తయారీలో పాలు, పంచదార, నెయ్యి, నూనెలు, పిండి పదార్థాలు లాంటి వాడుతుంటారని వివరిస్తున్నారు. కొన్ని రకాల స్వీట్స్?ను పాకం పడతారు. వీటివల్ల శరీరంలో కేలరీలు పెరుగుతాయంటున్నారు. దీంతో బరువు పెరిగి, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు ఒక్కసారిగా అధికమవుతాయని చెబుతున్నారు. దీని ప్రభావం శిశువు ఎదుగుదలపైనా పడుతుందట. కాబట్టి, ఇప్పుడు ఏం తినాలి, ఎంత తినాలి అనేది వారి ఎత్తు, బరువులపై ఆధారపడి ఉంటుందని పేర్కొంటున్నారు.మోకాలి నొప్పులా? - ఈ జాగ్రత్తలు తీసుకోవాలంటున్న నిపుణులు!



దయాబెటిస్ వచ్చే అవకాశం ఉందా? : గర్భధారణ సమయంలో ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు వంటి పోషకాహారం తీసుకోవాలని డాక్టర్ జానకీ శ్రీనాథ్ సూచిస్తున్నారు. తీపి తక్కువ ఉండే స్వీట్స్ అప్పుడప్పుడు తింటే పర్వాలేదని చెబుతున్నారు. కానీ, ఒకేసారి ఎక్కువ మొత్తంగా తినొద్దని సలహా ఇస్తున్నారు. అలాగే, కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా దయాబెటిస్ ఉంటే కాస్త జాగ్రత్తగా ఉండాలని పేర్కొంటున్నారు. ఎందుకంటే, ఒక్కోసారి తల్లి రక్తంలోని గ్లూకోజ్ స్థాయిల్లోని హెచ్చుతగ్గుల వల్ల ఉమ్మనీరు ఎక్కువై నెలలు నిండకుండానే డెలివరీ అయ్యే అవకాశం ఉందని తెలియజేస్తున్నారు.

అంతేకాదు, ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉందట. భవిష్యత్తులో తల్లీబిడ్డలకు మధుమేహం వచ్చే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో నెలల నిండే కొద్దీ తీపి పదార్థాలు తగ్గించి పోషకాహారం తీసుకోవాలని తెలియజేస్తున్నారు. అలాగే, బ్రౌన్ షుగర్, రెడీ టూ యూజ్ షుగర్ సిరప్, బెల్లం వంటివి కూడా ఈ సమయంలో తీసుకోకపోవడమే మంచిదని చెబుతున్నారు. అప్పుడే బిడ్డ ఆరోగ్యంగా పుడుతుందని వివరిస్తున్నారు.

చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# వారమంతా కదలకుండా వారాంతాల్లో క్రీడలు

## ఎక్కువగా ఆడుతున్నారా అయితే జాగ్రత్త



వీకెండ్ వచ్చిందంటే క్రికెట్, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్ లేదా ట్రెక్కింగ్‌కు వెళ్లడం చాలామందికి ఇష్టం. వారంలో ఎక్కువ సమయం డెస్క్ ముందు కూర్చుని పనిచేసే వారు కూడా శని, ఆదివారాల్లో ఒక్కసారిగా ఎక్కువ శారీరక శ్రమ చేస్తుంటారు. అయితే వారమంతా పెద్దగా కదలకుండా, ఒక్కసారిగా శరీరంపై అధిక ఒత్తిడి పెడితే క్రీడా గాయాల ముప్పు పెరుగుతుంది. ఆర్థోపెడిక్ క్లినిక్‌లకు వీకెండ్ తర్వాత వచ్చే అనేక కేసుల్లో ఇదే సాధారణ కారణంగా కనిపిస్తోంది. వీకెండ్ స్పోర్ట్స్ ఆడే వారిలో చాలామంది ఆరోగ్యంగా, చురుగ్గా ఉండే ఉద్యోగులే. సమస్య ఫిట్‌నెస్ పూర్తిగా లేకపోవడం కాదు.. వారంలో క్రమం తప్పకుండా శారీరక కదలికలు లేకపోవడమే. ఎక్కువసేపు కూర్చున్న తర్వాత ఒక్కసారిగా వేగంగా పరుగెత్తడం, దూకడం, మలుపులు తిరగడం, దిశ మార్చడం వంటి కదలికలు చేస్తే కండరాలు, టెండన్లు, లిగమెంట్లు, కీళ్లపై అధిక ఒత్తిడి పడుతుంది. ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్ వంటి క్రీడల్లో ఒక్కసారిగా దిశ మార్చడం వల్ల మోకాలిపై ఎక్కువ ఒత్తిడి పడుతుంది. ముఖ్యంగా ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్‌లో ఏసీఎల్ వంటి మోకాలి లిగమెంట్ గాయాలు సంభవించే అవకాశం ఉంటుంది. బ్యాడ్మింటన్, టెన్నిస్ వంటి చేతులను పైకి ఎత్తి ఆడే క్రీడల్లో భుజంలోని రొటేటర్ కఫ్‌పై ఒత్తిడి పెరిగి స్ట్రెయిన్ వస్తుంది. రన్నింగ్, ట్రెక్కింగ్ సమయంలో అసమతలమైన నేలపై అడుగు తప్పితే చీలమండ బెణికే అవకాశం ఉంటుంది.

**మునుపటి సామర్థ్యం ఉండదు..**

ఈ గాయాలు రావడానికి తప్పనిసరిగా పెద్దగా పడిపోవడం లేదా ఎవరికైనా ఢీకొనడం అవసరం లేదు. ఒక్కసారిగా మలుపు తిరగడం, సరిగ్గా ల్యాండ్ కాకపోవడం లేదా అలసట వచ్చిన తర్వాత కూడా మరోసారి అదే కదలిక చేయడం వల్ల కూడా గాయం సంభవిస్తుంది. వయస్సు పెరిగేకొద్దీ ఈ సమస్య మరింత స్పష్టంగా కనిపిస్తుంది. ముఖ్యంగా 30ల చివరి దశ, 40లలో ఉన్న చాలామంది చిన్నతనంలో క్రికెట్, బ్యాడ్మింటన్ లేదా ఫుట్‌బాల్ ఆడినప్పటికీ ఉద్యోగం, కుటుంబ బాధ్యతల కారణంగా క్రమం తప్పకుండా ఆడటం మానేస్తారు. తర్వాత ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టి మళ్లీ అదే క్రీడలను ఉత్సాహంగా ప్రారంభిస్తారు. అయితే అప్పటితో పోలిస్తే శరీర సామర్థ్యంలో మార్పులు వచ్చి ఉంటాయి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయకపోతే కండరాల బలం, వశ్యత, కీళ్ల స్థిరత్వం తగ్గుతుంది. వయసు పెరిగేకొద్దీ శరీరం కోలుకునే సమయం కూడా ఎక్కువ అవుతుంది. అందువల్ల చాలా కాలం తర్వాత ఒక్కసారిగా అధిక తీవ్రతతో క్రీడలు ఆడితే గాయాల ముప్పు పెరుగుతుంది. అందుకే మళ్లీ స్పోర్ట్స్ ప్రారంభించాలనుకునే వారు నేరుగా పూర్తి వేగంతో ఆటలోకి దిగకుండా క్రమంగా శరీరాన్ని సిద్ధం చేసుకోవాలి. కండరాల బలం, సమతుల్యత, కదలిక సామర్థ్యాన్ని నెమ్మదిగా పెంచుకుంటే గాయాల ముప్పును తగ్గించుకోవచ్చు.

**వార్మప్ తప్పనిసరి..**

వీకెండ్ స్పోర్ట్స్‌కు ముందు వార్మప్ చేయకపోవడం కూడా సాధారణంగా కనిపించే తప్పుల్లో ఒకటి. బుక్ చేసుకున్న కోర్టు లేదా ఆట సమయాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో కొందరు నేరుగా ఆట ప్రారంభిస్తారు. కానీ ఒక్కసారిగా పరుగెత్తడం, దూకడం, దిశ మార్చడం వంటి కదలికలకు ముందు కండరాలు, కీళ్లను సిద్ధం చేయడానికి కొంత సమయం కేటాయించడం అవసరం. ఆటకు ముందు కొన్ని నిమిషాల డైనమిక్ వార్మప్ శరీరాన్ని సిద్ధం చేయడంలో సహాయపడుతుంది. మరో ముఖ్యమైన అంశం స్ట్రెంగ్త్ ట్రైనింగ్ లేకపోవడం. క్రీడల్లో మోకాళ్లు, తుంటి, చీలమండలు, భుజాలపై పదేపదే ఒత్తిడి పడుతుంది. సాధారణ ఫిట‌నెస్ ఉన్నంత మాత్రాన ఈ కీళ్లకు అవసరమైన బలం, స్థిరత్వం ఉన్నట్టుకాదు. కాళ్లు, కోర్ కండరాలకు క్రమం తప్పకుండా బలం పెంచే వ్యాయామాలు చేస్తే ఆట సమయంలో బ్యాలెన్స్, కంట్రోల్, శరీర స్థిరత్వం మెరుగుపడతాయి. ఆటలో నొప్పి వచ్చినా పట్టించుకోకుండా కొనసాగించడం కూడా ప్రమాదకరమే. వ్యాయామం తర్వాత స్వల్పంగా కండరాల నొప్పి రావడం సాధారణం అవుతుంది. కానీ కదిలినప్పుడు నొప్పి పెరగడం, వాపు రావడం లేదా ఆటతీరు ప్రభావితం కావడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. ప్రారంభ దశలోనే ఈ సంకేతాలను గుర్తిస్తే చిన్న సమస్య తీవ్రమైన గాయంగా మారకుండా జాగ్రత్తపడవచ్చు.

**వారంలో సమయం కేటాయించాలి..**

గాయాలను నివారించడానికి వారంలోనే కొంత సమయం కేటాయించడం అవసరం. స్క్వాట్స్, లంజెస్, ప్లాంక్స్, రెసిస్టెన్స్ బ్యాండ్ వ్యాయామాలు వంటి సాధారణ వ్యాయామాలు కండరాల బలం, స్థిరత్వాన్ని పెంచడంలో సహాయపడతాయి. వార్మప్ ఆటకు ముందు కండరాలు, కీళ్లను సిద్ధం చేస్తే, ఆట తర్వాత కూల్‌డౌన్ శరీరం కోలుకోవడానికి సహాయపడుతుంది. ఫుట్‌వేర్‌ను కూడా నిర్లక్ష్యం చేయకూడదు. షూస్ బయటకు చూడటానికి బాగానే ఉన్నప్పటికీ వాటి గ్రిప్, సపోర్ట్ కాలక్రమేణా తగ్గిపోతాయి. సోల్ బాగా అరిగిపోవడం లేదా కుషనింగ్ తగ్గిపోవడం కనిపిస్తే వాటిని మార్చడం మంచిది. సరైన సపోర్ట్ లేని షూస్ వల్ల చీలమండ, మోకాలి గాయాల ముప్పు పెరుగుతుంది. అలసటకు, నొప్పికి మధ్య తేడాను గుర్తించడం కూడా చాలా ముఖ్యం. వ్యాయామం తర్వాత వచ్చే స్వల్ప కండరాల నొప్పి సాధారణంగా ఉంటుంది. కానీ నొప్పి కొనసాగడం, వాపు రావడం లేదా కీలు కదిలించడంలో ఇబ్బంది ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తే శరీరానికి విశ్రాంతి, అవసరమైతే వైద్యపరమైన పరిశీలన అవసరం.

**స్వల్ప శారీరక శ్రమ అవసరం..**

వీకెండ్‌లో మాత్రమే స్పోర్ట్స్ ఆడటం వల్ల వచ్చే చాలా గాయాలకు పరిష్కారం కూడా వారంలోనే మొదలవుతుంది. వారమంతా దాదాపు కదలకుండా ఉండి, రెండు రోజుల్లోనే పరుగులు, జంప్స్, మలుపులు, వేగవంతమైన కదలికలతో కూడిన ఆట ఆడటం శరీరంపై అనవసరమైన ఒత్తిడిని పెంచుతుంది. కాబట్టి సోమవారం నుంచి శుక్రవారం వరకు నడక, స్ట్రెచింగ్, స్ట్రెంగ్త్ ట్రైనింగ్ లేదా చిన్న వర్కౌట్స్ వంటి శారీరక కదలికలను అలవాటుగా చేసుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. క్రమం తప్పకుండా శరీరాన్ని చురుకుగా ఉంచితే వీకెండ్‌లో ఆడే క్రీడలకు కండరాలు, కీళ్లు, లిగమెంట్లు మెరుగ్గా సిద్ధంగా ఉంటాయి. స్పోర్ట్స్ వల్ల శరీరం మరింత ఫిట్‌గా, బలంగా అనిపించాలి కానీ గాయాలతో బాధపడే పరిస్థితి రాకూడదు. అందుకు అసలు సిద్ధత వీకెండ్‌లో కాదు..

వారమంతా కొనసాగాలని నిపుణులు తెలియజేస్తున్నారు.

# బచ్చలికూర స్పైరల్ పాస్తా



**కావలసిన పదార్థాలు**

స్పైరల్ పాస్తా: రెండు కప్పులు
బచ్చలి కూర తరుగు: ఒకటిన్నర కప్పు
ఉల్లిగడ్డలు: రెండు,
వెల్లుల్లి రెబ్బలు: అయి దారు
బటర్: చిన్న ప్యాకెట్,
గోధుమ పిండి: టేబుల్ స్పూను
పాలు: ఒకటిన్నర కప్పు
బీన్స్, క్యాప్సికం, క్యారెట్ ముక్కలు: అరకప్పు
మిరియాల పొడి: పావు స్పూను
నూనె: టేబుల్ స్పూను,
చీజ్: అరకప్పు
చిల్లీ ఫ్లేక్స్: పావు స్పూను,
ఉప్పు: తగినంత

**తయారు చేసే విధానం**

రెండు కప్పుల పాస్తాను మూడు కప్పుల నీళ్లలో ఉడికించాలి. అందులోనే టీ స్పూన్ నూనె, కొద్దిగా ఉప్పు కూడా వేయాలి. ఉడికిన తర్వాత నీళ్లు ఒంపేసి పక్కకు పెట్టాలి. ఉల్లిగడ్డను తరిగి, వెల్లుల్లి రెబ్బలు చెక్కుతీసి పెట్టుకోవాలి. బచ్చలకూరను కూడా కడిగి, సన్నగా తరుక్కోవాలి. క్యాప్సికం, క్యారెట్, బీన్స్‌లను ముక్కలుగా చేసి కుక్కర్లో ఉడికించి తీయాలి. ఇప్పుడు బాణట్లో బటర్ వేసి గోధుమ పిండిని వేయించాలి. పిండి రంగు మారకుండా చూసుకోవాలి. ఈ పిండితో పాటు ఉల్లి గడ్డలను మిక్సీలో వేసి మెత్తగా రుబ్బుకోవాలి. ఇప్పుడు బాణట్లో కొంచెం నూనె వేసి వెల్లుల్లి పాయల్ని పచ్చిదనం పోయేంతవరకూ వేయించుకోవాలి. ఇందులోనే తరిగిన బచ్చలికూరను కూడా వేసి వేయించాలి. ఇందాక మిక్సీ పటుకున్న మిశ్రమాన్ని బాణట్లో వేయాలి. తర్వాత పాలు పోసి బాగా కలపాలి. ఇప్పుడిది పాస్తా సాస్‌లాగా తయారవుతుంది. ఇందులో దాదాపు ఒకటిన్నర టీ స్పూన్ల ఉప్పు, మిరియాల పొడి కూడా కలుపుకోవాలి. ఇప్పుడు ఉడికించిన పాస్తాను వేసి కలపాలి. దానితో పాటుగా ఇందాక ఉడికించుకున్న క్యారెట్, క్యాప్సికం, బీన్స్ ముక్కల్నీ కలపాలి.

తర్వాత చీజ్‌ను బాగా తురిమి పాస్తా మీద వేసి ఒక్క ఉడుకు రానిచ్చి దింపాలి. చివర్లో చిల్లీ ఫ్లేక్స్ కూడా వేస్తే కారంకారంగా తినడానికి రుచిగా ఉంటుంది.

# యువతలో పెరుగుతున్న హెపటైటిస్ ముప్పు

## ఆందోళన వ్యక్తం చేస్తున్న నిపుణులు



చాలా మందికి కాలేయ వ్యాధి అంటే వయసు పైబడిన వారిలో లేదా అధికంగా మద్యం సేవించే వారిలో వచ్చే సమస్యగా భావిస్తారు. అయితే ప్రస్తుతం 20, 30 ఏళ్ల వయసులో ఉన్న యువతలోనూ ఎలాంటి స్పష్టమైన లక్షణాలు కనిపించకుండానే కాలేయం దెబ్బతింటున్న ఘటనలు పెరుగుతున్నాయి. దీనికి ఎక్కువగా నిర్లక్ష్యం చేస్తున్న కారణాల్లో వైరల్ హెపటైటిస్ ఒకటి. హెపటైటిస్‌ను చాలా వరకు నివారించవచ్చు. అలాగే అనేక సందర్భాల్లో సమర్థవంతంగా చికిత్స చేయవచ్చు. అయినప్పటికీ ఇది ఇప్పటికీ ప్రధాన ప్రజారోగ్య సమస్యగా కొనసాగుతోంది. కాలేయం ఎంతో దృఢమైన అవయవం. గణనీయమైన స్థాయిలో నష్టం జరిగినప్పటికీ కొంతకాలం వరకు సాధారణంగానే పనిచేస్తుంది. అందువల్ల హెపటైటిస్ అనేక సంవత్సరాల పాటు ఎలాంటి స్పష్టమైన లక్షణాలు లేకుండానే కొనసాగుతుంది.

**చాలా మందికి తెలియదు..**

దీర్ఘకాలిక హెపటైటిస్ బి లేదా హెపటైటిస్ సి ఉన్న చాలామందికి తమకు ఇన్ఫెక్షన్ ఉన్న విషయం తెలియకుండానే ఉంటుంది. కాలేయ వ్యాధి ముదిరి సిరోసిస్ లేదా చివరకు కాలేయ క్యాన్సర్‌కు చేరుకున్న తర్వాతే సమస్య బయటపడే పరిస్థితులు ఉంటాయి. కామెర్లు, పొత్తికడుపు వాపు, తీవ్రమైన అలసట వంటి లక్షణాలు కనిపించే సమయానికి కాలేయానికి గణనీయమైన, కొన్ని సందర్భాల్లో తిరిగి సరిచేయలేని నష్టం అప్పటికే జరిగి ఉంటుంది. దేశంలో దీర్ఘకాలిక కాలేయ వ్యాధులకు హెపటైటిస్ బి, హెపటైటిస్ సి ముఖ్యమైన కారణాలుగా ఉన్నాయి. హెపటైటిస్ బి ప్రధానంగా ఇన్ఫెక్షన్ ఉన్న తల్లి నుంచి బిడ్డకు పుట్టిన సమయంలో సంక్రమిస్తుంది. రక్షణలేని లైంగిక సంబంధాలు, కలుషితమైన సూదులు, ఇన్ఫెక్షన్ ఉన్న రక్తంతో సంబంధం ఏర్పడటం ద్వారా కూడా వైరస్ వ్యాప్తి చెందుతుంది.

ఎలా వ్యాపిస్తుంది.. హెపటైటిస్ సి ప్రధానంగా ఇన్ఫెక్షన్ ఉన్న రక్తం ద్వారా వ్యాపిస్తుంది. సురక్షితం కాని ఇంజెక్షన్లు, సరిగా శుభ్రపరచని వైద్య లేదా సౌందర్య పరికరాలు, సాధారణ రక్త పరీక్షలు అందుబాటులోకి రాకముందు చేయించుకున్న రక్త మార్పిడులు ఇందుకు కారణం అవుతాయి. పరిశుభ్రత లేని పరిస్థితుల్లో టాటూలు లేదా శరీర భాగాలకు పియర్సింగ్ చేయించుకునే యువత, ఆరోగ్య రంగంలో పనిచేసేవారు, ఒకరి కంటే ఎక్కువ మంది లైంగిక భాగస్వాములు ఉన్నవారు, మత్తు పదార్థాలను ఇంజెక్షన్ల ద్వారా తీసుకునేవారు హెపటైటిస్ బి, సి ముప్పును ఎదుర్కొనే అవకాశం ఎక్కువగా ఉంటుంది. హెపటైటిస్‌ను గుర్తించడంలో ప్రధాన సవాలు ప్రారంభ దశలో కనిపించే లక్షణాలు చాలా సాధారణంగా ఉండటమే. స్వల్ప అలసట, ఆకలి తగ్గడం, అప్పుడప్పుడు వికారం లేదా సాధారణ ఆరోగ్య పరీక్షల్లో కాలేయ ఎంజైమ్‌లు కొద్దిగా పెరగడం వంటి మార్పులను చాలామంది పెద్దగా పట్టించుకోరు. వీటిని ఒత్తిడి, జీవనశైలి లేదా ఇతర సాధారణ కారణాలకు ఆపాదిస్తారు.

**టీకా ఉందా..**

సాధారణ కాలేయ పనితీరు పరీక్షల ఫలితాలు సాధారణంగా ఉన్నంత మాత్రాన దీర్ఘకాలిక హెపటైటిస్ లేదని పూర్తిగా నిర్ధారించలేం. అందువల్ల ముప్పు ఉన్నవారు కేవలం సాధారణ రక్త పరీక్షలపై ఆధారపడకుండా హెపటైటిస్ బి, హెపటైటిస్ సి కోసం ప్రత్యేక పరీక్షలు చేయించుకోవడం అవసరం. హెపటైటిస్ కారణంగా జరిగే కాలేయ నష్టాన్ని చాలా వరకు నివారించవచ్చు. హెపటైటిస్ బికి టీకా అందుబాటులో ఉంది. ఇది దీర్ఘకాలిక రక్షణను అందిస్తుంది. ప్రతి శిశువుకూ పుట్టిన వెంటనే హెపటైటిస్ బి టీకా ఇవ్వడం చాలా ముఖ్యమైంది. ఇంతవరకు టీకా తీసుకోని పెద్దలు కూడా, ముఖ్యంగా అధిక ముప్పు ఉన్నవారు, వైద్యుల సలహాతో టీకా తీసుకోవడాన్ని పరిగణించాలి. హెపటైటిస్ సికి ప్రస్తుతం టీకా అందుబాటులో లేకపోయినప్పటికీ, అత్యంత ప్రభావవంతమైన నోటి ద్వారా తీసుకునే యాంటీవైరల్ మందులు అందుబాటులో ఉన్నాయి. వ్యాధిని తొలిదశలో గుర్తిస్తే 95 శాతానికి పైగా ఇన్ఫెక్షన్లను నయం చేయవచ్చు. అదేవిధంగా దీర్ఘకాలిక హెపటైటిస్ బికి సరైన సమయంలో చికిత్స అందిస్తే వైరస్‌ను నియంత్రించవచ్చు. కాలేయంలో వాపును తగ్గించడంతోపాటు సిరోసిస్, కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు.

**ప్రధాన కారణాలు ఇవే..**

వైరల్ హెపటైటిస్‌తోపాటు యువతలో మెటబాలిక్ డిస్‌ఫంక్షన్ అసోసియేటెడ్ స్టియాటోటిక్ లివర్ డిసీజ్, అంటే ఎంఏఎస్ఎల్‌డీ కేసులు కూడా పెరుగుతున్నాయి. గతంలో దీనిని ఫ్యాటీ లివర్ డిసీజ్‌గా పిలిచేవారు. ఊబకాయం, మధుమేహం, శారీరక శ్రమ లేకపోవడం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ఈ సమస్యకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి. మరింత వేగంగా పెరిగే ప్రమాదం ఉంటుంది.

# కొబ్బరినీళ్లు వర్సెస్ ఓఆర్ఎస్ రెండింటి మధ్య

## తేడాలేమిటి ఏయే సందర్భాల్లో వేటిని తీసుకోవాలి

వేసవిలోనైనా, శరీరంలో నీరు తగ్గినప్పుడైనా చాలామంది కొబ్బరి నీళ్లను సహజమైన హైడ్రేషన్ డ్రింక్‌గా భావిస్తారు. అయితే విరేచనాలు, వాంతులు వంటి కారణాలతో శరీరం నుంచి నీరు, లవణాలు ఎక్కువగా కోల్పోయినప్పుడు కొబ్బరి నీళ్లు సరిపోతాయా లేక ఓఆర్ఎస్ తీసుకోవాలా ఈ రెండింటి ప్రయోజనాలు వేర్వేరుగా ఉంటాయని నిపుణుల సూచనలు చెబుతున్నాయి. కొబ్బరి నీళ్లలో పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం, విటమిన్ సి, సహజ చక్కెరలు, అమైనో ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు వంటి పోషకాలు ఉంటాయి. అందుకే సాధారణ రోజువారీ హైడ్రేషన్‌కు కొబ్బరి నీళ్లు మంచి ఎంపికగా ఉంటాయి. ముఖ్యంగా వేడి వాతావరణంలో, స్వల్ప వ్యాయామం తర్వాత లేదా ఆకలి తక్కువగా ఉన్నప్పుడు కొబ్బరి నీళ్లు శరీరానికి ద్రవాలను అందించడంలో సహాయపడతాయి. అయితే కొబ్బరి నీళ్లను ఓఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా భావించడం సరికాదు. కొబ్బరి నీళ్లలో పొటాషియం ఎక్కువగా ఉండగా, సోడియం పరిమాణం తక్కువగా ఉంటుంది. మరోవైపు ఓఆర్ఎస్‌లో సోడియం, గ్లూకోజ్, పొటాషియం, క్లోరైడ్, సిట్రేట్ వంటి ఎలక్ట్రోలైట్లు శాస్త్రీయంగా నిర్దిష్ట నిష్పత్తిలో ఉంటాయి. శరీరంలో నీరు, లవణాలు గణనీయంగా తగ్గినప్పుడు వేగంగా శోషణకు గురయ్యేందుకు ఓఆర్ఎస్‌ను ప్రత్యేకంగా రూపొందించారు.




**డీహైడ్రేషన్ ఉంటే..**

విరేచనాలు, వాంతులు, జ్వరం లేదా అధికంగా చెమట పట్టడం వంటి పరిస్థితుల్లో శరీరం నుంచి నీటితోపాటు ముఖ్యమైన ఎలక్ట్రోలైట్లు కూడా బయటకు వెళ్తాయి. ముఖ్యంగా విరేచనాలు, వాంతుల కారణంగా ఏర్పడే స్వల్ప నుంచి మోస్తరు డీహైడ్రేషన్‌లో ఓఆర్ఎస్ కీలకంగా పనిచేస్తుంది. ఇందులోని సోడియం–గ్లూకోజ్ కలయిక పేగుల్లో నీటి శోషణను మెరుగుపరచి శరీరంలో కోల్పోయిన ద్రవాలను తిరిగి భర్తీ చేయడంలో సహాయపడుతుంది. విరేచనాల సమయంలో కొబ్బరి నీళ్లు మాత్రమే తాగడం ద్వారా కోల్పోయిన నీరు, ఎలక్ట్రోలైట్లను పూర్తిగా భర్తీ చేయలేరు. అందువల్ల ఇలాంటి సందర్భాల్లో ఓఆర్ఎస్‌నే ప్రధానంగా ఉపయోగించాలి. ఆహార విషబాధ లేదా వాంతులతో అధికంగా ద్రవాలు కోల్పోయినప్పుడు కూడా ఓఆర్ఎస్ ఉపయోగపడుతుంది. తీవ్రమైన డీహైడ్రేషన్‌ను నిర్లక్ష్యం చేస్తే ఆరోగ్య సమస్యలు మరింత తీవ్రం అవుతాయి. అయితే ఆరోగ్యంగా ఉన్న వ్యక్తికి రోజువారీ ద్రవ అవసరాలను తీర్చుకోవడానికి కొబ్బరి నీళ్లు ఉపయోగపడతాయి. సహజమైన రుచి ఉండటం, పొటాషియం వంటి ఖనిజాలు లభించడం వల్ల చాలామందికి ఇది సులభంగా తాగగలిగే హైడ్రేషన్ డ్రింక్‌గా ఉంటుంది. స్వల్ప వ్యాయామం తర్వాత లేదా ఎండలో ఎక్కువసేపు ఉన్నప్పుడు కూడా కొబ్బరి నీళ్లు ఉపయోగకరంగా ఉంటాయి.

**ప్యాకేజ్డ్ కొబ్బరి నీళ్లు వద్దు..**

కొబ్బరి నీళ్ల విషయంలో పరిమాణంతో పాటు వాటి నాణ్యతను కూడా గమనించాలి. తాజా కొబ్బరి నీళ్లతో పోలిస్తే కొన్ని ప్యాకేజ్డ్ ఉత్పత్తుల్లో ఖనిజాల పరిమాణం తక్కువగా ఉంటుంది. అలాగే నిల్వ కాలం పెంచేందుకు కొన్ని ఉత్పత్తుల్లో అదనపు చక్కెరలు లేదా ఇతర పదార్థాలు ఉండే అవకాశం ఉంటుంది. అందువల్ల వీలైనప్పుడు తాజా కొబ్బరి నీళ్లను ఎంచుకోవడం మంచిది. అయితే కిడ్నీ సంబంధిత సమస్యలు ఉన్నవారు కొబ్బరి నీళ్లను జాగ్రత్తగా తీసుకోవాలి. కిడ్నీ వ్యాధి, దీర్ఘకాలిక కిడ్నీ సమస్యలు, రక్తంలో పొటాషియం అధికంగా ఉండటం లేదా పొటాషియం తీసుకోవడంపై పరిమితులు ఉన్నవారు వైద్యుల సూచన లేకుండా ఎక్కువగా కొబ్బరి నీళ్లు తీసుకోవడం మంచిది కాదు. సాధారణ హైడ్రేషన్ కోసం కొబ్బరి నీళ్లు ఉపయోగపడతాయి. కానీ విరేచనాలు, వాంతులు లేదా ఇతర కారణాలతో శరీరంలో నీరు, లవణాలు గణనీయంగా తగ్గినప్పుడు కొబ్బరి నీళ్లు ఓఆర్ఎస్ కు ప్రత్యామ్నాయం కావు. అలాంటి సందర్భాల్లో సరైన మోతాదులో ఓఆర్ఎస్ ను తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన ద్రవాలు, నిపుణులు చెబుతున్నారు.

# రోజూ నాలుగు తులసి ఆకులు ఆరోగ్యానికి నిజంగా మేలు చేస్తాయా

తులసి మొక్క దాదాపు ప్రతి ఇంట్లోనూ కనిపిస్తుంది. ఆధ్యాత్మికంగానే కాకుండా, ఆరోగ్య పరంగా కూడా తులసికి ప్రత్యేకమైన స్థానం ఉంది. తులసి ఆకులను ఎన్నో ఏళ్లుగా ఆయుర్వేదం, సంప్రదాయ వైద్య విధానాల్లో ఉపయోగిస్తున్నారు. అయితే ఉదయాన్నే పరగడుపున నాలుగు తులసి ఆకులు తింటే అన్ని వ్యాధులు నయమవుతాయని చెప్పడం శాస్త్రీయంగా సరైనది కాదు. కొన్ని ఆరోగ్య



ప్రయోజనాలు ఉండొచ్చు కానీ, తులసిని వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయంగా భావించకూడదు.

**తులసిలో ఎలాంటి పోషకాలు ఉంటాయి?**

తులసి ఆకుల్లో విటమిన్లు, ఖనిజాలు, యూజినాల్ వంటి సహజ మొక్కల సమ్మేళనాలు ఉంటాయి. వీటిలో యాంటీఆక్సిడెంట్ లక్షణాలు కూడా ఉంటాయి. ఇవి శరీర ఆరోగ్యానికి కొంతమేర ఉపయోగపడవచ్చు. అయితే ఏదైనా అనారోగ్యానికి తులసిని మాత్రమే చికిత్సగా ఉపయోగించకూడదు.

**జీర్ణక్రియకు తులసి ఉపయోగపడుతుందా?**

తులసిని సంప్రదాయంగా జీర్ణక్రియకు ఉపయోగిస్తారు. కొంతమందిలో కడుపు ఉబ్బరం, అజీర్ణం వంటి చిన్నపాటి సమస్యలకు ఇది ఉపశమనం కలిగించవచ్చు. అయితే మలబద్ధం లేదా ఇతర జీర్ణ సమస్యలను తులసి మాత్రమే పూర్తిగా నయం చేస్తుందని చెప్పడానికి తగిన ఆధారాలు లేవు.

# రిఫైనరీలకు ఉత్పత్తి లక్ష్యాలను నిర్దేశించిన కేంద్రం

పశ్చిమాసియాలో తలెత్తిన సైనిక ఉద్రిక్తతల నేపథ్యంలో దేశీయ వంటగ్యాస్ కొరత ఏర్పడకుండా కేంద్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. దేశ చరిత్రలోనే తొలిసారిగా ప్రభుత్వ, ప్రైవేట్ రంగానికి చెందిన చమురు శుద్ధి కర్మాగారాలు అప్‌స్ట్రీమ్ కంపెనీలకు గరిష్ఠ ఎల్‌పీజీ ఉత్పత్తి లక్ష్యాలను విధించింది. సముద్ర మార్గాల ద్వారా దిగుమతయ్యే వంటగ్యాస్ సరఫరాలో ఆటంకాలు ఎదురైతే, దేశీయంగా గ్యాస్ కొరత రాకుండా ముందస్తు రక్షణ వలయం ఏర్పాటు చేయడమే ఈ నిర్ణయం యొక్క ముఖ్య ఉద్దేశం.




**లక్ష్యాలు, కంపెనీల వారీ కేటాయింపులు**

కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం, దేశంలోని 21 రిఫైనరీలు, అప్‌స్ట్రీమ్ కంపెనీల గరిష్ఠ ఎల్‌పీజీ ఉత్పత్తి సామర్థ్యాన్ని రోజుకు 63,810 టన్నులుగా నిర్ణయించారు. ఇది 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత్ చేసిన మొత్తం రోజువారీ ఉత్పత్తి కంటే రెట్టింపు మాత్రమే కాకుండా, దేశ మొత్తం రోజువారీ వినియోగంలో దాదాపు 70 శాతానికి సమానం.

రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు అతిపెద్ద వాటా: గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉన్న రిలయన్స్ డొమెస్టిక్ టారిఫ్ ఏరియా (డీటీఏ) రిఫైనరీకి రోజుకు గరిష్ఠంగా 18,000 టన్నుల ఎల్‌పీజీ ఉత్పత్తి లక్ష్యాన్ని విధించారు.

**ప్రభుత్వ రంగ రిఫైనరీలు:** బీపీసీఎల్ కొచ్చి రిఫైనరీకి రోజుకు 4,800 టన్నులు, నయారా ఎనర్జీ వదినార్ రిఫైనరీకి 4,480 టన్నులు కేటాయించారు. ప్రభుత్వ రంగానికి చెందిన 18 రిఫైనరీల ఉమ్మడి లక్ష్యం రోజుకు 31,470 టన్నులుగా ఉందిఅప్‌స్ట్రీమ్ కంపెనీలు:

సహజ వాయువు నుంచి ఎల్‌పీజీ తయారు చేసే ఓఎన్‌జీసీ ( గెయిల్ వంటి సంస్థలకు కలిపి రోజుకు 6,460 టన్నుల లక్ష్యాన్ని ఇచ్చారు.

# ఈ రోజు మీ నగరంలో పసిడి ధరలు ఎలా ఉన్నాయంటే



అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ కారణాల నేపథ్యంలో బంగారానికి డిమాండ్ కొనసాగుతోంది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ఆదివారం ఉదయం 6.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 1,55,130గా ఉంది ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ. 1,42,200గా ఉంది

# ఇన్వెస్టర్లకు పండగే మ్యూచువల్ ఫండ్స్ ఒకేసారి

## 8 కొత్త పథకాలురూ100 నుంచే పెట్టుబడి షురూ

ఈవారం మ్యూచువల్ ఫండ్స్‌లో 8 కొత్త ఫండ్స్ సబ్‌స్క్రిప్షన్ కోసం వస్తున్నాయి. అందులో 5 ఫండ్స్ సబ్‌స్క్రిప్షన్ ఆగస్టు 17వ తేదీన మొదలవుతోంది. తమ పోర్ట్ ఫోలియోల్లోని ఖాళీలను పూరించి ఇన్వెస్టర్లను ఆకర్షించడమే లక్ష్యంగా కొత్త ఫండ్స్‌ను ఫండ్ హౌసులు తీసుకొస్తున్నాయి. ఇందులో రెండు ఫండ్ ఆఫ్ ఫండ్స్ ఉన్నాయి. నిప్పాన్ ఇండియా ఇన్‌కమ్ ప్లస్ ఆర్బిట్రేజ్ ఓమ్ని ఫండ్ ఆఫ్ ఫండ్ క్వాంట్ ఇన్‌కమ్ ప్లస్ ఆర్బిట్రేజ్ యాక్టివ్ ఫండ్ ఆఫ్ ఫండ్ (ఉబుత్ ాౡఅజవ సబ్‌స్క్రిప్షన్ కోసం ఆగస్టు 17న వస్తున్నాయి. ఆగస్టు 31 వ తేదీ వరకు కొనసాగనున్నాయి. వీటిల్లో కనీస పెట్టుబడి రూ. 500, రూ. 5000గా నిర్ణయించారు.ఇక ఐటీఐ మల్టీ అసెట్ అలకేషన్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ సైతం ఆగస్టు 17న మొదలై ఆగస్టు 31వ తేదీ వంకు కొనసాగనుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ. 5000గా నిర్ణయించారు. క్వాంట్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ న్యూ ఫండ్ ఆఫ్ సబ్‌స్క్రిప్షన్ ఆగస్టు 21వ తేదీన మొదలై సెప్టెంబర్ 4వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఇందులో కనీస పెట్టుబడి రూ.500గా నిర్ణయించారు. సెప్టెంబర్ 1వ తేదీ వరకు కొనసాగనుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ. 1000గా నిర్ణయించారు. క్వాంట్ సిల్వర్ ఈటీఎఫ్ కొత్త ఫండ్ ఆఫర్ సబ్‌స్క్రిప్షన్ ఆగస్టు 17వ తేదీన ప్రారంభమై ఆగస్టు 19తోనే ముగుస్తుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ. 2000గా నిర్ణయించారు.ఎడెల్వేయిస్ ఆల్ట్రా షార్ట్ టర్మ్ ఫండ్ న్యూ ఫండ్ ఆఫర్ సబ్‌స్క్రిప్షన్ కోసం ఆగస్టు 17వ తేదీన అందుబాటులోకి వస్తోంది. ఆగస్ట్ 24వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ. 100 మాత్రమే. డీఎస్‌పీ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెక్టోరల్ డెట్ ఫండ్ కొత్త స్కీమ్ సబ్‌స్క్రిప్షన్ ఆగస్టు 17వ తేదీన మొదలై ఆగస్టు 24వ తేదీ వరకు కొనసాగుతుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ. 100గా నిర్ణయించారు.




# ఈ షేర్లు కొన్నవారికి పండగే 1 షేరుకు 5 100 కొంటే

## 500 షేర్లొస్తాయ్ ఆగస్టు 17నే రికార్డ్ తేదీ




స్మాల్ క్యాప్ కేటగిరిలోని టెక్స్టైల్ సెక్టార్ సంస్థ బిజోటిక్ కమర్షియల్ లిమిటెడ్ బంపర్ ఆఫర్ ఇచ్చింది. ఈ కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ 5:1 రేషియోలో బోనస్ షేర్లు జారీ చేయాలని నిర్ణయించగా అందుకు సంబంధించిన రికార్డు డేట్ ని ఆగష్టు 17 కావడం గమనార్హం. ఈ కంపెనీ షేర్స్ ఆ రోజున ఎక్స్-బోనస్ ట్రేడింగ్ చేయనున్నాయి. ఎవరైతే 1 షేర్ కొనుగోలు చేసి ఉంటారో వారు ఏకంగా 5 ఈక్విటీ షేర్స్ బోనస్ రూపంలో అందుకుంటారు. ఒకవేళ 100 షేర్స్ కొని ఉంటే 500 షేర్స్ డీమ్యాట్ ఖాతాలోకి ఉచితంగా వస్తాయి. మరోవైపు ఈ కంపెనీ షేర్ గత ఏడాదిలో 154 శాతం లాభాన్ని అందించి మల్టీబ్యాగర్ స్టాక్స్‌లో నిలిచింది.కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం.. కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ కొద్ది రోజుల క్రితం సమావేశంమై 5:1 రేషియోలో బోనస్ షేర్లు జారీ చేయాలని నిర్ణయించారు. దీని అర్థం రికార్డు తేదీ నాటికి రూ. 10 ఫేస్ వ్యాల్యూ ఉండే కంపెనీకి చెందిన 1 ఈక్విటీ షేరుని కొని తమ డీమ్యాట్ అకౌంట్లో కలిగి ఉంటే వారికి రూ. 10 ఫేస్ వ్యాల్యూ ఉండే 5 ఈక్విటీ షేర్స్ బోనస్ రూపంలో ఉచితంగా ఇస్తారు. ఈ బోనస్ షేర్స్ పొందడానికి అర్హులైన షేర్ హోల్డర్లను నిర్ణయించే రికార్డు తేదీని ఆగష్టు 17గా నిర్ణయించారు. ఆలోపు షేర్లు కొన్న వారికి ఉచితంగా బోనస్ షేర్లు లభిస్తాయి. అయితే, అందుకు తగినట్లుగానే షేరు ధర తగ్గుతుందని గమనించాలి.

స్టాక్ మార్కెట్ చివరి ట్రేడింగ్ సెషన్ లో బిజోటిక్ కమర్షియల్ కంపెనీ షేరు 3.5 శాతం లాభంతో రూ. 685.85 వద్ద ముగిసింది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ. 1053 వద్ద ఉండగా 52 వారాల కనిష్ఠ ధర రూ. 265 వద్ద ఉంది. గత వారం రోజుల్లో ఈ షేరు 24 శాతం లాభాన్ని ఇచ్చింది. గత నెల రోజుల్లో 15 శాతం లాభాన్ని ఇచ్చింది. గత ఆరు నెలల్లో 33 శాతం నష్టపోయింది. గత ఏడాది కాలంలో 154 శాతం లాభాన్ని అందించింది. గత ఐదేళ్ళలో 301 శాతం లాభాన్ని అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ సుమారు రూ. 661 కోట్ల వద్ద ఉంది.

ఈ కథనం కేవలం సమాచారం ఇవ్వడానికే. ఎలాంటి పెట్టుబడులు పెట్టాలనే ప్రోత్సహించడం లేదు.

ఈక్విటీ మార్కెట్లో హైరిస్క్ ఉం టుంది. ఎంచుకున్న షేరును గురించి ముందే అన్ని విషయాలు తెలుసుకోవాలి. నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.

# ధర రూ.20లోపే 8 నెలల్లో 325 శాతం పెరిగిన 10

## పెన్నీ స్టాక్స్ ఇవే లక్ష పెడితే రూ.4.25 లక్షలొచ్చాయ్

ఈ క్యాలెండర్ ఇయర్ 2026లో ఇప్పటి వరకు చూసుకుంటే 10 పెన్నీ స్టాక్స్ అత్యంత వేగంగా పెరిగాయి. ఈ స్టాక్స్ 25 శాతం నుంచి 325 శాతం మధ్య రిటర్న్స్ అందించాయి. అందులో 3 స్టాక్స్ ఇన్వెస్టర్ల పెట్టుబడిని పలు రెట్లు పెంచి మల్టీబ్యాగర్ స్టాక్స్‌లో నిలిచాయి. ఈ స్టాక్స్‌ను ప్రత్యేక కేటగిరీలోని అంశాలను పరిగణనలోకి తీసుకుని జాబితా చేయడం జరిగింది. అందులో కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1000 కోట్ల లోపు ఉండి షేర్ల ధర రూ.20 లోపు ఉంటూ రోజుకు సగటున 5 లక్షల షేర్ల ట్రేడింగ్ వాల్యూమ్ ఉన్న వాటిని ఎంచుకోవడం జరిగింది. దీంతో చాలా తక్కువ ధరకో మంచి పని తీరు గల మైక్రో క్యాప్ స్టాక్స్ లభించాయి. ఈ స్టాక్స్ గత 8 నెలలుగా చూసుకుంటే హైరిటర్న్స్ ఇచ్చాయి. వీటిల్లో దిగ్గజ కంపెనీలు ఉన్నాయి.పెన్నీ స్టాక్స్ తరచుగా వాటి తక్కువ ధర, అద్భుతమైన వృద్ధికి ఉన్న సామర్థ్యం కారణంగా దృష్టిని ఆకర్షిస్తాయి. కానీ ప్రతిఫలాలు ఆకట్టుకునేలా ఉన్నప్పటికీ, నష్టభయాలు కూడా అంతే ఎక్కువగా ఉంటాయి. ఈ స్టాక్స్‌లో సాధారణంగా తక్కువ లిక్విడిటీ, అధిక అస్థిరత, పరిమిత ఆర్థిక పారదర్శకత ఉంటాయి. పెట్టుబడిదారులు జాగ్రత్తగా వ్యవహరించాలి. పెన్నీ స్టాక్స్‌లో విజయం సాధించడానికి కేవలం అదృష్టం మాత్రమే కాదు, స్పష్టమైన వ్యూహం, పటిష్టమైన నష్ట నిర్వహణ కూడా అవసరం.




ట్రియో మెర్కంటైల్ అండ్ ట్రేడింగ్ (ఠతీఅశీ కంపెనీ స్టాక్ ఈ 2026లో ఇప్పటి వరకు 8 నెలల్లో చూసుకుంటే ఏకంగా 326 శాతం మేర రాణించింది. లక్ష రూపాయలు పెట్టిన వారికి రూ.4.26 లక్షల వరకు అందించింది. ఈ స్టాక్ ధర కేవలం రూ.2.94 వద్ద ఉండడం గమనార్హం.గుజరాత్ ఇంజెక్ట్ కేరళా లిమిటెడ్ కంపెనీ స్టాక్ గత ఎనిమిది నెలల కాలంలో చూసుకుంటే 254 శాతం మేర రాబడులను అందించింది. లక్ష పెట్టిన వారికి రూ.3.54 లక్షలు అందించింది. ప్రస్తుతం ఈ స్టాక్ ధర రూ.12.66 వద్ద ఉంది.

స్టార్‌లైన్‌ప్స్ ఎంటర్ ప్రైజెస్ కంపెనీ స్టాక్ గత 8 నెలల కాలంలో 156 శాతం మేర పెరిగింది. లక్ష పెట్టిన వారికి రూ.2.56 లక్షలు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ స్టాక్ ధర రూ.8.57 వద్ద ఉంది.ఏసీఐ ఇన్ఫోకామ్ కంపెనీ స్టాక్ గడిచిన 8 నెలల కాలంలో 63 శాతం మేర పెరిగింది. లక్ష పెట్టిన వారికి రూ.1.63 లక్షలు అందించింది. ఈ స్టాక్ ధర రూ.2.05 మాత్రమే.ఎన్‌హెచ్‌సీ ఫుడ్స్ కంపెనీ స్టాక్ ఈ ఏడాది 2026లో ఇప్పటి వరకు 60 శాతం మేర లాభాలు అందించింది. ఈ స్టాక్ ధర రూ.1.42 వద్ద ఉంది. మేనా మని ఇండస్ట్రీస్‌కంపెనీ స్టాక్ గత ఎనిమిది నెలల్లో 54 శాతం మేర పెరిగింది. ప్రస్తుతం ఈ స్టాక్ ధర రూ.13.28 వద్ద ఉంది.ఎన్‌సీఎల్ రీసర్చ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ స్టాక్ గత ఏడాదిలో 44 శాతం పెరిగింది. ఈ స్టాక్ ధర కేవలం 72 పైసలు మాత్రమే.జీవీసీఎం టెక్నాలజీస్ కంపెనీ స్టాక్ ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 42 శాతం పెరిగింది. ఈ స్టాక్ ధర 78 పైసలు మాత్రమే.క్వాడ్రాంట్ టెలివెంచర్స్ స్టాక్ ఈ ఏడాదిలో 38 శాతం మేర పెరిగింది. ప్రస్తుతం ఈ స్టాక్ ధర 55 పైసలు మాత్రమే. గ్రోవింగ్ టన్ వెంచర్స్ ఇండియా స్టాక్ ఈ ఏడాదిలో 23 శాతం మేర పెరిగింది. ఈ స్టాక్ ధర 98 పైసల్ మాత్రమే.

# సీనియర్ సిటిజన్లకు బెస్ట్ పథకం ఈ 2 బ్యాంకుల్లో

## ఏకంగా 8 శాతం వడ్డీ 5 లక్షలు జమ చేస్తే ఎంతొస్తుందంటే




రిటైర్మెంట్ తర్వాత ఆదాయం ఉండదు. అందుకే మలివయసులో స్థిరమైన ఆదాయం అందించే మార్గాల్లో పెట్టుబడి పెట్టాల్సిన అవసరం ఉంటుంది. 60 ఏళ్ల వయసు దాటిన సీనియర్ సిటిజన్లు ఎక్కువగా స్థిరమైన, రిస్క్ లేని రాబడులు అందించే బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఎంచుకు ంటుంటారు. గత ఏడాది కాలంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును భారీగా తగ్గించి స్థిరంగా కొనసాగిస్తూ వస్తోంది. దీంతో ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ వంటి పెద్ద బ్యాంకులు డిపాజిట్ వడ్డీ రేట్లను కనిష్ట స్థాయిలో అందిస్తున్నాయి. దీంతో ఎక్కడ డిపాజిట్ చేయాలో తేల్చుకోలేకపోతున్నారు. అలాంటి సీనియర్ సిటిజన్లందరికీ బెస్ట్ ఎఫ్‌డీ ఆప్షన్ ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.పెద్ద పెద్ద వాణిజ్య బ్యాంకులు డిపాజిట్ల వడ్డీ రేట్లను తక్కువగా ఆఫర్ చేస్తున్నా రెండు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు మాత్రం ఇప్పటికీ 8.05 శాతం వరకు వడ్డీ రేట్లను ఆఫర్ చేస్తున్నాయి. అవే జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ సూర్యోదయ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ . 5 సంవత్సరాల మెచ్యూరిటీ పీరియడ్ గల ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం ద్వారా వరుసగా 8 శాతం, 8.05 శాతం వడ్డీ రేట్లనుఈ రెండు బ్యాంకులు ఆఫర్ చేస్తున్నాయి.

**రూ.5 లక్షలు జమ చేస్తే ఎందులో ఎంతొస్తుంది?**

60 సంవత్సరాలు దాటిన ఒక సీనియర్ సిటిజన్ ఈ రెండు బ్యాంకుల్లో రూ.5 లక్షలు జమ చేస్తే ఎంతొస్తుందో ఆన్‌లైన్ ఎఫ్‌డీ కాలిక్యులేటర్ ద్వారా ముందే అంచనా వేయవచ్చు. జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో 5 ఏళ్ల టర్మ్‌తో రూ.5 లక్షలు జమ చేస్తే 8 శాతం వడ్డీ వర్తిస్తుంది. దీని ప్రకారం మెచ్యూరిటీ తర్వాత చేతికి రూ. 2,42,975 వడ్డీతో మొత్తం రూ.7,42,975 వరకు అందుతాయి. అదే సూర్యోదయ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ అయితే వడ్డీ రూ.2,44,797 వరకు వస్తుంది. అంటే మొత్తం రూ.7,44,797 వరకు వస్తాయి.

**రూ.5 లక్షల వరకు ఉచిత బీమా రక్షణ**

చాలా మంది స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు అంటే వెనకడుగు వేస్తుంటారు. తమ డబ్బులు సురక్షితమేనా, వడ్డీ తక్కువ అయినా ఎస్‌బీఐ వంటి పెద్ద బ్యాంకులే బెటర్ అని అనుకుంటారు. అయితే, చిన్న బ్యాంకుల్లోనూ డిపాజిటర్ ఇన్సూరెన్స్ క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్ ద్వారా రూ.5 లక్షల వరకు ఉచిత బీమా రక్షణ ఉంటుంది. కాబట్టి ఎలాంటి ఆందోళన అవసరం లేకుండా ప్రయత్నించవచ్చు.

# విప్రో ఇలా చేస్తుందా వందలాది మందికి ఆఫర్ లెటర్లు ఇచ్చి తీసుకోవట్లేదేంటి కేంద్రానికి ఫిర్యాదు

: ఒకప్పుడు భారతదేశంలో ఐటీ ఉద్యోగం అంటే మంచి పేరుండేది. లైఫ్‌లో సెటిల్ అయినట్లేనన్న అభిప్రాయం కూడా ఉండేది. చాలా వరకు ఆడపిల్లల తల్లిదండ్రులు తమ బిడ్డల్ని సాఫ్ట్‌వేర్/ఐటీ ఉద్యోగం చేసే వారికే ఇవ్వాలని తాపత్రయపడేవారు. అయితే కొంత కాలంగా పరిస్థితి మారిపోయింది. ఐటీ రంగానికి ఒకప్పుడు ఉన్నంత డిమాండ్ ఇప్పుడు లేదు. ఖర్చులు పెరిగిపోవడం, కాంట్రాక్టులు తగ్గిపోవడం, ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్ వంటి వాటి ప్రభావం గణనీయంగా పడుతోంది. ముఖ్యంగా ఏఐ అనేది సంప్రదాయ ఐటీ సేవలకు గండి కొడుతుందన్న భయాలు నెలకొన్నాయి. దీంతో ఖర్చుల్ని తగ్గించుకునేందుకు టీసీఎస్, ఇన్ఫోసిస్ సహా భారత దిగ్గజ ఐటీ కంపెనీలు కూడా ఉద్యోగుల్ని తగ్గించుకోవడం, కొత్త నియామకాల్ని చేపట్టకపోవడం చేశాయి.




గత 2- 3 ఏళ్లుగా ఇదే పరిస్థితి నెలకొంది. కాలేజీ క్యాంపస్‌లోకి వెళ్లి ఫ్రెషర్లను రిక్రూట్ చేయడం దాదాపుగా ఆపేశాయి. అయితే మధ్యలో కొన్ని కంపెనీలు ఇలా ఫ్రెషర్లను ఎంపిక చేసి, ఆఫర్ లెటర్స్ కూడా ఇచ్చి విధుల్లోకి తీసుకోలేదన్న వివాదాలు కూడా చుట్టుముట్టాయి. ఇన్ఫోసిస్ కూడా ఇందులో ఉన్నట్లు తెలిసింది. ఏళ్లుగా వాళ్లను ఎదురుచూసేలా చేసిందన్న ఆరోపణల తర్వాత ఎట్టకేలకు ఆ కంపెనీ ఆన్‌బోర్డింగ్ చేసుకుంది. ఇప్పుడు మరో ఐటీ కంపెనీది ఇదే పరిస్థితి.భారత టాప్- 5 ఐటీ సంస్థల్లో ఒకటైన విప్రో కూడా ఎలైట్ హైరింగ్ 2025 కింద దాదాపు 200 మందికిపైగా విద్యార్థులు, యంగ్ ఇంజినీర్లను ఎంపిక చేసిందని తెలుస్తోంది.

కానీ ఇప్పటివరకు వారిని ఆన్‌బోర్డింగ్ చేయలేదని సమాచారం. దీంతో ఐటీ రంగ ఉద్యోగుల సంఘం నైట్స్ - నాసెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయీస్ సెనెట్) గురువారం రోజు కేంద్ర కార్మిక శాఖ మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేసింది.

# అర్ధ శతకంతో మెరిసిన జురెల్

## టీమిండియా భారీ స్కోర్




గాలే టెస్టులో తొలి రోజే పటిష్ట స్థితిలో నిలిచిన భారత జటు రెండో రోజు తడబడింది. దేవ్‌దత్ పడిక్కల్(167) భారీశతకంతో మెరిసినా.. మిడిలార్డర్ బ్యాటర్లు చేతులెత్తేశారు. వర్షం ప్రభావంతో శ్రీలంక బౌలర్లు పుంజుకోవడంతో స్కోర్ వేగం తగ్గింది. అయితే.. టీ సెషన్‌లో ధ్రువ్ జురెల్(51), మానవ్ సుతాం(24)లు విలువైన భాగస్వామ్యం నెలకొల్పారు. ఆఖర్లో పేసర్ ప్రభాత్ జయసూర్య(4-109) వరసగా వికెట్లు తీయడంతో భారత్ ఆలౌట్ అంచున నిలిచింది. తొలి టెస్టులో భారీ స్కోర్ దిశగా సాగుతున్న భారత జట్టు రెండో రోజు దేవ్‌దత్ పడిక్కల్(167 : 230 బంతుల్లో 15 ఫోర్లు, సిక్సర్) ఔటయ్యాడు. మొట్టమొదటి సెంచరీతో భారత జట్టు భారీ స్కోర్‌కు బాటలు వేసిన ఈ కుర్రాడు రెండో రోజు లంచ్ తర్వాత వెనుదిరిగాడు. ఓవర్ నైట్ స్కోర్ 288/2తో ఆట మొదలెట్టిన టీమిండియా.. చూస్తుండగానే రిషభ్ పంత్(39), కేఎల్ రాహుల్(82) వికెట్లు కోల్పోయింది. వెంటవెంటనే ఇద్దరూ కీలక ప్లేయర్లు ఔటైన వేళ.. ధ్రువ్ జురెల్(51) ఇన్నింగ్స్ నిర్మించిన పడిక్కల్.. డబుల్ సెంచరీకి 33 పరుగుల దూరంలో ఆగిపోయాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన రవీంద్ర జడేజా(13) విఫలమైనా.. జురెల్ ఆచితూచి ఆడాడు. లహిరు కుమార ఓవర్లో మానవ్ సుతార్(24) బౌండరీతో స్కోర్ నాలుగొందలు దాటింది. అర్ధ శతకం సాధించిన జురెల్‌ను ప్రభాత్ జయసూర్య కాసేపటికే సుతార్‌ను డగౌట్ చేర్చాడు. సిరాజ్ త్వరగా వెనుదిరిగినా కుల్దీప్ యాదవ్(12 నాటౌట్) పట్టుదలగా ఆడాడు. ప్రసిధ్ కృష్ణ(1 నాటౌట్) కూడా వికెట్ కాచుకోవడంతో రెండో రోజు ఆట ముగిసే సరికి 9 వికెట్ల నష్టానికి భారత్ 460 పరుగులు చేసింది.

# ఫాతిమాకు మళ్లీ పగ్గాలు ఆసియా కప్

## కోసం పాకిస్థాన్ స్క్వాడ్ ఇదే



మహిళల ఆసియా కప్ కోసం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) స్క్వాడ్‌ను ప్రకటించింది. ఇటీవల శ్రీలంక పర్యటనకు దూరమైన ఫాతిమా సనాకు కెప్టెన్సీ అప్పగిస్తూ 15 మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేశారు సెలెక్టర్లు. దుబాయ్‌లో ఆగస్టు 28 నుంచి మొదలయ్యే ఈ టోర్నీలో సీనియర్లు మునీబా అలీ, గుల్ ఫిరోజ్, తుబా హసన్ కీలకం కానున్నారు. అలానే సెప్టెంబర్‌లో మొదలయ్యే ఆసియా క్రీడల్లో కూడా పాక్ బృందానికి ఫాతిమానే సారథ్యం వహించనుంది. 'ది హండ్రెడ్ లీగ్' కోసం శ్రీలంక పర్యటనకు దూరమైన ఫాతిమా సనా తిరిగి కెప్టెన్సీ చేపట్టనుంది. ఆసియా కప్, ఆసియా క్రీడల్లో పాక్ మహిళల జట్టును నడిపించనుంది పేస్ ఆల్‌రౌండర్. ఆసియా కప్‌తో పాటు ఆసియా క్రీడల కోసం ఆదివారం పాక్ బోర్డు స్క్వాడ్‌ను ప్రకటించింది. అహేషా జఫర్, గుల్ ఫెరోజా, మునీబా అలీ, నష్ర సంధు, షవాల్ జుల్ఫీకర్‌లు.. రెండు టోర్నీలకు ఎంపికయ్యారు. ఇక ఆసియా కప్ కోసం నలుగురిని, ఆసియా క్రీడల కోసం ఐదుగురిని తీసుకుంది పీసీబీ

# బంగ్లాదేశ్ గొప్పగా ఆడింది ఈ ఓటమి

## నుంచి మేము పుంజుకోవడం కష్టమే



**ఆస్ట్రేలియా:** సొంతగడ్డపై ప్రత్యర్థులకు వణుకు పుట్టించే ఆస్ట్రేలియాను బంగ్లాదేశ్ అలవోకగా ఓడించింది. ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన బంగ్లా చరిత్రాత్మక విజయంతో రెండు టెస్టుల సిరీస్‌లో ముందంజ వేసింది. స్వదేశంలో.. చిన్న జట్టు చేతిలో ఊహించని ఓటమిపై ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ గ్రూఫ్ ఏమాత్రం సంకోచించకుండా స్పందించాడు. అన్ని విభాగాల్లో తమకంటే బంగ్లాదేశ్ గొప్పగా ఆడిందని.. ఈ ఓటమి నుంచి తేరుకోవడం తమకు కష్టంగా ఉండనుందని కమిన్స్ అన్నాడు. డార్విన్ టెస్టులో తొలి రోజు నుంచి ఆధిపత్యం చెలాయించిన బంగ్లాదేశ్ చరిత్రాత్మక విజయం నమోదు చేసింది. డబ్ల్యూటీసీ పట్టికలో అగ్రస్థానంలో ఉన్న ఆస్ట్రేలియాపై మొట్టమొదటి టెస్టు విక్టరీతో సిరీస్‌లో ముందంజ వేసింది నజ్ముల్ హుసేన్ శాంటో సేన. ఊహించని పరాజయంపై ఆసీస్ సారథి ప్యాట్ కమిన్స్ మ్యాచ్ అనంతరం ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తమకంటే బంగ్లాదేశ్ గొప్పగా ఆడిందని పేర్కొన్న ప్యాటీ.. అన్ని విభాగాల్లోనూ తాము విఫలమయ్యాని చెప్పాడు. 'బంగ్లాదేశ్ ఆటగాళ్లు చాలా గొప్పగా ఆడారు. చెప్పాలంటే అన్ని విభాగాల్లోనూ మమ్మల్ని వెనక్కినెట్టారు. ఎంతో ఓపికగా, క్రమశిక్షణలో ఆడారు. ఈరోజు బంగ్లా స్పిన్నర్లు చాలా ప్రమాదకరంగా కనిపించారు. ఆ జట్టు పేసర్లు వికెట్లు తీశారు. బ్యాటర్లు కీలక భాగస్వామ్యాలు నెలకొల్పారు. ఈ విజయానికి అర్హులు వాళ్లే. ఒకసారి వెనకబడ్డాక.. మళ్లీ పుంజుకోవడం మాకు కష్టమే' అని కమిన్స్ తెలిపాడు. తొలి ఇన్నింగ్స్‌లో హసన్ మహమూద్ ఆరు వికెట్లతో ఆసీస్ నడ్డి విరిచాడు. అనంతరం తంజిద్ హసన్ శతకంతో భారీ స్కోర్ కొట్టిన బంగ్లాదేశ్.. రెండో ఇన్నింగ్స్‌లోనూ చెలరేగి ంది. బ్యాటింగ్‌లో 65 పరుగులతో రాణించిన మెహిదీ హసన్ మిరాజ్.. ఐదు వికెట్లతో కంగారూల పతనాన్ని శాసించాడు. కామెరూన్ గ్రీన్ శతకం బాదినా.. ఆస్ట్రేలియా 284కే ఆలౌటైంది. అనంతరం.. స్వల్ప లక్ష్యాన్ని ఒక వికెట్ కోల్పోయి ఛేదించింది బంగ్లా. ఇరుజట్ల మధ్య కీలకమైన రెండో టెస్టు ఆగస్టు 22 నుంచి జరుగనుంది.

# ద్విశతకం చేజార్చుకున్న పడిక్కల్

## నాలుగొందలకు చేరువైన భారత్




గాలే టెస్టులో ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడిన దేవ్‌దత్ పడిక్కల్(167) ద్విశతకం చేజార్చుకున్నాడు. రెండో రోజు కూడా శ్రీలంక బౌలర్లను విసిగించిన ఈ లెఫ్ట్ హ్యాండర్‌ను ఎట్టకేలకు ప్రభాత్ జయసూర్య(2-92) వెనక్కి పంపాడు. టెస్టుల్లో తొలి శతకాన్నే డబుల్ సెంచరీగా మలచాలనుకున్న అతడు ఔటవ్వడంతో ఐదో వికెట్ కోల్పోయింది టీమిండియా. ప్రస్తుతం ధ్రువ్ జురెల్(19 నాటౌట్), రవీంద్ర జడేజా(1 నాటౌట్)లు ఆడుతున్నారు. సుదీర్ఘ ఫార్మాట్‌లో ఛతేశ్వర్ పూజారా అనంతరం మూడో స్థానంలో నేను సరిపోతాను అని శతకంతో చాటిన దేవ్‌దత్ పడిక్కల్(167 : 230 బంతుల్లో 15 ఫోర్లు, సిక్సర్) ఔటయ్యాడు. మొట్టమొదటి సెంచరీతో భారత జట్టు భారీ స్కోర్‌కు బాటలు వేసిన ఈ కుర్రాడు రెండో రోజు లంచ్ తర్వాత వెనుదిరిగాడు. ఓవర్ నైట్ స్కోర్ 288/2తో ఆట మొదలెట్టిన టీమిండియా.. చూస్తుండగానే రిషభ్ పంత(39), కేఎల్ రాహుల్(82) వికెట్లు కోల్పోయింది. వెంటవెంటనే ఇద్దరూ ఔటైన వేళ.. ధ్రువ్ జురెల్(19 నాటౌట్) ఇన్నింగ్స్ నిర్మించిన పడిక్కల్.. డబుల్ సెంచరీకి 33 పరుగుల దూరం లో ఆగిపోయాడు. అనంతరం క్రీజులోకి వచ్చి న రవీంద్ర జడేజా(4 నాటౌట్)..జురెల్ ఆచి తూచి ఆడుతున్నారు. 94 ఓవర్లకు 364/5తో ఉన్న శుభ్‌మన్ గిల్ సేన 450 ప్లస్ కొట్టా లంటే ఈ ఇద్దరూ క్రీజులో నిలవాల్సిందే.

# రెయిన్ ఎఫెక్ట్ శ్రీలంక ఇండియా తొలి టెస్ట్

## రెండో రోజు ఆట ఆలస్యం



గాలే వేదికగా ఇండియా- శ్రీలంక మధ్య జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్ వర్షం కారణంగా రెండో రోజు ఆట ఇంకా మెదులు కాలేదు. షెడ్యూల్ ప్రకారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా వర్షం కారణంగా మైదానంలో కవర్లు కప్పి ఉంచారు. ప్రస్తుతం వర్షం ఆగిపోవడంతో మైదాన సిబ్బంది నీటిని తొలగించి ఆటను సిద్ధం చేసే పనుల్లో నిమగ్నమయ్యారు. మ్యాచ్ ప్రారంభం కావడానికికనీసం ఒక గంట సమయం పట్టేలా కనిపిస్తోంది. కాగా, టాస్ గెలిచిన బ్యాటింగ్ ఎంచుకొని 2 వికెట్ల నష్టానికి 288 పరుగులతో పటిష్ట స్థితిలో ఉంది. ఉన్న దేవదత్ పడిక్కల్( 131), రిషబ్ పంత్ (27) పరుగులతో క్రీజులో ఉన్నారు. అంతకు ముందు యశస్వీ జైస్వాల్(32), శుభ్‌మన్ గిల్(16) పరుగులు చేసి ఔటయ్యారు. కేఎల్ రాహుల్(77) రిటైర్డ్ హార్ట్‌గా వెనుదిరిగాడు. మొదటి రోజు కూడా వరుణుడు ఆటకు ఆటంకం కలిగించడంతో 73 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. ఇంకా ఎనిమిది వికెట్లు చేతిలో ఉండటంతో, తమ తొలి ఇన్నింగ్స్ స్కోరును 500కు దగ్గరగా తీసుకెళ్లాలని భారత్ భావిస్తోంది. మరోవైపు, మ్యాచ్ తమ చేజారిపోకుండా ఉండాలంటే శ్రీలంకకు త్వరగా వికెట్లు పడగొట్టడం అవసరం.

# ఆస్ట్రేలియా గడ్డపై బంగ్లాదేశ్ చారిత్రక

## విజయం తొలిసారి గెలిచి సంచలనం



**ఆస్ట్రేలియా** ఆస్ట్రేలియా గడ్డపై బంగ్లాదేశ్ తొలి సారి టెస్టు మ్యాచ్‌లో విజయం సాధించి చరిత్ర సృష్టించింది. డార్విన్‌లో జరిగిన తొలి టెస్టులో ఆతిథ్య ఆస్ట్రేలియాను 9 వికెట్ల తేడాతో చిత్తు చేసి బంగ్లాదేశ్ సంచలన విజయాన్ని నమోదు చేసింది. 40 ఏళ్ల అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో బంగ్లాదేశ్‌కు ఇది అత్యంత చిరస్మరణీయ గెలుపుగా నిలిచింది.

ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో 284 పరుగులకే ఆలౌట్ కావడంతో బంగ్లాదేశ్ ముందు 57 పరుగుల స్వల్ప లక్ష్యం నిలిచింది. నాలుగో రోజు రెండో సెషన్‌లోనే బంగ్లా ఆ లక్ష్యాన్ని ఛేదించింది. మొమినుల్ హక్ 30, షాద్మాన్ ఇస్లామ్ 25 పరుగులతో నాటౌట్‌గా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చారు.

మెహదీ, హసన్ మహ్మూద్ అద్భుత ప్రదర్శన బంగ్లాదేశ్ విజయంలో బౌలర్లు కీలక పాత్ర పోషించారు. మెహదీ హసన్ మిరాజ్ ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు పడగొట్టి బ్యాటింగ్ లైనప్‌ను దెబ్బతీశాడు. మ్యాచ్‌లో బ్యాటింగ్‌లోనూ 65 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. మరో పేసర్ హసన్ మహ్మూద్ మ్యాచ్‌లో 9 వికెట్లు పడగొట్టి ఆస్ట్రేలియా పతనాన్ని శాసించాడు. అతడికి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

**గ్రీన్ సెంచరీ చేసినా..**

ఆస్ట్రేలియా తరఫున కామెరాన్ గ్రీన్ పోరాడాడు. దాదాపు ఐదు గంటల పాటు క్రీజులో నిలిచిన అతడు సొంతగడ్డపై తొలి టెస్టు సెంచరీ నమోదు చేశాడు. అయితే అతడి పోరాటం ఆస్ట్రేలియాను ఓటమి నుంచి కాపాడలేకపోయింది. హసన్ మహ్మూద్ బౌలింగ్‌లో గ్రీన్ బౌల్డ్ కావడంతో ఆస్ట్రేలియా చివరి ఆశలు కూడా ఆవిరయ్యాయి.

**బంగ్లాదేశ్‌కు అరుదైన ఘనత**

ఆస్ట్రేలియా గత 23 టెస్టుల్లో 18 విజయాలతో బలమైన జట్టుగా కొనసాగుతో ంది. మరోవైపు విదేశీ గడ్డపై బంగ్లాదేశ్ రికార్డు అంతంతమాత్రంగానే ఉంది. అలాంటి పరిస్థితుల్లో ఆస్ట్రేలియాను వారి సొంత గడ్డపైనే 9 వికెట్ల తేడాతో ఓడించడం బంగ్లా క్రికెట్‌లో ప్రత్యేక ఘట్టంగా మారింది. ఆస్ట్రేలియాలో టెస్టు విజయం సాధించాలన్న బంగాదేశ్ కల ఎట్టకేలకు నిజమైంది. ఈ చారిత్రక విజయంతో రెండు జట్ల మధ్య జరగనున్న రెండో టెస్టుపై ఆసక్తి మరింత పెరిగింది.

# ఇది ఆసీస్‌కు అవమానకరం

## మాజీ ప్లేయర్లు ఫైర్




డార్విన్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టెస్టులో ఆస్ట్రేలియా జట్టు 9 వికెట్ల తేడాతో దారుణ ఓడిన సంగతి తెలిసిందే. ఈ పరాజయంపై ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజాలు రికీ పాంటింగ్, మార్క్ వా, మాథ్యూ హెడెన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా అన్ని విభాగాల్లోనూ పూర్తిగా విఫలమైందని, ఈ తరహా ఘోర పరాజయాన్ని తాము నమ్మలేకపోతున్నామని వ్యాఖ్యానించారు. ఆస్ట్రేలియా క్రికెట్ చరిత్రలోనే ఇది అతిపెద్ద పరాజయమని మాజీ ఆటగాడు మార్క్ వా అభివర్ణించాడు. 'మూడేళ్ల క్రితం గబ్బా వేదికగా వెస్టిండీస్ చేతిలో కూడా ఖంగుతిన్నారు. అయితే ఇది అంతకంటే దారుణమైన ఓటమి. బంగ్లాదేశ్ ప్రధాన బౌలర్లు నహీద్ రాణా, షోరిఫుల్ ఇస్లామ్ లేరు. అలానే పూర్తి స్థాయి జట్టుతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా ఓడింది. అందుకే ఆస్ట్రేలి యా క్రికెట్ చరిత్రలోనే అత్యంత చేదు అనుభ వంగా ఇది మిగిలిపోతుంది' అని మార్క్ వా పేర్కొన్నాడుమరోవైపు ఈ పరాజయాన్ని 'అత్య ంత అవమానకరం'గా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ అభివర్ణించాడు. జట్టులో తక్షణమే మార్పులు చేయాల్సిన అవసరం ఉందన్నాడు. 'సాధారణంగా జట్టులో మార్పులు చేయడాన్ని నేను స్వాగతించను. కానీ ఈ మ్యాచ్‌లో ఆసీస్ ఓటమితో టాప్ ఆర్డర్‌ను పునర్నిర్మించాల్సిన సమయం ఆసన్నమైంది. ఓపెనింగ్ స్థానంతో పాటు మూడో స్థానంలో కొత్త ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలి' అని పాంటింగ్ సూచించాడు. జట్టు ప్రదర్శనపై మాథ్యూ హెడెన్ కూడా స్పందించాడు. 'ట్రావిస్ హెడ్‌కు ఓపెనింగ్ సరైన స్థానం కాదు. అతను ఐదో స్థానంలో బ్యాటింగ్ చేస్తేనే జట్టుకు బలం. అలెక్స్ కారీని ఐదో స్థానంలో పంపడం సరైన నిర్ణయం కాదు. మన దేశంలో ప్రతిభావంతులైన క్రికెటర్లకు కొదవలేదు, సామ్ కొంస్టాస్ వంటి యువ ఆటగాళ్లను లేదా ఫామ్‌లో ఉన్న మ్యాచ్ ఫిట్ ఆటగాళ్లను తుది జట్టులోకి తీసుకోవాలి' అని అభిప్రాయపడ్డాడు. కాగా, కెప్టెన్ ప్యాట్ కమిన్స్ మాత్రం తమ శిక్షణను సమర్థించుకుంటూనే, రెండో టెస్టుకు జట్టులో మార్పులు చేసే అవకాశం ఉందనే సంకేతాలు ఇచ్చాడు.

# సిన్సినాటి ఓపెన్‌లో జకోవిచ్‌కు షాక్




సిన్సినాటి ఓపెన్‌లో టెన్నిస్ స్టార్ ఆటగాడు జకోవిచ్‌కు బిగ్ షాక్ తగిలింది. రెండో రౌండ్‌లోనే ఇంటిముఖం పట్టాడు. అర్జెంటీనా ప్లేయర్ థియాగో టిరంటే చేతిలో ఓటమి పాలయ్యాడు. తొలి సెట్‌లో గెలిచిన జకోవిచ్.. ఆ తర్వాత రెండు సెట్లను కోల్పోయి పరాజయం చెందాడు. థియాగో టిరంటే 2-6, 6-4, 6-4 తేడాతో జకోవిచ్‌పై విజయం సాధించాడు. గత వింబుల్డన్ తర్వాత జకోవిచ్ తలపడిన మొదటి టోర్నీ ఇదే కావడం విశేషం. మరోవైపు సిన్సినాటి ఓపెన్ సమయంలో జకోవిచ్ తీవ్రంగా ఇబ్బంది పడ్డాడు. అక్కడి వాతావరణం కారణంగా అతడు వాంతులు కూడా చేసుకున్నాడని టెన్నిస్ వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం అమెరికాలో వేసవి కాలం. దీంతో ఎండలు విపరీతంగా ఉన్నాయి. యూఎస్ ఓపెన్ సమయంలోనూ ఇదే వాతావరణ పరిస్థితులు ఉంటాయి. తీవ్ర పోటీ ఉండే గ్రాండ్‌స్లామ్ టైటిల్ గెలవాలంటే మాత్రం జకోవిచ్ తన ఫిట్‌నెస్‌పై దృష్టిపెట్టాల్సిందని క్రీడా నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

# పడిక్కల్ సెంచరీతో సుదర్శన్ స్థానానికి

## ఎసరు మాజీ క్రికెటర్ శ్రీకాంత్




శ్రీలంకతో జరుగుతూన్న తొలి టెస్టులో టీమిండియా యువ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ అద్భుత శతకంతో చెలరేగాడు. మూడో స్థానంలో బరిలోకి దిగిన పడిక్కల్ తొలి రోజే 131 రన్స్‌తో నాటౌట్‌గా నిలిచి, రెండో రోజు ఏకంగా 150 పరుగుల మార్కును దాటేశాడు. చివరకు 167 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద పడిక్కల్ ఔటయ్యాడు. ఇక అతడు సాధించిన ఈ భారీ శతకం వల్ల జట్టులోని మరో యువ ఆటగాడు సాయి సుదర్శన్ స్థానానికి ముప్పు ఏర్పడిందని భారత మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. మూడో స్థానంలో నిలకడగా రాణిస్తున్న సాయి సుదర్శన్ గాయం కారణంగా ఈ సిరీస్‌కు దూరమవడంతోనే పడిక్కల్‌కు అవకాశం దక్కింది. దీనిపై శ్రీకాంత్ తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ.. 'ఇప్పుడు సాయి సుదర్శన్‌కు ఇబ్బందులు తప్పవు. గతంలో అతడు మూడో స్థానంలో బాగానే రాణించినప్పటికీ, పడిక్కల్ తన అద్భుత సెంచరీతో ఆ స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. ఈ సమయంలో సాయి గాయం సాకుతో మ్యాచ్‌లకు దూరం కాకూడదు. ఎక్కువ క్రికెట్ ఆడుతున్నామనే నెపాలను నేను అంగీకరించను. ఆటగాళ్లు తమ ఫిట్‌నెస్‌ను కాపాడుకోవాలి. ఇప్పుడున్న ఫామ్‌లో పడిక్కల్‌ను జట్టు నుంచి తొలగించలేరు. కాబట్టి సాయి పునరాగమనం అత్యంత కష్టంగా మారనుందని నేను భావిస్తున్నాను' అని శ్రీకాంత్ పేర్కొన్నాడు. ఇదే సమయంలో పడిక్కల్ బ్యాటింగ్‌పై శ్రీకాంత్ ప్రశంసల వర్షం కురిపించారు. పడిక్కల్ కవర్ డ్రైవ్‌లు, కట్ షాట్లు అద్భుతంగా ఉన్నాయని, అతని షాట్ల ఎంపికలో ఎంతో సొగసు ఉందన్నారు. దేశవాళీ క్రికెట్, ఐపీఎల్‌లో చూపించిన అద్భుతమైన ఫామ్‌ను అతను అంతర్జాతీయ స్థాయిలోనూ కొనసాగిస్తున్నాడని కొనియాడాడు. రంజీ ట్రోఫీ, దులీప్ ట్రోఫీలలో రాణించిన వారికి భారత జట్టులో తగిన ప్రాధాన్యం దక్కుతుందనడానికి పడిక్కల్ ప్రదర్శనే నిదర్శనమని శ్రీకాంత్ అభిప్రాయపడ్డాడు.

# మహేంద్రగిరి వారాహి నుంచి బ్రహ్మానందం పాత్ర పరిచయం ఫస్ట్ లుక్ విడుదల




అక్కినేని సుమంత్ హీరోగా, సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆధ్యాత్మిక సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రం 'మహేంద్రగిరి వారాహి'. వారాహి అమ్మవారి దివ్య శక్తి, పురాతన నమ్మకాలు, అంతుచిక్కని రహస్యాల నేపథ్యంలో ఈ సినిమా అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది. ఈ చిత్రంలో టాలీవుడ్ లెజెండరీ నటుడు, 'హాస్య బ్రహ్మ' బ్రహ్మానందం గారు ఒక విలక్షణమైన మరియు ఎంతో ప్రాముఖ్యత ఉన్న 'బ్రహ్మ' పాత్రలో కనిపించనున్నారు. ఈ నేపథ్యంలో చిత్రబృందం ఆయన పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను అధికారికంగా విడుదల చేసింది. ఈ సినిమా స్క్రిప్ట్ నచ్చి ఆయన ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారని, ఆయన పాత్ర చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని మేకర్స్ తెలిపారు. సుమంత్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో ఐశ్వర్య రాజేష్, మీనాక్షి గోస్వామి, మాళవిక నాయర్, బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, రాజీవ్ కనకాల తదితరులు ప్రధాన తారాగణంగా నటిస్తున్నారు.

రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు బ్రిడ్జ్ ఫిలిమ్స్ బ్యానర్లపై కాలిపు మధు, లక్ష్మణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని ఈ చిత్రం సెప్టెంబర్ 11, 2026 న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది.

## బాక్సాఫీస్ వద్ద సూర్య రికార్డుల మోత రెండు రోజుల్లోనే
## రూ 100 కోట్ల క్లబ్‌లో విశ్వనాథ్ అండ్ సన్స్




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య బాక్సాఫీస్ వద్ద తన సత్తా ఏంటో మరోసారి నిరూపించారు. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన తాజా పాన్ ఇండియా చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్' బాక్సాఫీస్ వద్ద సంచలన వసూళ్లతో దూసుకుపోతోంది. సినిమా విడుదలైన కేవలం రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 100 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లను సాధించి అరుదైన రికార్డును సృష్టించింది. ఈ చిత్రంలో సూర్య సరసన మమిత బైజు హీరోయిన్‌గా నటించగా, రాధికా శరత్‌కుమార్, రవీనా టాండన్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు. జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన సంగీతం సినిమా విజయానికి ప్రధాన బలంగా నిలిచింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ పతాకాలపై సూర్య సృష్టించిన ఈ సునామీ వసూళ్లతో ట్రేడ్ వర్గాలు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం థియేటర్ల వద్ద 'బ్లాక్‌బస్టర్ విశ్వనాథ్ అండ్ సన్స్' జోరు కొనసాగుతుండటంతో చిత్ర యూనిట్ ఆనందంలో మునిగిపోయింది. త్వరలోనే ఈ సినిమా మరిన్ని రికార్డులను బ్రేక్ చేసే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

## టాలీవుడ్‌లో విషాదం
## బెంగాలీ దర్శకుడు రాజా సేన్ కన్నుమూత



టాలీవుడ్ (బెంగాలీ సినీ పరిశ్రమ)లో విషాదం నెలకొంది. ప్రముఖ బెంగాలీ చలనచిత్ర దర్శకుడు, జాతీయ అవార్డు గ్రహీత రాజా సేన్ (71) కోల్‌కతాలోని ఎస్ఎస్‌కేఎం ఆసుపత్రిలో కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఆదివారం తుదిశ్వాస విడిచారు. వెన్నునొప్పి కారణంగా కొద్ది రోజుల క్రితం ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేరిన రాజా సేన్ ఆరోగ్య పరిస్థితి చికిత్స సమయంలో క్రమంగా క్షీణించింది. ఊపిరితిత్తులు, గుండె మరియు కిడ్నీ సంబంధిత సమస్యలు తలెత్తడంతో మెరుగైన చికిత్స కోసం ఆయనను వేరే ఆసుపత్రికి తరలించారు. అక్కడ వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచినట్లు పీటీఐ నివేదిక వెల్లడించింది1996లో విడుదలైన 'దాము' చిత్రంతో ఆయన దర్శకుడిగా సినీ రంగ ప్రవేశం చేశారు. ఒక బాలుడికి, ఏనుగుకు మధ్య ఉండే అనుబంధం ఆధారంగా తెరకెక్కిన ఈ సినిమా ఉత్తమ బాలల చిత్రంగా జాతీయ చలనచిత్ర అవార్డును గెలుచుకుంది. ఈ చిత్రంతో ఆయన బెంగాలీ చిత్ర పరిశ్రమలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తన కెరీర్‌లో ఫీచర్ ఫిలిమ్స్, టెలివిజన్ ధారావాహికలు, డాక్యుమెంటరీలతో ఎంతో పేరు సంపాదించారు. ఆయన దర్శకత్వం వహించిన చిత్రాలలో 'ఆత్మీయ స్వజన్', 'దేశ్', 'దేవి పక్ష', 'కృష్ణకాంతర్ విల్', 'ల్యాబొరేటరీ', 'మాయా మృదంగ' వంటి పలు ప్రసిద్ధ సినిమాలు ఉన్నాయి. అలాగే, 2002లో జయా బచ్చన్, అభిషేక్ బచ్చన్ ప్రధాన పాత్రల్లో నటించిన 'దేశ్' చిత్రానికి కూడా ఆయన దర్శకత్వం వహించారు. ఫీచర్ ఫిలిమ్స్‌తో పాటు, ప్రముఖ రవీంద్ర సంగీత గాయని సుచిత్రా మిత్రతో సహా పలువురు ప్రముఖ దిగ్గజాల జీవితాలపై ఆయన డాక్యుమెంటరీలను కూడా రూపొందించారు. రాజా సేన్ మృతి పట్ల బెంగాలీ సినీ పరిశ్రమతో పాటు పలువురు ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

# బిగ్ బాస్ ఆడిషన్స్‌లో అవమానం నవదీప్‌పై ఉప్పల్ బాలు సంచలన ఆరోపణలు



బిగ్ బాస్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నాడంటూ చాలాకాలంగా వార్తల్లో ఉన్న ఉప్పల్ బాలు.. ఈసారి 'బిగ్ బాస్ అగ్నిపరీక్ష 2' ద్వారా తన అదృష్టాన్ని పరీక్షించుకున్నాడు. సామాన్యుల కోటాలో భాగంగా ఆడిషన్స్‌కు హాజరైన బాలు.. ఈసారి ఎలాగైనా బిగ్ బాస్ హౌస్‌లోకి అడుగుపెడతాడని చాలామంది భావించారు. అయితే అనూహ్యంగా ఆడిషన్స్‌లోనే తిరస్కరణకు గురికావడంతో పాటు అవమానాలను ఎదుర్కొన్నానని బాలు ఆరోపించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తన ప్రతిభను పూర్తిస్థాయిలో నిరూపించుకునే అవకాశం ఇవ్వకుండానే, సోషల్ మీడియాలో తాను చేసే వీడియోలు, తనకున్న గుర్తింపు ఆధారంగా తనను తక్కువ చేసి మాట్లాడారని ఉప్పల్ బాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఆయన వరుస వీడియోలు విడుదల చేస్తూ తన అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఈ వివాదంలో ముఖ్యంగా 'అగ్నిపరీక్ష 2' జడ్జ్‌గా వ్యవహరిస్తున్న నటుడు నవదీప్‌పై బాలు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన ఆడిషన్ ప్రక్రియలో మొదట తన పర్ఫార్మెన్స్, కామెడీకి ఒక జడ్జ్ ఇంప్రెస్ అయ్యారని, తదుపరి రౌండ్‌కు ఎంపికైనట్లు తనకు మెయిల్ కూడా వచ్చిందని బాలు చెబుతున్నారు. అన్ని నిబంధనలు పూర్తి చేసి స్టేజ్‌పైకి వచ్చిన తర్వాతే అసలు సమస్య మొదలైందని ఆయన ఆరోపించారు. స్టేజ్‌పై తనతో నవదీప్ వ్యవహరించిన తీరు తనను తీవ్రంగా బాధించిందని పేర్కొన్నారు. స్టేజ్‌పై తన ఫాలోయింగ్, వ్యక్తిగత గుర్తింపు, సోషల్ మీడియాలో తాను చేసే వీడియోల శైలి గురించి నవదీప్ అనుచిత వ్యాఖ్యలు చేశారని బాలు ఆరోపించారు. ఆ మాటలు తనను తీవ్రంగా గాయపరిచాయని చెబుతూ ఆయన భావోద్వేగానికి గురయ్యారు. ఈ క్రమంలో నవదీప్‌ను ఉద్దేశించి బాలు చేసిన కొన్ని వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి. తనకు జరిగిన అవమానానికి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన తీవ్రంగా స్పందించారు. ఆయన మాటలు నన్ను తీవ్రంగా గాయపరిచాయి. నా మానసిక వేదనకు, భవిష్యత్తులో నాకు ఏమైనా జరిగితే దానికి నవదీపే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఉప్పల్ బాలు అన్నాడు. నిన్ను మాత్రం వదిలే ప్రసక్తే లేదు. నా చావుకు నువ్వే కారణం అంటూ కంటతడి పెట్టారు. అయితే బాలు చేసిన ఈ ఆరోపణలపై నవదీప్ నుంచి ఇప్పటివరకు అధికారిక స్పందన రాలేదు. ఉప్పల్ బాలు విడుదల చేస్తున్న వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొందరు నెటిజన్లు ఆయనకు మద్దతుగా నిలుస్తుండగా.. మరికొందరు ఆడిషన్స్‌లో భాగంగా జరిగిన విషయాలను పూర్తిగా తెలుసుకున్న తర్వాతే స్పందించాలని సూచిస్తున్నారు.

## బండ్ల గణేష్ ఇంట పెళ్లి సందడి జననిసూర్యతేజ
## వివాహానికి తరలివచ్చిన సినీ రాజకీయ ప్రముఖులు



టాలీవుడ్ ప్రముఖ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ ఇంట పెళ్లి సందడి అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఆయన కుమార్తె జనని వివాహం సూర్యతేజతో ఘనంగా నిర్వహిస్తున్నారు. హైదరాబాద్‌లోని ప్రముఖ జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ ఈ శుభకార్యానికి వేదికగా మారింది. ఇరు కుటుంబాల బంధువులు, స్నేహితులతో పాటు సినీ, రాజకీయ, వ్యాపార రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు ఈ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. జనని, సూర్యతేజ వివాహ వేడుక సంప్రదాయబద్ధంగా వేదమంత్రాల నడుమ వైభవంగా జరుగుతోంది. పెళ్లి మండపాన్ని ప్రత్యేకంగా అలంకరించగా.. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సందడితో కన్వెన్షన్ సెంటర్ మొత్తం పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య వివాహ క్రతువులు కొనసాగుతన్నాయి. నూతన వధూవరులు సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోతూ కనిపించారు. జనని, సూర్యతేజ కొత్త జీవితంలోకి అడుగుపెడుతున్న ఈ శుభసందర్భంలో ఇరు కుటుంబాల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. బండ్ల గణేష్‌కు టాలీవుడ్‌లో ఉన్న విస్తృత పరిచయాల కారణంగా ఈ వివాహ వేడుకకు సినీ రంగానికి చెందిన పలువురు ప్రముఖులు తరలివచ్చారు. స్టార్ హీరోలు, దర్శకులు, నిర్మాతలు, నటీనటులతో పాటు రాజకీయ, పారిశ్రామిక రంగాలకు చెందిన ప్రముఖులు కూడా పెళ్లి వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ప్రముఖుల రాకతో వివాహ వేదిక తారలతో కళకళలాడింది. ఒక్కొక్కరుగా సెలబ్రిటీలు పెళ్లి వేడుకకు చేరుకోవడంతో అక్కడ ప్రత్యేక సందడి నెలకొంది. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

కుమార్తె వివాహాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న బండ్ల గణేష్.. అతిథుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. చెందిన ప్రముఖులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## రజినీకాంత్ సినీ ప్రయాణానికి 51 ఏళ్లు
## ధర్మన్ సెట్స్‌లో ఘనంగా వేడుకలు




భారతీయ చలనచిత్ర పరిశ్రమలో సూపర్‌స్టార్ రజినీకాంత్ అరుదైన మైలురాయిని చేరుకున్నారు. ఆయన సినీ ప్రయాణం ప్రారంభమై ఆగస్టు 15 నాటికి సరిగ్గా 51 సంవత్సరాలు పూర్తయ్యాయి. 1975లో ఇదే రోజున విడుదలైన 'అపూర్వ రాగాలు' సినిమా ద్వారా ఆయన నటుడిగా అరంగేట్రం చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఐదు దశాబ్దాలకు పైగా తనదైన శైలిలో నటిస్తూ అసాధారణమైన కెరీర్‌ను కొనసాగిస్తున్నారు. అయితే ఈ స్పెషల్ మూమెంట్‌ని ఆయన తన తదుపరి చిత్రమైన 'ధర్మన్' షూటింగ్ సెట్స్‌లో ఘనంగా జరుపుకున్నారు. దర్శకుడు అశ్వత్ మారిముత్తుతో పాటు చిత్ర యూనిట్ సభ్యులు ప్రత్యేకంగా కేక్ కట్ చేసి సూపర్‌స్టార్‌ను సత్కరించారు. "51 సంవత్సరాలు. ఒకే పేరు. ఒకే సూపర్‌స్టార్" అంటూ చిత్ర బృందం ఈ వేడుకకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పంచుకుంది. కమల్ హాసన్, ఆర్. మహేంద్రన్ సంయుక్తంగా నిర్మిస్తున్న 'ధర్మన్' చిత్రం రజినీకాంత్ కెరీర్‌లో 173వ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతోంది. అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సిమ్రాన్, రాశీ ఖన్నా పాత్రలు పోషిస్తున్నారు

## పాన్ మసాలా ఇలాచీ యాడ్స్ వివాదం
## షారుఖ్ అజయ్ దేవగన్ టైగర్ ష్రాఫ్‌లకు ఎఫ్‌డీఏ నోటీసులు



బాలీవుడ్ ప్రముఖ నటులు షారుఖ్ ఖాన్, అజయ్ దేవగన్, టైగర్ ష్రాఫ్‌లకు మహారాష్ట్ర ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ షాక్ ఇచ్చింది. ఒక పాన్ మసాలా చ్యూయింగ్ ఇలాచీ బ్రాండ్‌ను ప్రమోట్ చేస్తున్నందుకు గాను ఆగస్ట్ 14న ఎఫ్‌డీఏ ఈ నోటీసులు జారీ చేసింది. ఈ యాడ్స్ 2006 ఎఫ్ఎస్ఎస్ఐ చట్టాన్ని, దాని సవరించిన నిబంధనలను ఉల్లంఘించేలా ఉన్నాయని ఎఫ్‌డీఏ తన నోటీసులో పేర్కొంది. మహారాష్ట్రలో నిషేధించబడిన పాన్ మసాలా, టొబాకో ఉత్పత్తులను పోలిన బ్రాండ్ పేరుతో ఇలాచీని ప్రచారం చేయడం ద్వారా పరోక్షంగా నిషిద్ధ ఉత్పత్తులను ప్రమోట్ చేస్తున్నట్లు ఎఫ్‌డీఏ గుర్తించింది. అజయ్ దేవగన్‌కు జుహులోని ఆయన నివాసంలో, షారుఖ్ ఖాన్‌కు బాంద్రాలోని 'మన్నత్'లో, అలాగే టైగర్ ష్రాఫ్‌కు ఆయన ప్రొడక్షన్ హౌస్ ద్వారా ఈ షోకాజ్ నోటీసులు అందజేశారు. సోషల్ మీడియా మరియు ఇతర ప్లాట్‌ఫారమ్‌ల నుంచి ఆ ప్రమోషనల్ కంటెంట్‌ను తొలగించాలని, దీనిపై తమ వివరణను 15 రోజుల్లోగా సమర్పించాలని ఆ నటులను ఎఫ్‌డీఏ ఆదేశించింది. నిబంధనలు పాటించకుంటే తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించింది.

## రెండు రోజుల్లోనే రూ 80 కోట్లు బాక్సాఫీస్ వద్ద
## దుమ్మురేపుతున్న ఇమ్రాన్ హష్మీ ఆవారాపన్ 2



బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ప్రధాన పాత్రలో నితిన్ కక్కర్ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం 'ఆవారాపన్ 2' బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. స్వాతంత్ర్య దినోత్సవ వీకెండ్ కానుకగా ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా విడుదలైన రోజు నుంచే బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. ఈ సినిమాతో పోటీగా బరిలోకి దిగిన సినిమాల కంటే ముందు వరుసలో నిలిచి తన జోరును కొనసాగిస్తోంది. మొదటి రోజుతో పోలిస్తే శనివారం ఈ సినిమా కలెక్షన్స్ ఏకంగా 53 శాతానికి పైగా వృద్ధిని నమోదు చేశాయి. తాజాగా రిపోర్ట్స్ ప్రకారం.. దేశవ్యాప్తంగా దాదాపు 10,496 షోలతో 'ఆవారాపన్ 2' రెండవ రోజు రూ. 33.75 కోట్ల నెట్ వసూళ్లను సాధించింది. దీంతో రెండు రోజుల్లో భారతదేశంలో దీని నెట్ కలెక్షన్లు రూ. 55.75 కోట్లకు చేరుకోగా, ఇండియా గ్రాస్ రూ. 66.90 కోట్లుగా నమోదయ్యాయి. కేవలం దేశంలోనే కాకుండా ఓవర్సీస్ మార్కెట్‌లోనూ ఈ చిత్రం సత్తా చాటుతోంది. శనివారం విదేశాల్లో సుమారు రూ. 3.50 కోట్లు రాబట్టగా, మొత్తం ఓవర్సీస్ గ్రాస్ రూ. 6 కోట్లకు చేరింది. దీంతో ఈ సినిమా ప్రపంచవ్యాప్త గ్రాస్ కలెక్షన్స్ సుమారు రూ. 72.90 కోట్లకు చేరుకుని, రూ. 80 కోట్ల మైలురాయికి చేరువయ్యింది. 2007లో వచ్చిన కల్ట్ హిట్ 'ఆవారాపన్' చిత్రానికి ఇది సీక్వెల్‌గా వచ్చింది. మొదటి భాగం మొత్తం వసూలు చేసిన కలెక్షన్ల కంటే, ఈ సీక్వెల్ ఒక్క రోజులోనే దానికంటే సుమారు 27 రెట్లు అధిక వసూళ్లను సాధించి సరికొత్త రికార్డుల వైపు అడుగులు వేస్తోంది. ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీతో పాటు దిశా పటాని, షబానా ఆజ్మీ, సువిందర్ విక్కీ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

## కొరియన్ కనకరాజుకు హాలిడే బూస్ట్
## 9వ రోజూ అదరగొట్టిన వరుణ్ తేజ్ సినిమా




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కిన హారర్ కామెడీ చిత్రం ' కొరియన్ కనకరాజు' బాక్సాఫీస్ వద్ద అదే జోరును కొనసాగిస్తోంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వచ్చిన హాలిడే అడ్వాంటేజ్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకుంది. హాలిడే కావడంతో థియేటర్లలో ప్రేక్షకుల రద్దీ పెరగడంతో పాటు టికెట్ సేల్స్ కూడా బాగానే పెరిగాయి. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజున బుక్‌మైషో, డిస్ట్రిక్ట్ ప్లాట్‌ఫామ్‌లలో కలిపి దాదాపు 56 వేల టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. విడుదలైన తొమ్మిదో రోజున కూడా ఈ స్థాయిలో టికెట్ డిమాండ్ ఉండటం సినిమాకు పాజిటివ్ అంశంగా మారింది.

## సైఫ్ అలీ ఖాన్ బర్త్‌డే బికినీ ఫొటోలతో
## సర్‌ప్రైజ్ ఇచ్చిన కరీనా కపూర్

బాలీవుడ్ స్టార్ హీరో, 'దేవర' విలన్ సైఫ్ అలీ ఖాన్ ఆగస్టు 16న తన 56వ పుట్టినరోజును జరుపుకున్నారు. సోషల్ మీడియాకు సైఫ్ దూరంగా ఉన్నప్పటికీ.. ఆయనకు సంబంధించిన వ్యక్తిగత విషయాలను భార్య, స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ ఎప్పటికప్పుడు అభిమానులతో పంచుకుంటు ఉంటారు. ఈసారి కూడా సైఫ్ బర్త్‌డే సందర్భంగా కరీనా చేసిన ప్రత్యేక పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సైఫ్ అలీ ఖాన్ పుట్టిన రోజు సందర్భంగా కరీనా కపూర్ తమ వెకేషన్‌కు సంబంధించిన పలు అరుదైన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. సముద్ర ప్రయాణాలు, బీచ్‌లో సరదా క్షణాలు, పిల్లలతో కలిసి గడిపిన సమయం, లాంగ్ డ్రైవ్‌లు, లిఫ్ట్ ఫొటోలతో పాటు సైఫ్, కరీనా జంటగా ఉన్న పిక్స్ కూడా ఈ పోస్టులో ఉన్నాయి. ముఖ్యంగా స్విమ్‌సూట్‌లో కరీనా, వైట్ షర్ట్‌లో సైఫ్ ఉన్న ఫొటో అభిమానులను ఆకట్టుకుంటోంది. ఈ జంట కెమెరాకు పోజులిచ్చిన తీరు నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. సైఫ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ కరీనా రాసిన క్యాప్షన్ కూడా ప్రత్యేకంగా నిలిచింది. తన జీవిత భాగస్వామికి బర్త్‌డే విషెస్ చెబుతూ.. "నువ్వు లేకపోతే నా జీవితం ఎంత బోర్‌గా ఉండేదో!" అంటూ ప్రేమగా పేర్కొన్నారు. అంతేకాదు.. బంధంలోకి అడుగుపెట్టారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com